
నవంబర్ 2013

₹ 5


ఆంధ్రప్రదేశ్

అందరికీ నచ్చే మాసపత్రిక



వచ్చేస్తోంది 'మెట్రో'

ఉరుకులు, పరుగులమీద



జననం :
5 జూలై, 1927

తెలుగు వారికి గర్వకారణమైన ‘ జ్ఞానపీఠ్ ’ గ్రహీత

రావూరి భరద్వాజకు అశ్రునివాళి

మరణం :
18 అక్టోబర్, 2013

ఈ సంచికలో . . .







శాలివాహన శకం 1935
కార్తీక్ 10 – అగ్రహాయన్ 9

సంపుటి : 57 సంచిక : 5

ఆంధ్రప్రదేశ్

(తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో ప్రచురితం)

కమీషనర్ & పబ్లిషర్
ఎం. దానకిషోర్, ఐ.ఎ.ఎస్.

ప్రధాన సంపాదకులు
జి. వల్లీశ్వర్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
కె.ఎస్. శాస్త్రి

సహ సంపాదకులు
చెన్నూరి గణేశ్, రాజఫణి వి.
ప్రసాద్ గోసాల, ఎ. మధుసూదన రెడ్డి

ముఖచిత్రం
వచ్చేస్తోంది 'మెట్రో'
(డిజైన్ : గుమ్మడి శేషగిరి రావు)

రెండవ కవర్
రావూరి భరద్వాజకు అశ్రు నివాళి
(ఆర్టిస్టు : శంకర్)

మూడవ కవర్
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో . . .

నాల్గవ కవర్
మీ సేవలు చిరస్మరణీయం
(ఫొటో: శ్రీధర నాయుడు)

ప్రతి :రూ. 5/- ఏడాది చందా :రూ. 50/-

ప్రచురణ
సమాచార, పౌర సంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి. గార్డ్స్
హైదరాబాద్ - 500 028

ఫోన్ : 040-23300258

ముద్రణ
శాక్సన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి చెందినవని భావించనక్కరలేదు.

పాఠకుల స్పందన

చక్కటి 'ముందుమాట'

'బాధ్యత గల తల్లిగా పిల్లలకు సరైన సంస్కారం నేర్పడం 'నిర్భయ' కు నిజమైన నివాళి' అంటూ 'ఆంధ్రప్రదేశ్' అక్టోబరు సంచికలో 'ముందుమాట' శీర్షికలో కమీషనర్ శ్రీ దానకిషోర్ చక్కగా చర్చించారు. 'ప్రజాకవి ఒక్కడే...' అంటూ కాళోజీ గురించి శ్రీ ద్వాదశి ఉన్నతంగా చెప్పారు. 'తెలుగు పలుకు బడులు' శీర్షిక తెలుగు విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యయన అభిలాషులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది.

దసరా కార్టూన్లు బాగా నవ్వించాయి. చివరి పేజీలో ప్రచురిస్తున్న 'శ్రీ రమణీయం' శీర్షిక చతురతలోనూ, హాస్యరసపు జల్లులు విరజల్లడంలోనూ అగ్రతాంబూలం వహిస్తోంది. 'తెలుగుపాళీ గాంధీ బాణీ' మకుటంతో శ్రీమతి గనిపాక పద్మ రాసిన వ్యాసం మహాత్మునికి సమర్పించిన గొప్ప నివాళి. డాక్టర్ గోపి రచించిన 'కొండకు గర్వం కూడదు' కవిత అపురూపంగా ఉంది.

– డాక్టర్ శివ భూషణం,
నరసింహారావు పేట, కర్నూలు

అపార సంపద

ప్రజాకవి కాళోజీపై 'ఆంధ్రప్రదేశ్' అక్టోబరు సంచికలో ప్రచురించిన వ్యాసం ఎంతో సంతృప్తినిచ్చింది. 'తెలుగు వెలుగులు' శీర్షికన శ్రీ ఉన్నవ వెంకట రామయ్యగారిపై ప్రచురించిన వ్యాసం స్ఫూర్తిదాయకంగా ఉంది. కార్టూన్లు అద్భుతంగా ఉన్నాయి. 'తెలుగు పలుకుబడులు' విజ్ఞానదాయకం. బక్రీద్ సందర్భంగా 'ప్రేమ, త్యాగాలకు సంకేతం' అంటూ శ్రీ షేక్ గౌస్ సాహెబ్ సులభమైన రీతిలో, బాగా అర్థమయ్యే విధంగా 'ఇస్లాం' పై అవగాహన కల్గించారు. లాల్‌బహదూర్ శాస్త్రి పై ప్రచురించిన వ్యాసం నేటి తరానికి ఎంతో ప్రయోజనకరం. ఈ సంచిక బహు ప్రయోజనాలు కల్గిన ఒక అపార సంపద.

– యస్. లావణ్య, మహబూబ్‌నగర్

ఇష్టమైన శీర్షిక

'ఆంధ్రప్రదేశ్' పత్రికలో నాకు బాగా ఇష్టమైనది 'ముందుమాట'. నాకు ఇష్టమైన మాటలు, అందరికీ చెప్పే మాటలు సెప్టెంబరు సంచికలో 'ముందుమాట' శీర్షికలో రాసిన 'ఇదేం వ్యక్తిత్వవికాసం' లో అక్షర రూపంలో చదివాను. టి.వి. ప్రభావం వల్ల చాలా మంది చిన్న పిల్లలు సాధారణంగా ఎదగలేక పోతున్నారు.

మాటలు ఆలస్యంగా రావటం, వ్యవహారిక సంభాషణలు రాకపోవడం జరుగుతోంది. నేటి తరం పిల్లలు బాల్యాన్ని ఎంతో కోల్పోతున్నారు. నేను కొన్ని వందల పాఠశాలలు సందర్శించి పిల్లలను ఆరోగ్యంతో పాటు, "టీ.వి.లు చూడటం తగ్గించండి. పుస్తకాలు ఎక్కువగా చదవండి" అని చెపుతున్నాను.

– డాక్టర్ ఆరవీటి రామయోగయ్య,
సహారాస్టేట్స్, మన్సూరాబాద్, రంగారెడ్డి జిల్లా

ఆనందం పట్టలేకపోయా...

'ఆంధ్రప్రదేశ్' అక్టోబరు సంచిక ముఖచిత్రం అత్యంత శోభాయమానంగా అలరించింది. 'మా ఊరి చెరువుతో మాట్లాడదాం రండి' మకుటంతో ప్రచురించిన వ్యాసం మా ఊరి చెరువు, చిన్ననాటి జ్ఞాపకాలను మరోసారి గుర్తుకు తెచ్చింది. ఆ ఆనందంతో కళ్ళలో నీరు వచ్చింది. ఇంత చక్కటి పత్రిక మరిన్ని హంగులతో విరాజిల్లాలని మా కోరిక.

– కస్తూరి రామమోహన రావు, కడప

'తెలుగు పలుకుబడులు' బాగున్నాయి

'ఆంధ్రప్రదేశ్' అక్టోబరు సంచికలో 'తెలుగు పలుకుబడులు' శీర్షికన ప్రచురించిన అంశాలన్నింటినీ చదివాను. 'తరచుగా కనబడే అపభ్రంశాలు', 'అరవై వసంతాలు', 'ప్రజల భాష', 'సామెతలు', 'వాణి నా రాణి', 'పొడుపు-విడుపు' బాగున్నాయి. మీరు ఈ శీర్షికలో శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు గారి 'సాక్షి' వ్యాసాల రచన వెలువడి సరిగ్గా వంద సంవత్సరాలైన సందర్భంగా 'సాక్షి' వ్యాసాలపై చక్కటి వివరణ ఇచ్చారు. బాగుంది.

– డాక్టర్ రామడుగు వెంకటేశ్వర శర్మ,
గుంటూరు

అక్షర దోషాలు

'ఆంధ్రప్రదేశ్' అక్టోబరు సంచికలో 'గాంధీ జయంతి' ని పురస్కరించుకొని 'మహాత్మునికి కర్పూర నీరాజనాలు' మకుటంతో నేను రాసిన కవిత ప్రచురించినందుకు ధన్యవాదాలు. అయితే నా చేతివ్రాత సరిగా లేనందువల్ల కావచ్చు. అందులో కొన్ని అక్షర దోషాలు దొర్లినవి. మొదటి పాదంలో 'చేత చిన్న కఱ్ఱ చేలమా కుళ్లాయి' అని, రెండవ పాదంలో 'ముడుకు దిగని యట్టి ముదుక పంచె' అని ఉండాలి. గమనించ ప్రార్థన.

– వీళ్ల చింతప్పుడు, చీపురుపల్లి

'అక్షరక్రీడలు' బాగున్నాయి

'మహిషాసుర మర్ధిని' ముఖచిత్రంతో వెలువడిన 'ఆంధ్రప్రదేశ్' అక్టోబరు సంచిక చాలా బాగుంది. 'దసరా' సందర్భంగా శ్రీ వి.యస్.ఆర్. మూర్తిగారు రాసిన వ్యాసం, దసరా కార్టూన్లు మాకెంతో నచ్చాయి. 'సాహితీ విన్యాసాలు' శీర్షికలో కవుల అక్షర క్రీడలు బాగున్నాయి. జన గణేశుని మహాయాత్ర చివరి కవరు చిత్రం ఆకర్షణీయంగా ఉంది. ప్రజాకవి కాళోజీపై ప్రచురించిన వ్యాసం ఆయన ప్రతిభకు అద్దం పట్టింది.

– కె. భవానీ శంకర్,
ఎల్.బి.నగర్, హైదరాబాద్

గాంధీ మార్గమే శరణ్యం

ప్రజాకవి కాళోజీ నారాయణ రావు శత జయంతి సంవత్సరం ప్రారంభం సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్' అక్టోబరు సంచికలో ప్రచురించిన వ్యాసం బాగుంది. దసరా కార్టూన్లు బాగా నవ్వించాయి.

'తెలుగు పాళీ-గాంధీ బాణీ' మకుటంతో ప్రచురించిన వ్యాసం దేశ భక్తిని రగుల్కొల్పేదిగా ఉంది. ఇటువంటి వ్యాసాలు మరిన్ని రావల్సిన అవసరం వుంది. నేడు సమాజంలో హింస, అరాచకం, అవినీతి పెచ్చు పెరుగుతున్న తరుణంలో ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి గాంధీ మార్గం, గాంధీ సూక్తుల అవసరం ఎంతో ఉంది.

– జి. రంగపల్లి,
మూసారంబాగ్, హైదరాబాద్

'ఆంధ్రప్రదేశ్' పత్రికకు చందా

అన్ని వర్గాల ప్రజలను అలరించే విధంగా, వినూత్నంగా, విజ్ఞానదాయకంగా వెలువడుతున్న 'ఆంధ్రప్రదేశ్' మాసపత్రిక ఇంటింటా చదవవలసిన ఒక విశిష్ట పత్రిక. ఈ పత్రికకు చందాదారులుగా చేరాలనుకుంటున్న వారు వార్షిక చందా నిమిత్తం 50 రూపాయల మనియార్డరును **'అకౌంట్స్ ఆఫీసర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, హైదరాబాద్'** పేరిట పంపాలి. పూర్తి చిరునామాతో సహా ఈ క్రింది చిరునామాకు ఎం.ఓ. పంపించాలి.

అకౌంట్స్ ఆఫీసర్
సమాచార, పౌర సంబంధాల శాఖ, సమాచార భవన్, ఏ.సి. గార్డ్స్,
మాసాబ్‌ట్యాంక్, హైదరాబాద్ -500 028

ముందుమాట

ప్రతి అమ్మా నాన్నకి అవసరం

సినిమా అంటే వినువీధులను వాళ్ళకి ఒక మంత్రిత భావన ఇప్పటికీ మన ఇళ్ళల్లో తాతలు, నాయనమ్మలు వున్నారంటే, వాళ్ళు- పిల్లలు సినిమా పాటల ట్యూన్‌కి డ్యాన్స్ చేయటం, సినిమా కబుర్లలో మునిగిపోవటం హర్షించరు.

వాళ్ళు ఏ భక్తి భావన కార్యక్రమాన్నో టెలివిజన్‌లో చూస్తున్నప్పుడు పిల్లలు వచ్చి హఠాత్తుగా ఛానల్ మార్చేసి, సినిమా సంగీతమో, కార్టూన్ ఛానెల్లో పెట్టేస్తే విసుక్కుంటారు. పైగా పిల్లలు సినిమాలు చూసి చెడిపోతున్నారంటూ వ్యాఖ్యానాలు చేస్తారు.

ఇక అభిమాన నటుల సినిమాలు విడుదలవగానే టిక్కెట్లు కొనేసి సినిమా అర్థంయ్యేలా చూసేయాలని పిల్లలు పరుగులు తీస్తుంటే ఆ తల్లిదండ్రుల వేళాకోళాన్ని విమర్శిస్తుంటారు. 'మా కాలంలో ఇంతచేటు లేదమ్మా' అని బుగ్గలు నొక్కుకుంటుంటారు. అలాగని ఆ తాతయ్యలకి, నాయనమ్మలకి సినిమాలంటే పూర్తిగా ఇష్టం లేదని అనుకోకండా!

అలా అనుకోవటానికి వీల్లేదు.

వీళ్ళ మళ్ళీ పాండురంగ మహాత్మ్యం, భూ కైలాస్, భక్త మార్కండేయ, మాయాబజార్ వంటి సినిమాలు టెలివిజన్‌లో వస్తున్నాయంటే తప్పేలు నప్పుకుని చూస్తుంటారు. అంటే, వీళ్ళ కోపం 'సినిమా' అనే మాధ్యమం (Medium) మీద కాదు. ఆ మాధ్యమం ద్వారా వస్తున్న 'అనాంధనీయ ' చిత్రాల మీద. అలాంటి సినిమాలకి పిల్లల్ని దూరంగా వుంచాలనుకోవటం ఎంత అవసరమో, వాళ్ళు చూడదగిన వాటిని చూసేలా చేయటం కూడా అంతే అవసరం.

కార్టూన్ చిత్రాల నిర్మాణంలో విశారదుడైన వాల్ట్ డిస్నీ మాటల్లో చెప్పాలంటే - "వినోదాన్ని అందిస్తూనే పిల్లల భవిష్యత్తుని ఉత్తమ లక్ష్యాలు, ఆదర్శాల దిశగా ప్రభావితం చేయగల శక్తి సినిమాల్లో వుంది."

సినిమా ప్రభావం అసాధారణమైంది.

మనకి తెలియని, మనం చూసి వుండని ప్రపంచాల్లో విహరింపజేస్తుంది.

పడి పడి నవ్వేలా చేస్తుంది. సినిమా అయిపోయాక కూడా తలుచుకుని తలుచుకుని నవ్వుకునేలా చేస్తుంది.

సాహసం చేయాలనిపించేలా చేస్తుంది.

దుర్మార్గుల్ని చీల్చి చెండాడాలనిపించేలా చేస్తుంది...

... ఇలాంటి ఎన్నో రకాల భావాలను మనలో కలిగించగల శక్తివంతమైన మాధ్యమం సినిమా.

మహాత్మాగాంధీని చూడలేకపోయినా, 'గాంధీ' సినిమాని మళ్ళీ మళ్ళీ చూసిన వాళ్ళున్నారు.

ఝాన్సీరాణి లక్ష్మీబాయిని చూడలేకపోయినా, 'ఝాన్సీకి రాణి' సినిమా చూసి లక్ష్మీబాయి పట్ల ఆరాధన పెంచుకున్నవాళ్ళున్నారు.

వీరపాండ్య కట్ట బ్రహ్మన, అల్లూరి సీతారామరాజు, కిత్తూరు రాణి చెన్నమ్మ... ఇలాంటి సినిమాల్ని చిన్నతనంలో చూసిన వాళ్ళందరికీ ఇప్పటికీ మదిలో ఆ పాత్రలు ఎలా వున్నాయో అలాగే ఆ దేశభక్తులు కూడా కనిపిస్తుంటారు. వాళ్ళ ధైర్యం, సాహసం, దేశభక్తి మనసులో కొస్తుంటాయి.

ఈ ప్రభావాన్ని కాదనగలమా?

నాలుగేళ్ళ క్రితం హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవంలో ప్రదర్శింపబడిన **Invisible Wings** చిత్రాన్ని ఉత్సాహవంతులైన ఒక తెలుగు అధ్యాపకురాలు 'నింగి, నేల నాదే ' పేరుతో తెలుగులోకి అనువదించారు. విద్యుద్ఘాతం వల్ల కౌమార దశలో రెండు చేతులూ కోల్పోయిన అమ్మాయి ఎలా స్విమ్మింగ్ ఛాంపియన్ కాగలిగిందో చూపించిన ఆ సినిమా ప్రభావాన్ని ఏ కొలబద్దతో కొలవగలం?

అందుకే 18వ అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవానికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేదిక కల్పిస్తోంది. 70కి పైగా దేశాల నుండి పిల్లల కోసం నిర్మించిన సినిమాల్ని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం (నవంబర్ 14) నాటి నుండి వారం రోజుల పాటు హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నాం. జిల్లాల్లో కూడా వీటిల్లో కొన్ని చిత్రాలు ప్రదర్శింపబడతాయి.

ఇవన్నీ పిల్లలకి స్ఫూర్తిదాయకమైనవి. సామాజిక ఆలోచనా ధోరణిని పిల్లల్లో పెంపొందించేవి. ధైర్యం, సాహసం, విజ్ఞానం, వినోదం అందించేవి. తమ పిల్లలకు ఈ చిత్రాల్ని చూసే అవకాశం కల్పించడం బాధ్యతగల ప్రతి తల్లి, తండ్రి చేయవలసిన పని.

ఈ చిత్రాలకు ప్రవేశం ఉచితం.



కమిషనర్

దీని కోసం జైలుకు వెళ్ళారా...?

స్వాతంత్ర్య సమరయోధులకి చెల్లించే పెన్షన్‌ని నెలకి రూ. 4000 నుంచి రూ. 7000కి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది.

ఇది ఎంత మంచి విషయం..!

1947లో స్వాతంత్ర్యం వచ్చింది. అంతకుముందు 1940 ప్రాంతంలో స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ కారాగారవాస శిక్ష అనుభవించిన వాళ్ళ వయస్సు కనిష్ఠంగా ఇప్పుడు 90 ఏళ్ళకు పైబడి వుంటుంది. అలాంటి వాళ్ళ నుంచి ఇప్పుడు సమాజానికి ఏం ప్రయోజనం వుంటుంది.. అని ఆలోచించకుండా వాళ్ళ త్యాగనిరతిని గౌరవిస్తూ, వాళ్ళ జీవన ప్రమాణాల్ని మెరుగు పరిచే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యని దేశభక్తులైన వాళ్ళు హర్షించకుండా వుండలేరు.

స్వాతంత్ర్యోద్యమంలో ఆరు మాసాలకి తగ్గకుండా జైలు శిక్ష అనుభవించిన వాళ్ళకి కేంద్రప్రభుత్వం ఇచ్చే పెన్షన్ లభిస్తోంది. అది ఇప్పుడు రూ.10,000గా వుంది. 1960 దశకం చివర్లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టినప్పుడు స్వాతంత్ర్య సమరయోధులకిచ్చిన పెన్షన్ నెలకి రూ. 200. క్రమంగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలకి అనుగుణంగా కేంద్రం ఈ పెన్షన్‌ని పెంచుతూ వచ్చింది. ఆ నేపథ్యంలో ఆరుమాసాల కన్నా తక్కువ శిక్షలను అనుభవించిన వాళ్ళ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక పెన్షన్ ప్రవేశపెట్టింది.

అయితే, రాష్ట్రంలో పెన్షన్ కేంద్ర ప్రభుత్వ పెన్షన్ పరిమాణంలో పెరగలేదు. దేశానికి స్వాతంత్ర్యం రావాలని పోరాడిన వాళ్ళు తమకి ఆరుమాసాలకి పైన శిక్ష పడితే కేంద్రప్రభుత్వం పెన్షన్ వస్తుందని ఆశించి పోరాడారా? పోరాటం ఎవరు చేసినా ఒకే లక్ష్యంతో చేశారు - భారతమాత దాస్య శృంఖలాలు ఛేదించబడాలని. అమ్మానాన్న, పొలాలు, ఇల్లు, భార్య, పిల్లలు... వీటన్నింటికన్నా మాతృభూమికి స్వేచ్ఛ లభించటం ముఖ్యం అనుకున్నారు. 20-25 ఏళ్ళ వయస్సులో తాము ఇలా పోరాడితే ఏమవుతుందో ఆలోచించలేదు. జైలు శిక్షే భవిష్యత్‌లో ఉద్యోగాలు రావేమో, భార్యా పిల్లలకి ఆసరా లేకుండా పోతుందేమో, కేవలం తమకి తినటానికి తిండి కూడా దొరకదేమో... ఇలాంటి భయాలతో వాళ్ళు జీవించి వుంటే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చేదా? మనం ఇప్పుడున్న స్వేచ్ఛని అనుభవించి గలిగే వాళ్ళమా?

పోరాడితే 'జైలుకి వెళ్తామా, ప్రాణాలే కోల్పోతామా' అని కూడా ఊహించకుండా పోరాడిన యువకిశోరాలు వాళ్ళు.

అలాంటప్పుడు, ఆరుమాసాలు, ఆపైన శిక్షపడిన వాళ్ళకి, అంతకన్నా తక్కువ శిక్షపడిన వాళ్ళకి చెల్లించే పెన్షన్‌లో వ్యత్యాసం చూపటం న్యాయం కాదని చాలా కాలంగా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం వాదిస్తూ వస్తోంది.

రెండేళ్ళ క్రితం 2012 మార్చిలో మాజీ శాసనసభ్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ (ఇప్పటి అధికార భాషా సంఘం అధ్యక్షులు), తదితరుల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి ఈ పెన్షన్‌ని రూ. 2000 నుంచి రూ. 4000కు పెంచారు. ఇప్పుడు వృద్ధాప్యంలో వున్న ఆ దేశ భక్తులకు లేదా వారి వితంతువులకు ప్రభుత్వ ఆసరా పెంచాలన్న లక్ష్యంతో ఈ పెన్షన్‌ని రూ. 7000కు పెంచారు.

గత ఆగస్టు 15 నాటి ప్రసంగంలో చేసిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి నిలబెట్టుకున్నారు.

హర్షించకుండా వుండగలమా?



ఉద్యోగం ఇద్దరికి, జీతం ఒక్కరికి !

అది 1930 ఉప్పు సత్యాగ్రహం కాలం నాటి విషయం. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు, శ్రీ ప్రకాశం చీరాల ప్రాంతంలో సత్యాగ్రహం చేయటానికి నిశ్చయించుకున్నారు. ఏదో పని మీద మద్రాసుకొచ్చిన దుర్గాబాయమ్మకు ఈ విషయం నచ్చలేదు.

ప్రకాశం గారి దగ్గరికి వెళ్ళి మద్రాసు రాజధాని నగరంగా వున్నది కనుక నాయకులు ఇక్కడనే సత్యాగ్రహం చేయాలని ఆమె కోరారు. అందుకు ప్రకాశం గారు తమ సమ్మతి తెలిపారు. ఈ మార్పు ఎలా వచ్చిందని నాగేశ్వరరావు గారు ప్రశ్నిస్తే, ప్రకాశం గారు దుర్గాబాయమ్మను చూపారు. ప్రకాశం గారు మద్రాసు నగరంలో ప్రథమ సత్యాగ్రహ దళానికి నాయకత్వం వహించారు. దుర్గాబాయమ్మను ప్రకాశం గారి తరువాత రెండవ డిక్టేటర్‌గా నియమించారు.

'ఆంధ్రమహిళా సభ' అనగానే దుర్గాబాయమ్మ... దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ పేరు వినగానే ఆంధ్రమహిళా సభ జ్ఞాపకమొస్తుంది. దుర్గాబాయ్ ఒక వ్యక్తి కాదు, సంఘటిత శక్తి. ఇప్పుడు మనం 'సాక్షరత', 'వయోజన విద్య' అని పిలుచుకుంటూ, కొత్త పద్ధతుల్లో అనుకుంటున్న వాటిని ఆమె 1920వ సంవత్సరంలోనే ప్రవేశపెట్టి స్త్రీలకు ఆత్మ విశ్వాసం కలిగేలా చేసి వృత్తి విద్యలను నేర్పగలిగారు. అలా మహిళాలోకానికి ఆమె మార్గదర్శకులయ్యారు.

దుర్గాబాయ్ 1909 జూలై 15 న రాజమండ్రిలో జన్మించారు. సహృదయులైన తల్లి కృష్ణవేణమ్మ, తండ్రి రామారావు నుంచి సంస్కారం అంది పుచ్చుకుంది. చిన్ననాటి నుంచి ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనేది. ఆమె వివాహం జమీందారీ కుటుంబీకుడు, గుణవంతుడు అయిన సుబ్బారావుతో జరిగింది. అయితే ఆమె ఆలోచనా విధానం వేరు. సామాన్య స్త్రీలా ఇంటికీ, భర్తకీ, కుటుంబానికీ పరిమితమయ్యే కంటే, స్త్రీ జనాభ్యుదయం, స్వచ్ఛంద సామాజిక సేవ పట్ల అమిత ఆసక్తితో జీవించడమే లక్ష్యంగా ఎన్నుకున్నది. భర్తని పునర్వివాహం చేసుకోమని చెప్పి, సామాజిక కార్యక్రమాలకు తన జీవితం అంకితం చేసుకుంది.

ఆ రోజులలో ఖద్దరు ధరించడం, హిందీ నేర్చుకోవడం దేశభక్తికి సంకేతాలు. పదేళ్ళ వయస్సు వచ్చేటప్పటికే దుర్గాబాయి హిందీ భాషలో పాండిత్యం సంపాదించుకుంది. పాఠశాల పెట్టి మహిళలకు హిందీ నేర్పింది. వాస్తవానికి ఆంధ్రదేశంలో మొట్టమొదటి హిందీ పాఠశాల ప్రారంభించిన ఖ్యాతి ఆమెదే.

జమ్నాలాల్ బజాజ్ ఈ పాఠశాలను చూసి "దీన్ని నడిపేదెవరు?" అన్ని ప్రశ్నించారు.

"ఇదిగో, యీ అమ్మాయి" అని పరికిణీ, చొక్కాతో ఉన్న దుర్గాబాయ్‌ని చూపించగానే బజాజ్‌గారు 'ఔరా!' అని ముక్కు మీద వేలు వేసుకున్నారు.



దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

పదకొండేళ్ళ వయసప్పులో మొదటిసారి దుర్గాబాయి రాజమండ్రిలో మహాత్మాగాంధీని చూసి వంటినిండా దేశభక్తిని నింపుకుంది. అప్పటికప్పటికే గాంధీ టోపిని సంపాదించుకుని దాన్నిండా విరాళాలు వసూలు చేసి, వేదిక మీదకి పోయి గాంధీజీకి వాటిని సమర్పించుకుంది. ఇంతలోనే గాంధీజీ దృష్టి ఆమె బంగారు గాజులమీద పడింది. గాంధీజీ "అవి కూడా ఇచ్చేయ్" అంటే వెంటనే మరో ఆలోచన లేకుండా వాటిని తీసి ఇచ్చిన రోజునే ప్రజలు ఆమె త్యాగశీలతని గమనించారు.

రెండవసారి ఆమె గాంధీజీని కాకినాడలో పద్దెనిమిదవ ఏట కలుసుకుంది. కొమ్ములు తిరిగిన మహానాయకులెందరో హిందీ, తెలుగు అనువాదం చేయగలవారున్నా మహాత్ముని ఉపన్యాసాన్ని దుర్గాబాయమ్మే అనువాదం చేసినప్పుడు ఆమె గొప్పతనమేమిటో అందరికీ తెలిసిపోయింది.

ప్రథమ సత్యాగ్రహం నాటికి దుర్గాబాయమ్మకు దాదాపు ఇంగ్లీషు రాదు. విజ్ఞానాభివృద్ధికి ఇంగ్లీష్ అవసరమని ఆమె గుర్తించింది. ప్రైవేట్‌గా బెనారస్ మెట్రిక్ పాసయ్యింది. ఇంటర్ అక్కడే చేసినా స్త్రీ కావడం వలన బెనారస్‌లో ఆనర్స్ చేయడానికి ఆమెకు అనుమతి లభించలేదు. అప్పుడు ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరి ప్రథమ శ్రేణిలో ఆనర్స్ పాసైంది. అటు తర్వాత మద్రాసులో బి.ఎల్. పట్టా పుచ్చుకుంది. పట్టుదల ఉంటే సాధించలేనిదేమీ ఉండదని ఆమె నిరూపించింది.

ప్రకాశం గారు అరెస్టయిన తరువాత ఆయన ఇంటికి వెళ్లి చూడగా, ఇంటిలో గర్భదారిద్ర్యం తాండవిస్తున్నది. ఇంట్లో వారు నానా అవస్థలు పడుతున్నారు. దుర్గాబాయమ్మగారి దగ్గర కూడా అప్పుడు పైకం ఏమీ లేదు. మెడలో వున్న బంగారు గొలుసు, చేతికి రెండు జతల గాజులు మాత్రం ఉన్నాయి. వెంటనే బజారుకు వెళ్లి ఆ బంగారు వస్తువులను అమ్మివేశారు. సుమారు రూ. 1200 చేతికి వచ్చాయి. ఆ పైకంతో కావలసిన వస్తువుల ను కొని తెచ్చియిచ్చారు. తర్వాత ఆమె కూడా సత్యాగ్రహ జట్టుకు నాయకత్వం వహించి జైలుకు వెళ్ళారు.

1947లో దుర్గాబాయమ్మ ఢిల్లీలో ఆంధ్ర విద్యా సంస్థ పక్షాన ఒక ఉన్నత పాఠశాలను నెలకొల్పారు. 1953-54లో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ప్రకాశం గారు ఒక లక్ష రూపాయలు ప్రభుత్వ విరాళం యిప్పించారు. ఆమె అడిగితే కాదన్న వారెవరు?

దుర్గాబాయమ్మ జీవితాన్ని ఉప్పు సత్యాగ్రహం మలుపు తిప్పింది. లాఠీ దెబ్బలతో చేతులు రక్తసిక్తాలైనా పిడికిటిలోని ఉప్పును నేలపడకుండా నిలిపిన ధీర వనిత. ఆమె మూడుసార్లు జైలుకు వెళ్ళారు. రాజ్యాంగ నిర్మాణ సభలో సభ్యురాలయ్యారు. గ్రామీణ మహిళల వికాసానికి, శిశు సంక్షేమానికి దుర్గాబాయి అవిశ్రాంతంగా కృషి చేశారు.

నెహ్రూ కోరికపై 1952లో సామాజిక సేవా కార్యక్రమానికి అధికారిణిగా ఆమె నియమితులయ్యారు. అంతేకాదు, అనితర సాధ్యమైన రీతుల్లో లక్షా యాభై వేల గ్రామాలలో సేవా సంఘాలు ఏర్పాటు చేశారు. ఆమె పర్యవేక్షణలో స్త్రీల అభివృద్ధికి , వికలాంగుల ఆదరణకు, బాల బాలికల వికాసానికి అంతులేని కృషి జరిగింది.

1951లో దుర్గాబాయమ్మ కేంద్ర ఆర్థిక మంత్రి సి.డి. దేశ్‌ముఖ్‌ని వివాహం చేసుకుంది. అది

తెలుగు వెలుగులు

– జి. వెంకట రామారావు

సంస్కారాన్ని స్వాగతిస్తున్నా



అందరిలా పుట్టిన నేను
కొందరిలా పెరుగుతున్నా
లోలోపల మరుగుతున్నాను
నాతిలాంటి జన్మనిచ్చినందుకు
ఆ దైవాన్ని దూషించ(లే)ను
నా తల్లిదండ్రుల్ని నిందించ(లే)ను
ఎందుకంటే –
నా లోపాన్ని పాపంగా భావించను
నా వైకల్యాన్ని శాపంగా తలంచను
నాకేం కావాలో నాకు తెలుసు
నేనేం చేయాలో నేనే నిర్ణయిస్తా
అతుకుల బ్రతుకునైనా
గతుకుల బాటలోనైనా
'చితికి' పోని గుండెతో సాగిపోతా
మిమ్మల్ని మనసారా కోరేదొకటే
అందదండలు అందించకున్నా
అవమానాల బహుమానాలివ్వకండి
ఓ దార్లులు అర్పించలేకున్నా
నిట్టూర్పుల తీర్పులు చెప్పకండి
పెద్దలారా! మేధావులారా!
నాకున్నది అవయవ లోపం మాత్రమే
హృదయం లోపభూయిష్ఠం కాదు సుమా!

నాలో లేనిది సర్వాంగసుందర రూపం
నాలోనూ వున్నది సర్వాంతర్యామి దీపం
దానిని గుర్తించమని కోరుతున్నా
మనిషిలా ప్రవర్తించమని వేడుతున్నా
జననం నుండి మరణం వరకూ
నా ప్రయాణం ప్రమాదంలో పడకుండా
ప్రమోదం కావాలనే ప్రయత్నిస్తున్నా
స్నేహ హస్తాల ఆసరాన్ని ఆశిస్తున్నా
సహకరించే సంస్కారాన్ని స్వాగతిస్తున్నా
మానవతా ఆకారాల్ని ఆరాధిస్తున్నా ...

– జొగ్గరపు కాశీకృష్ణమూర్తి

దేశంలోనే గొప్ప సంచలనాత్మక వార్త అయింది. వారి పెళ్ళి పత్రంపై నెహ్రూ, కృపలానీ దంపతులు సంతకం చేశారు. ఇందిరాగాంధీ వారి వివాహం పట్ల ఎంతో ఆసక్తి కనబరిచారు.

నిజాయితీని అసిధారావ్రతంగా ఆచరణలో పెట్టిన మహనీయులు దేశ్‌ముఖ్ దంపతులు. వారిద్దరూ ఉద్యోగంలో ఉన్నప్పుడు ఒక్కటే వేతనం తీసుకునేవారు. ఆ ఆదర్శం ఇప్పుడు ఎంతమందిలో ఉంది?

దుర్గాబాయిదేశ్‌ముఖ్ సేవలు బహుముఖమైనవి. ప్రణాళికా సంఘం సభ్యురాలిగా, కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలిగా, జాతీయ విద్యామండలి అధ్యక్షురాలిగా ఆమె మహిళా లోకానికి ఎంతగానో సేవచేశారు.

దుర్గాబాయమ్మ స్థాపించిన మహిళా సభ శాఖోపశాఖలుగా విస్తరించింది. ఆ సంస్థ ఆమె కార్యదీక్షకీ, నిర్మాణ శక్తికి చిహ్నం. మద్రాసు మాదరి అనేకంలో వారించిన నాయకులెవ్వరూ ఆ రోజుల్లో మద్రాసులో ఒక్క ఆంధ్ర సంస్థనైనా స్థాపించలేకపోయారు. అలా స్థాపించిన ఘనత ఒక్క దుర్గాబాయమ్మకే దక్కింది.

హైదరాబాదులో ఆమె మహిళా సభ, ఆస్పత్రి, అంగవికలురైన బాలబాలికలకు విద్య, వసతి గృహాలు, పునరావాస పాఠశాల మొదలైనవి ఎన్నో స్థాపించారు.

దేశ్‌ముఖ్ దంపతులకు భారతప్రభుత్వం ఒకేసారి 'పద్మవిభూషణ్' బిరుదు ప్రసాదించింది. ఆమె చేసిన వయోజన విద్యాకృషికి 'నెహ్రూ లిటరసీ' అవార్డు లభించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

1981 మే 9న దుర్గాబాయి దేశ్‌ముఖ్ మరణించారు. భారత నారీలోకానికి ఆమె సేవలు చిరస్మరణీయమైనవి.

☆

బచ్‌గయా

మన తాత ఎంత బిళ్ళ ఉంటె గంత మస్తమే అంగీ లేకుంటె ప్యాంటు బట్టీచ్చుకోవాలె. కొస ఎన్ని ప్యాంటులుంటె గంత గనమే కావాలె. ఎప్పుడు గీక దోతీయూ అంటె ఎక్కడికల బట్టము. నా తాత రూపాయుంటె అటాణ ముందమే కర్సు బెట్ట. ఊకూకె పోటుల్లు బోడు. సెప్పులు సూరదు. సిగిరేట్లు తాగదు. టీవి గూడ సూడదు. నిజం చెప్పాలంటె మా ఇంట్ల ఎనుకంటి టీవి లేదు. మా పోరన్ని బల్లి ప్యాక్ జేసేదాంక మా ఇంట టీవి ఉండేది. గంద్ర పొస్టెల్ సెత్తి నొక్కి సీరియల్లకు నా పెండ్లాం అద్దుకుంటు జాసేద్ది. ఆగ దాంతోని ఒకపాలి పప్పుల ఉప్పు ఏసేద్ది మరుస్సు ఇంకోపాలి కూరల మస్తు కారమేసి సంపేద్ది. ఒక్కోపాలి నాకు బగ్గ కోపమొచ్చేద్ది. టీవి మీద పెద్ద బండరాయి ఎత్తేస్తె బాగుంటదనిపించేది. ఒగాల్ల నిజంగనే టీవి మీద బండరాయి ఎత్తేస్తె నా బత్కుల బండ బడేది.



– తిరివేదల భానుమూర్తి

'అసలైన దీపావళి'

మంచికి చెడుకి మధ్యన పోరాటం
చీకటితో వెలుతురు సమరానికి
అసుర సంహారం జరిగిన వేళ
ఆనంద దీపోత్సవాల వేడుక
దురాగత దుష్టులను సంహరించాలని
స్త్రీ అబలకాదు సబల అనే ధీరత్వంతో
వీరనారి సత్యభామ వింటిని సంధించి
నరకాసురుని వధించిన వేళ
నిశి కన్య సిగలో నుంచి రాలిన
వెలుగు పూల కాంతుల సమాహారం
పురాణకాలం నుంచి స్త్రీలకు ఎదురైన
అగచాట్లు అవమానాలు తప్పలేదు
నరకంటకుల దుర్మార్గాల చెరలో
పదహారు వేల మంది స్త్రీలను బంధించిన
మూర్ఖుడు నరకుడు కూడా దేవతల్ని
మునుల్ని, ప్రజల్ని బాధించి చీకటి
రాజ్యం ఏలిన దుర్మార్గుడు
ఆ దుష్టుని పరిపాలన అంతం చేయటానికి
అసుర సంహారం జరగగానే
ఆకాశపు అంచులపై దీపచ్ఛాయలతో
కన్యలరాశి నరకుని బంధాల నుండి విడివడి



స్త్రీ స్వాతంత్ర్యానికి నిదర్శనంగా
దీపాలను వెలిగించిన రోజు!
జ్ఞానానికి - అజ్ఞానానికి సంకేతంలా
చీకట్లను పారద్రోలి వెలుగు నింపే పండుగ
అధర్మంపై - ధర్మం - అసురశక్తులపై - సాత్విక శక్తులు
సాధించిన విజయోత్సవ దీపమాలికలు
లోకకంటకుని మరణానికి సంతోష సంబరాలు
ప్రమిదలో పడి చీకటి సమిధలై
విశ్వజగత్ వెలిగిపోయే దీపావళి
నేడు నిత్యం వీధికో నరకాసుడు పుట్టుకొచ్చి
కనిపించిన ఆడదానిపై కామపిశాచంలా
ఎగబడి మృగంలా వేటాడుతుంటే
ఇంటింటి కో సత్యభామ అసురసంహారం కావించాలి
నిర్భయ చట్టం వచ్చినా నిర్భయంగా జరిగే గ్యాంగ్‌రేప్‌లు
అమానుషంగా బలైపోతున్న అబలలు.
వాళ్ళ పాపాలకి శాపాలై ఉరివాళ్ళు బిగించాలి
స్త్రీ స్వేచ్ఛగా భయమన్నది లేకుండా తిరిగి వచ్చిననాడు
అసలైన దీపావళి - నిజమైన దీపావళి
ఆనాడు వెలిగించుదాం కామాంధుల సంహారానికి
శాంతి దీపాలు - కాంతి దీపాలు

- తాటికోల పద్మావతి

దానాలు జేస్తం. నా సుత్తిని నా తాన్నే ఉంచుకోని అసల్ ముచ్చట్ల కొస్త.

గా దినం అయితారం. మెల్లగ పది గొట్టంగ నిద్ర లేసిన. చాయ్ దాగి పేపర్ సద్వుకుంట గూసున్న. మా పనిమన్సి బాసండ్లు దోమి బోయింది. నా పెండ్లాం నాస్త జేసి బెట్టింది. తానం జేసినంక నాస్త దిని టివి జూస్కుంట గూసున్న. అంబట్యాల్ల గింత బువ్వ దిని మంచిగ బన్న. పొద్దు మీకు తుండంగ లేసి మొకం గడుక్కోని తబ్రికి బోయిన. తబ్రి అంటె మైల్లు. మైల్లు దిర్గ. గాన్నె ఎద్దులెక్క మా ఇంటి సుట్టు పక్కల అడాడ్నే దిర్గుత. ఎక్వ దిర్గితె కాల్లు గుంజుతయి. బొర్ర తక్వైతది.

గా దినం మబ్బులుండె బట్కె ఎండ గొట్టలేదు. పావు గంట అన గుర్సి తక్వైంది. గని సల్లగ గాలి గొడ్తున్నది. జెర సలిబెడ్తున్నది. గరం గరం మిర్చి బజ్జిలు దిని గర్మా గరం చాయ్ దాగితె మంచి గుంటదనిపిచ్చి హోటల్కు బోయిన. యాదాది కొక్క దినం హోలి లెక్క యాడాది కొక్క పారి హోటల్కు ఒక్కన్నే బోతుంట. హోటల్ల మిర్చి బజ్జిలు తింటుండంగ నా లంగోటి యార్ సత్నారి గాడొచ్చి నా ముంగట గూసుండు.

"ఏంరా మిర్చి బజ్జిలు దింటవా ?" అని అడిగితె -

"బగ్గ ఆకలైతున్నదిరా ముందు గాల్ల బిర్యాని దెప్పియ్యి" అని గాడు అన్నడు.

అడు బిర్యాని, దోసె, ఇడ్లి దిని ఛాయ్ దాగిండు. బిల్లు గడ్దామని అంగి కీసల కెల్లి పైసలు దియ్యబోతె గా దాంట్ల ఇరవై రూపాలే ఉన్నయి. కీసలు రెండు నూరు రూపాల నోట్లుండాలె. ఇంటి కాడి కెల్లి నేను యాడికి బోలేదు. ఏం గోనలేదు. ఏం జెయ్యాల్నో నాకు సమజ్ గాలేదు.

"వారీ నీ తాన పైసలేమన్న ఉన్నయా ?"

"పైస గూడ లేదు. ఏంరో, నీ తాన పైసల్లెవ్వా? ఏం పర్వలేదు. పిండి రుబ్బుదాం. ఎంగిలి తల్లెలు గడుగుదాం" అని సత్నారి అన్నడు.

నా అదృష్టం బాగుండి హోటల్కు మా కాక వొచ్చె బట్కె నా ఇజ్జత్ బచాయించింది.

ఇంటికి బోయిన.

"మీకు చెప్పుడు యాది మర్సిన. మీ కీసల కెల్లి రెండు నూర్ల రూపాల్ దీసిన" అని నా పెండ్లాం జెప్పింది.

☆

పైలిన్ తుఫాన్, అధిక వర్షాల బాధితులను ఆదుకుంటాం



రాష్ట్రంలో అక్టోబరు నెలలో సంభవించిన పైలిన్ తుఫాను ధాటికి ఉత్తర కోస్తా జిల్లాలైన శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం జిల్లాలు అతలాకుతలమయ్యాయి. వెను వెంటనే కురిసిన భారీ వర్షాల వల్ల కోస్తా జిల్లాలతో పాటు, తెలంగాణలోని వరంగల్లు, నల్గొండ, మహబూబ్ నగర్, మెదక్ జిల్లాలు కూడా అపార నష్టాన్ని చవిచూశాయి. పలు జిల్లాలలో పంటలకు, ఆస్తులకు భారీ నష్టం ఏర్పడింది.

వరదబాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో అక్టోబరు 28న ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలలో బాధితులను పరామర్శించి నష్టం వివరాలను తెలుసుకున్నారు.

ప్రకాశం జిల్లా చీరాలలోని సాయి కాలనీ, పర్చూరు మండలం బోడవాడలో బాధితులను ముఖ్యమంత్రి పరామర్శించారు. గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని వెదుళ్లపల్లికి సమీపంలో కంకటపల్లి వద్ద కోతకు గురైన వాగును ముఖ్యమంత్రి పరిశీలించారు. బాపట్ల పునరావాస కేంద్రంలో తలదాచుకున్న బాధితులను పరామర్శించి, వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

పర్చూరు మార్కెట్ యార్డులోను, బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలోను అధికారులతో వరద పరిస్థితిపై చర్చించారు. వారం రోజుల్లో నివేదిక పంపాలని ఆదేశించారు.

- వరద ప్రాంతాలలో సి.ఎం. ఏరియల్ సర్వే
- తక్షణ సహాయం పెంపు
- సమగ్ర నివేదికకు ఆదేశం
- బాధితులకు పరామర్శ, ఓదార్పు

ప్రకాశం జిల్లాలో పంట నష్టపోయిన రైతులకు విత్తనాలు సరఫరా చేస్తామని, శనగపంట నష్టపోయిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నష్ట పరిహారం అందిస్తామని శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇళ్ళు కోల్పోయిన చేనేత కార్మికులకు ఇందిరా ఆవాసయోజన క్రింద రూ.70 వేల వరకూ అందిస్తామని, మరో రూ.15 వేలు అధికంగా అందించి ఇళ్ళు పునర్ నిర్మించుకొనేందుకు సాయం చేస్తామన్నారు.

పంట నష్టం అంచనాలు సక్రమంగా నిర్వహించాలని, నిజమైన బాధితులకు సహాయం అందేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ప్రకాశం, గుంటూరు జిల్లాల పర్యటన అనంతరం కృష్ణా జిల్లా గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి అధికారులు జిల్లాలో జరిగిన నష్టాన్ని వివరించారు.

గతంలో సంభవించిన పైలిన్, తదితర తుఫానుల వల్ల నష్టపోయిన రైతులకు రూ.1,662 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేశామని, ఈ మొత్తం వారం రోజుల్లో రైతుల ఖాతాలలో జమ అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఇంటి ముందు 7 రోజుల పాటు నీరు నిల్వ ఉంటే అలాంటి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు నివారణ పథకం ద్వారా 10 కేజీల బియ్యం సరఫరా చేయడం జరుగుతోందని, దాన్ని 5 రోజులు నీరు నిల్వ ఉంటే 10 కేజీల బియ్యం అందిస్తూ, 5 రోజుల కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటే 20 కేజీల బియ్యం ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బియ్యంతో పాటు కిరోసిన్ కూడా అందిస్తామన్నారు. పాత్రల కొనుగోలుకు గతంలో ఇస్తున్న రూ.1500 ను రూ.2500 కు, వస్త్రాల కొనుగోలుకు ఇస్తున్న రూ. 1500 ను కూడా రూ.2500 కు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఈ అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో 16 జిల్లాలలో రైతులకు నష్టం వాటిల్లిందని, వర్షాలు పూర్తిగా తగ్గిన తరువాత రుణాల రీషెడ్యూలు, కొత్త రుణాలు అందించే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

– కె.యస్. శాస్త్రి

అక్టోబరు 28 నాటికి అందిన అధికారిక సమాచారం ప్రకారం....

దెబ్బతిన్న జిల్లాలు	: 16
నష్టపోయిన గ్రామాలు	: 5186
మొత్తం నష్టం అంచనా (రూ. కోట్లలో)	: 3756
వరదలకు మరణించిన వారు	: 53
పంటనష్టం : 11 లక్షల 37 వేల హెక్టార్లలో	
దెబ్బతిన్న గృహాలు	: 42,071
మరణించిన పశువులు	: 1786
దెబ్బతిన్న మత్స్యకారుల పడవలు	: 1721
దెబ్బతిన్న మైనర్ ఇరిగేషన్ చెరువులు	: 1409
నీటి సరఫరా పథకాలు	: 158
కాలువలకు గండ్లు	: 4.5 కి.మీ.

శ్రీకాకుళం జిల్లాలో సి.ఎం. పర్యటన



జాలర్లకు రూ.40 కోట్ల ప్యాకేజీ

ఇటీవల సంభవించిన ఫైలిన్ తుపానుతో అతలాకుతలమైన శ్రీకాకుళం జిల్లాలోని పలు ప్రాంతాలను ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అక్టోబర్ 20 న హెలీకాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు.

ముందుగా హెలీకాప్టర్ నుంచి వజ్రపు కొత్తూరు, మందస, పలాస ప్రాంతాల్లో తుపాను దెబ్బతిన్న కొబ్బరి, జీడి మామిడి, వరి పంటలను ముఖ్యమంత్రి పరిశీలించారు.

అనంతరం ఇచ్ఛాపురం మండలంలో సముద్ర తీరాన ఉన్న మత్స్యకారుల గ్రామమైన డొంకూరులో సి.ఎం. పర్యటించారు. ఆ గ్రామ మత్స్యకారులతో సి.ఎం. మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే కవిటి గ్రామ రైతులతో కూడా ముఖ్యమంత్రి ముఖాముఖీగా మాట్లాడి వారి కష్ట నష్టాలు తెలుసుకున్నారు. ఇచ్ఛాపురంలో ఫైలిన్ తుపాను వల్ల కలిగిన నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సి.ఎం. తిలకించారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సి.ఎం. శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... "మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోంది. జిల్లాలో మత్స్యకారుల అభ్యున్నతి కోసం రూ.40 కోట్ల విలువైన ప్రత్యేక ప్యాకేజీ ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నాం. తుపాను తాకిడికి గురైన అన్ని మత్స్యకార కుటుంబాలకూ పరిహారం, ఆర్థిక సహాయం అందజేస్తాం. నిజానికి మన రాష్ట్ర మత్స్యకారులు రూ.11 వేల కోట్ల విలువ చేసే చేపలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. వారి కృషిని చూసి చేపలు ఎండ బెట్టేందుకు డొంకూరులో రూ. కోటి ఖర్చుతో ఒక కేంద్రాన్ని నిర్మించనున్నాం" అని ప్రకటించారు.

"చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే జాలర్లకు విరివిగా బోట్లు వాడుకునేందుకు వీలుగా సబ్సిడీపై డీజిల్ పంపిణీ చేయనున్నాం. తుపాను వల్ల చేపల వేటకు వెళ్లకుండా ఆగిన జాలర్ల కుటుంబాలకు మాత్రమే ఉచితంగా పదేసి కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నాం. ఇదే కాక చేపల మీదే ఆధార పడి బతుకుతున్న మరో 30 వేల మత్స్యకారుల కుటుంబాలకు కూడా బియ్యం సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

వారు పట్టుకున్న చేపలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించుకునేందుకు రెండు వాహనాలు మంజూరు చేయాలని డ్వాక్రా మహిళా ప్రతినిధి శ్రీమతి అంకమ్మ కోరగా అందుకయ్యే ఖర్చు రూ.10 లక్షలను మంజూరు చేస్తున్నట్లు సి.ఎం. హామీ ఇచ్చారు.



"పంటల నష్టం అంచనాల జాబితాలను అధికారులు రూపొందిస్తున్నారు. తుపాను తాకిడికి కూలి పోయిన ప్రతీ చెట్టునూ రికార్డులో నమోదు చేసేవిధంగా మీ ముందుకు వచ్చే అధికారుల బృందానికి వివరించాలి. జరిగిన నష్టం లెక్కలను కచ్చితంగా తెలిపితే నష్టపోయిన వారందరికీ చక్కగా న్యాయం చేస్తాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

"ఈ తుపాను దెబ్బకు కొబ్బరి, జీడిమామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలాలకు రూ.5 కోట్ల చొప్పున అభివృద్ధి పనుల కోసం మంజూరు చేస్తున్నాం. కొబ్బరి తోటల్లో కూలిన కొబ్బరి చెట్లను తొలగించేందుకు ఎకరానికి రూ. 5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తాం. దీనిపై అధికారుల నివేదికలు అందాక రైతులకు నష్ట పరిహారం అందజేస్తాం. ఒక్కో కొబ్బరి చెట్టుకూ రూ.150 చొప్పున చెల్లించే అవకాశం ఉంది. అయితే చాలీచాలని ఆ మొత్తాన్ని పెంచి చెల్లించేందుకు కృషి జరుగుతోంది" అని ముఖ్యమంత్రి రైతులకు హామీ ఇచ్చారు.

'ఆర్థిక సహాయానికై కేంద్రానికి నివేదికలు'

ఇచ్ఛాపురంలో మీడియాతో సి.ఎం. శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... "తుఫాను వల్ల జరిగిన నష్టం అంచనాలను త్వరగా ప్రభుత్వానికి పంపాల్సి ఉంది. ఈ నివేదికలు తయారు చేసేందుకు 30 బృందాలను నియమిస్తున్నాం. వాటిల్లిన నష్టంపై ఆర్థిక సహాయం కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపాలి. అందువల్ల బాధితులూ, అధికారులూ ఇందుకు సహకరించాలి" అని సి.ఎం. సూచించారు.

"ఈ తుఫాను తాకిడికి గురైన రైతులు కోలుకొనేందుకు ఆరేడేళ్ల సమయం పడుతుంది. బాధితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించ లేకపోయినా భవిష్యత్తుపై భరోసా ఇస్తున్నాం. ముఖ్యంగా ఫైలిన్ తుఫాను వల్ల ప్రాణ నష్టం జరగకుండా చేయగలిగాం. ప్రతీ ఆరుగంటలకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తూ, పరిస్థితిని అంచనా వేస్తూ సహాయక చర్యలు చేపట్టాం. పెను తుఫాను దృష్ట్యా ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకుని ఆందోళన చేస్తున్న ఉద్యోగులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సుమారు లక్షా 35 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించగలిగాం. కలెక్టర్, ఎస్పీలతో పాటు అధికారులు, ఇతర ఉద్యోగులు కలిసి కష్టపడి ప్రజలను ఇబ్బందులు పడకుండా చేశారు" అని సి.ఎం. ప్రశంసించారు.

కేంద్రమంత్రి శ్రీమతి కిల్లి కృపారాణి మాట్లాడుతూ, "తుఫాను వల్ల కలిగిన నష్టాన్ని ప్రధానికీ, యు.పి.ఎ.ఛైర్‌పర్సన్‌కీ వివరించాను. కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుంది. అలాగే కొబ్బరి అభివృద్ధి బోర్డు నుంచి సహాయం అందేలా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రితో పాటు ఈ పర్యటనలో రాష్ట్ర మంత్రులు శ్రీ గంట శ్రీనివాసరావు, శ్రీ కొండ్రు మురళి, జిల్లా కలెక్టర్ శ్రీ సౌరభ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- రాజఫణి. వడ్లమూడి



మూగ జీవాల పరిరక్షణ మనందరి బాధ్యత !

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కు స్వర్ణోత్సవాలు అక్టోబర్ 6, 7 తేదీల్లో కన్నుల పండుగగా జరిగాయి. ఈ ఉత్సవాల ఆరంభంనాడు ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జూపార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన నెహ్రూ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ (ఎస్.బి.హెచ్.) 15 పులులను దత్తత తీసుకోగా... ఆ బ్యాంకు అధికారులు రూ. 15 లక్షల చెక్కును సి.ఎం.కి అందజేశారు. అంతేకాక, జూపార్కు స్వర్ణోత్సవాల పోస్టల్ కవర్,



యాభయ్యేళ్ల పోస్టర్‌తో పాటు 59 వన్యప్రాణుల ఫొటోలతో కూడిన ప్రత్యేక సంచికను ముఖ్యమంత్రి విడుదల చేశారు. జూ ఉత్తమ సిబ్బందిగా ఎంపికయిన వారికి, పోటీల్లో విజేతలైన విద్యార్థులకు సి.ఎం. బహుమతులు ప్రదానం చేశారు.

అనంతరం ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... "మూగజీవాలు ప్రకృతి సౌందర్యానికి ప్రతీకలు. నిజానికి మనకు ప్రకృతి అందాన్ని చూపిస్తూ ఆనందాన్నీ, ఆహ్లాదాన్నీ, మనోల్లాసాన్నీ పంచే మూగజీవులకు మనం ఏం ఇద్దాం అన్న ప్రశ్నకు ఎవరివద్దా సరైన జవాబు లేదు. పర్యావరణ సమతుల్యం కోసం మూగజీవాలను పరిరక్షించుకునేందుకు మనమందరం కృషి చేయాలి. వన్య ప్రాణుల సంరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది" అని హామీ ఇచ్చారు.

"అయిదు దశాబ్దాలుగా మన జూపార్కు నగర వాసులనే కాక, మన నగరానికి వచ్చే దేశ విదేశీ పర్యాటకులను కూడా విశేషంగా ఆకట్టుకొంటోంది. జూపార్కు దినదినాభివృద్ధి చెందుతోంది. వన్యప్రాణులు, వృక్షాలు, అడవులపై విద్యార్థులకు, పిల్లలకు అవగాహన కల్పించక పోతే భవిష్యత్తరాలు ప్రకృతి సౌందార్యాన్ని తిలకించలేవు. ఇప్పటికే ఎంతో విలువైన అటవీ సంపదనూ, వన్య ప్రాణులనూ కోల్పోయాం. మరికొన్ని అరుదైన జంతువులు అంతరించిపోయే వన్యప్రాణుల జాబితాలో చేరాయి" అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

"ఫారెస్టు గార్డులపై అడవుల్లో స్మగ్లర్లు దాడులు చేసి హతమారుస్తుండడం శోచనీయం. దీన్ని దృష్టిలో పెట్టుకుని అడవుల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు ఆయుధాలు అందిస్తాం. జూలోని జంతువులను అక్కున చేర్చుకుని వాటి అవసరాలు సమకూర్చుతున్న జూలోని ఎన్జీవో సిబ్బందికి రూ. 5 వేలు చొప్పున ఇన్సెంటివ్‌గా ఇస్తాం" అనిముఖ్యమంత్రి ప్రకటించారు.

అటవీ శాఖ మంత్రి శ్రీ శత్రుచర్ల విజయ రామరావు, జూ క్యూరేటర్ శ్రీ శంకరన్, అదనపు, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు డైరెక్టర్ శ్రీ మల్లికార్జున రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రెండవ రోజు జరిగిన స్వర్ణోత్సవాల్లో భాగంగా జూలో నిర్మించిన రియా పక్షి ఎన్‌క్లోజర్‌ను అటవీ శాఖ మంత్రి శ్రీ శత్రుచర్ల విజయ రామారావు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ విజయ రామారావు మాట్లాడుతూ, "జూ పార్కును అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తాం. అమెరికా నుంచి మరిన్ని పక్షి జాతులను తెచ్చేందుకు కృషి చేస్తాం" అని చెప్పారు. సభలో అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

– ఆర్వీ.వి.

దీపావళి హాస్య కథల పోటీ - 2013

'ఆంధ్రప్రదేశ్' మాసపత్రికలో దీపావళి హాస్యకథల పోటీలు ప్రవేశపెట్టి దశాబ్దకాలం దాటింది. ఈ దశాబ్దకాలంలో మొట్టమొదటిసారిగా దాదాపు 400 కథలు ఈ 2013 దీపావళి పోటీకి రావటం విశేషం.

సంఖ్య పెరిగినప్పటికీ, నాణ్యత పెరగలేదన్నది న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన డాక్టర్ సి. భవానీదేవి, శ్రీ తెలిదేవర భానుమూర్తి, శ్రీ సుధామ ల ఏకాభిప్రాయం.

ఈ న్యాయనిర్ణేతల గురించి చెప్పాలంటే...

డా॥ సి. భవానీ దేవి : 'స్వాతంత్ర్యానంతర తెలుగు, హిందీ కవితలు' అంశంపై తులనాత్మక పరిశీలన చేసి పిహెచ్‌డి పొందిన డాక్టర్ భవానీ దేవి కవితా సంపుటాలు, కథాసంకలనాలు, బాల సాహిత్య సంపుటాలు, అనువాదాలూ, వ్యాస సంపుటాలు, హాస్య నాటకాలు, టెలివిజన్ సీరియల్స్, రూపకాలు రచించటం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పి.ఎస్. తెలుగు విశ్వవిద్యాలయం సహా అనేక సాహితీ, స్వచ్ఛంద సంస్థల పురస్కారాలను పొందారు.

శ్రీ టి. భానుమూర్తి : తెలంగాణ మాండలీకంలో అనులిన హాస్యాన్ని దట్టించిన కథలు రచించటంలో అసమాన ప్రతిభ గల రచయిత. అనేక మంది సాహితీ వేత్తల, సాహిత్యాభిమానుల ప్రశంసలందుకున్న జర్నలిస్టు శ్రీ తెలిదేవర భానుమూర్తి. వీరు 'భాను' అనే కలం పేరుతో కూడా పాఠకులకు చిరపరిచితులే. వీరు రచించిన కవితా సంపుటి 'ఊరోళ్ళు', వ్యంగ్య రచనలు 'పలుకుబడి (1), (2)', హాస్య కథల సంపుటాలు 'చల్నేదో బాల్‌కిషన్', 'అక్సిజన్ బార్' 'నెమలీక', 'గిల్లి-దండ' విస్తృత ప్రజాదరణ పొందాయి. అధికార భాషా సంఘం, పి.ఎస్ తెలుగు విశ్వవిద్యాలయం తదితర సాహితీ సంస్థలు వీరిని సత్కరించాయి.

శ్రీ సుధామ : ఆకాశవాణిలో మూడు దశాబ్దాల పాటు ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసిన శ్రీ సుధామ హైస్కూలు స్థాయి నుంచే కార్టూన్‌లు, హాస్యకథలు, చేతివ్రాత పత్రికలు నడిపిన అనుభవంతో, తరువాత కాలంలో పలు కవితా సంకలనాలు, 'పూతరేకులు' శీర్షికన జోక్స్ సంకలనాలు, హాస్య-వ్యంగ్య రచనలు చేసి, పి.ఎస్ తెలుగు విశ్వవిద్యాలయం వారి సాహిత్య పురస్కారాన్ని, పలు సాహితీ సంస్థల సత్కారాలను పొందారు. నేటికీ డా॥బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి (ఎంఏ) అకడమిక్ కౌన్సిలర్‌గా వుంటూనే పలు పత్రికలకు కాలమిస్ట్‌గా రచనలు సాగిస్తూ వున్నారు.

న్యాయనిర్ణేతల సిఫార్సు మేరకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులనే కాక, 33 శాతం లేదా అంతకన్నా ఎక్కువ మార్కులు వచ్చిన కథలను సాధారణ బహుమతికి ఎంపిక చేయటం జరిగింది.

పోటీ జయప్రదమయ్యేందుకు సహకరించిన రచయితలందరికీ కృతజ్ఞతాభివందనాలు....

ప్రధాన సంపాదకులు

ఒక అభిప్రాయం

'దీపావళి హాస్యకథల పోటీ -2013' కి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించడం మాకు అనందం కలిగించింది.

మా ముగ్గురిలో ఏ ఒక్కరికీ మిగతా ఇద్దరు న్యాయనిర్ణేతలు ఎవరో కూడా చెప్పకుండా సంపాదకులు వీటిని నిర్వహించారు. ఎప్పటిలాగానే కథలకు కోడ్ నంబర్లు వేసి, రచయితలెవరో తెలియకుండా చేశారు.

సంపాదకులు ప్రయత్నమైతే బాగా చేశారు. కానీ కథలలో హాస్యం విషయంలో, కొత్త అంశాల విషయంలో నాణ్యతని రచయితలు అంతగా పెంచలేకపోయారు. కొత్త అంశాలు చాలా తక్కువగా వచ్చాయి.

దాదాపు 400 కథలు పోటీకి వచ్చాయి. పరిశీలనకు పనికి వచ్చేవే తీసుకొని, క్షుణ్ణంగా చదివి మార్కులు వేయడానికి కూడా ఎక్కువ వ్యవధి తీసుకోవాల్సి వచ్చింది. ఉన్నంతలో మంచి కథలను ఎంపికచేసే ప్రయత్నం చేశాం. అలా మా పరిశీలనలో వచ్చిన మార్కుల ప్రకారం కథలను ఎంపిక చేయడం జరిగింది.

కనీసం 33 శాతం, లేదా అంతకన్నా ఎక్కువ మార్కులు వచ్చిన కథలను సాధారణ బహుమతికి ఎంపిక చేయవలసిందిగా సిఫార్సు చేస్తున్నాం.

(సి. భవానీదేవి) (టి. భానుమూర్తి) (సుధామ)



'ఆంధ్రప్రదేశ్' మాసపత్రిక ప్రచురణకర్త అయిన సమాచార, పౌర సంబంధాల శాఖ కమీషనర్ శ్రీ ఎం. దాన కిశోర్‌కి న్యాయనిర్ణేతలు తమ తీర్పును అందజేస్తున్న దృశ్యం.

(ఎడమ నుంచి) శ్రీ సుధామ, శ్రీ టి. భానుమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ శ్రీ కె.ఎస్. శాస్త్రి, ప్రధాన సంపాదకులు శ్రీ జి. వల్లీశ్వర్, కమీషనర్-పబ్లిషర్ శ్రీ ఎం. దాన కిశోర్, డాక్టర్ సి. భవానీ దేవి.

'దీపావళి హాస్య కథల పోటీ-2013' ఫలితాలు

ప్రథమ బహుమతి (రూ. 15,000)

తినాసి సుబ్బారావు - రచన : శ్రీమతి నామని సుజనాదేవి

ద్వితీయ బహుమతి (రూ. 12,000)

మెట్రో - రచన : నునగొప్పుల చంద్రమోహన్

తృతీయ బహుమతి (రూ. 8,000)

పనిమనిషి ~~కావలెను~~ వద్దు - రచన : మొండెపు ప్రసాద్

సాధారణ బహుమతి (రూ. 1,000) కి ఎంపికైన కథలు

1) నో రిక్వెస్ట్ ప్లీజ్ - శ్రీమతి టి. రాఘవ
2) సంతానబల్లి - శ్రీమతి పంతుల శ్రీదేవి
3) బామ్మగారూ - సెక్యులరిజము - శ్రీ సి.హెచ్.వి. బృందావన రావు
4) మా ఇంట్లో ఆవకాయ - శ్రీ గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు
5) రామ్మూర్తి - ఆంగ్ల స్ఫూర్తి - శ్రీమతి ఎం.రవికృష్ణ కుమారి
6) ఖూనిరాగాలు - శ్రీ వియోగి
7) సరసానందం - శ్రీ యస్.యస్.ఆర్.కె. గురుప్రసాద్
8) బాల్డ్ అండ్ బ్యూటిఫుల్ - డాక్టర్ ఎమ్. సుగుణరావు
9) జామ్ జామ్ - ట్వంటీ ట్వంటీ - శ్రీ పినిశెట్టి శ్రీనివాసరావు
10) పెళ్ళి కుదిరింది...కానీ - శ్రీమతి ఎన్. యామినీ సౌజన్య
11) మరంతే - శ్రీమతి పి.వి. శేషారత్నం
12) ఫ్యూచర్ పెళ్ళి సందడి - శ్రీ పి.వి. రవికుమార్
13) దురదానంద స్వామి - శ్రీ ఎస్. నాగేందర్‌నాథ్ రావు
14) ట్విస్ట్ - శ్రీమతి సి. యమున
15) 2040లో ఒక గ్రామం - శ్రీ శరత్‌చంద్ర
16) అహా నా పెళ్ళంట - శ్రీ ఇందూరు అశోక్ కుమార్
17) ఆశ..దోసె...అప్పడం...వడ - శ్రీ ఇందూ రమణ





రాష్ట్ర విపత్తు నివారణ దళం ఏర్పాటు : సి.ఎం.

"ప్రభుత్వం ముందస్తు అంచనాలతో హెచ్చరికలు చేసి ఫైలిన్ తుఫాను విపత్తు నుంచి ప్రజలను ప్రాణాలతో బయట పడేలా చేసింది. ముందుగా అంచనా వేసిన స్థాయిలో ఆస్తి నష్టాలు కూడా జరగలేదు. ఇది సమష్టి కృషి.. ఆపత్కాలంలో సహాయపడిన వారందరికీ నా కృతజ్ఞతలు. అన్నీ ఆలోచించి జాతీయ విపత్తు నివారణా దళం (ఎన్.డి.ఆర్.ఎఫ్) తరహాలో రాష్ట్ర స్థాయిలోనూ రాష్ట్ర విపత్తు నివారణా దళం (ఎస్.డి.ఆర్.ఎఫ్) ఏర్పాటు చేయాలని నిర్ణయించాం" అని ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు.

ఫైలిన్ తుఫాను వల్ల కలిగిన నష్టం, సహాయక చర్యల అమలుపై సి.ఎం. క్యాంపు కార్యాలయంలో అక్టోబర్ 13వ తేదీన ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

"ప్రారంభంలో వెయ్యి మందితో ఎస్.డి.ఆర్.ఎఫ్ దళాన్ని ఏర్పాటు చేసేందుకు విధి విధానాలు రూపొందించాలి. గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో ఉన్న ఎన్.డి.ఆర్.ఎఫ్ కోచ్‌లు ఎస్.డి.ఆర్.ఎఫ్ సభ్యులకు శిక్షణ ఇవ్వాలి" అని డి.జి.పి., అగ్నిమాపక, అత్యవసర సేవల డిజీలను సి.ఎం. ఆదేశించారు.

"తుఫాను ప్రభావిత కోస్తా జిల్లాల్లోని 294 గ్రామాల నుంచి లక్షా 29 వేల 100 మందిని ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాం. మొత్తం 115 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం. బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగించాలి. భారీ వర్షం, పెనుగాలుల వల్ల దెబ్బతిన్న ఉద్యాన, వ్యవసాయ పంటలపై త్వరగా ఎన్యూమరేషన్ పూర్తి చేయాలి. ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులకు జరిగిన నష్టం, ఇళ్లు కూలిపోవడం వంటి అంశాలపై నష్టం అంచనాల ప్రక్రియ త్వరగా ముగించాలి" అని సి.ఎం. సూచించారు.

"ఉపాధి కోల్పోయిన ప్రతీ మత్స్యకార కుటుంబానికీ పదేసి కిలోలు ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలి. వాతావరణం మామూలు స్థితికి వచ్చి వరద నీరు తగ్గే దాకా పునరావాస శిబిరాల్లో ఉన్న వారు తమ ఇళ్లకు వెళ్లేవరకూ ప్రత్యేక బృందాలు అన్ని రకాలుగా సహాయం అందించాలి. ఇళ్లు కోల్పోయిన వారికి 'ఇందిరమ్మ పథకం' కింద పక్కా ఇళ్లు నిర్మించాలి" అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ బొత్స సత్యనారాయణ, శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీ పి. సుదర్శన్ రెడ్డి, శ్రీ మహీధర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కె. మహంతి, విపత్తు నివారణ శాఖ కమిషనర్ శ్రీ టి.రాధ తదితర్లు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

వ్యవసాయ సదస్సు ఏర్పాట్లపై సమీక్ష

నవంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి సచివాలయంలో అక్టోబర్ 28న ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "దేశ విదేశాల నుంచి సుమారు 350 మంది ప్రతినిధులు హాజరు కానున్న ఈ సదస్సులో ఎవరికీ ఎలాంటి సమస్యలూ ఎదురవకుండా ఏర్పాట్లు చేయాలి. పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఇందుకు జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్లు తగిన సదుపాయాలు కల్పించాలి" అని ఆదేశించారు.



సి.ఎం సమీక్షలు

"పంటలు పండించి అధిక దిగుబడి సాధనకు కావాల్సిన మెళకువలను రైతులు తెలుసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలి. సదస్సుకు వచ్చే 22 జిల్లాలకు చెందిన 5 వేల మంది ఆదర్శ రైతులకు, రైతు సంఘాల ప్రతినిధులకు ఉచితంగా వసతి, భోజనం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ఆదర్శ రైతులు, ప్రతినిధులు చెల్లించాల్సిన ఫీజును ప్రభుత్వమే భరిస్తుంది. ప్రతినిధులకు భద్రత రక్షణ కల్పిస్తూ ట్రాఫిక్ తదితర అంశాల్లో కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, పర్యాటక శాఖ మంత్రి శ్రీ వట్టి వసంతకుమార్, సహకార శాఖ మంత్రి శ్రీ కాసు వెంకటకృష్ణారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కె.మహంతి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



రాష్ట్రంలో శాంతి భద్రతలపై సమీక్ష

"రాష్ట్రంలో కొన్ని చోట్ల జరుగుతున్న ఆందోళనలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఎవరూ రెచ్చగొట్టే విధంగా వ్యవహరించవద్దు. సంయమనంతో పని చేస్తూ పరిస్థితిని అదుపు చేయాలి. ముఖ్యంగా నేతల ఇళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి. ప్రజాందోళనల్లో ఎలాంటి హింసా జరగకుండా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి డి.జి.పి. ని ఆదేశించారు.

శాంతి భద్రతల పరిస్థితిపై హైదరాబాద్‌లో అక్టోబర్ 4వ తేదీన జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి పైవిధంగా సూచించారు.

రాష్ట్ర డి.జి.పి. శ్రీ బి.ప్రసాదరావు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ డి.పి. దాస్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

*

ముళ్ళబాటలోనూ ముందడుగులే వేశాం

'మీ సేవ' ద్వారా ఆస్తుల మీద లావాదేవీలు తెలిపే ధ్రువపత్రాలు (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు) అప్పటికప్పుడే లభిస్తున్నాయి. ఇలాంటి సర్వీసులు వంద దాకా అందుతున్నాయి...

మున్సిపాలిటీల్లో 'సిటిజన్స్ ఛార్టర్' కింద 23 సేవలు నిర్దిష్ట కాల వ్యవధిలో అందుతున్నాయి. అలా అందని సందర్భాల్లో సంబంధిత ఉద్యోగుల నుండి అపరాధ రుసుం వసూలు చేసి ఇస్తున్నారు...

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద సకాలంలో కూలీలకు వేతనాలు చెల్లించకపోతే, అందుకు బాధ్యులైన సిబ్బంది నుంచి పరిహారం వసూలు చేసి ఇచ్చే ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయి...

ఉపాధిహామీ పథకం వంటి పథకాల్లో ఎక్కడన్నా అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగితే సామాజిక తనిఖీ నివేదిక ఆధారంగా శిక్ష విధించేందుకు సంచార న్యాయస్థానాలు ఏర్పాటయ్యాయి...

అతి నిరుపేదకి కిలో రూపాయకే బియ్యం దొరుకుతున్నాయి.. 'అమ్మహస్తం' క్రింద తొమ్మిది రకాల నిత్యావసర వస్తువుల ప్యాకేజి రూ. 185 లకే లభిస్తోంది...

–ఇవన్నీ మనం మన రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ వినివుండని పరిణామాలు. కనీసం ఊహించి కూడా వుండం.

కాని ఇవన్నీ సాధ్యం చేసిన నాయకత్వం శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డిది.

* * *

2010 నవంబర్ 25న శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్రంలో పరిస్థితి సజావుగా లేదు. ఓ ప్రక్క ప్రత్యేక తెలంగాణా ఉద్యమ సెగలు, మరో ప్రక్క రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు...!

ఆ తరుణంలో ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యత స్వీకరించి ఒక ప్రకటన చేశారు:

"...పారదర్శకత, జవాబుదారీతనం, విధానపరమైన లోపాల ప్రక్షాళన – అనే మూడు అంశాలను పాలనలో నిర్ద్వంద్వంగా అమల్లోకి తీసుకువస్తాం. తద్వారా ప్రజలు ఆశించే సుపరిపాలన సాధిస్తామని నాకు నమ్మకముంది.."

* * *

ఉపాధిహామీ పథకంలో ఇవ్వాళ అమల్లోకి వచ్చిన



పారదర్శక విధానం గానీ, పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో ప్రవేశపెట్టబడిన క్యాలెండర్ ప్రకటించటం, నిర్దిష్ట కాలవ్యవధిలో ఫలితాలు ప్రకటించటం వంటి విధానంగానీ శ్రీ కిరణ్ పాలనలో పారదర్శకతకి అద్దంపడుతున్నాయి.

'రచ్చబండ', 'ఇందిరమ్మ బాట' వంటి కార్యక్రమాల క్రింద జిల్లాల్లో – పల్లె ప్రాంతాల్లో పర్యటించటం, క్షేత్రస్థాయిలో వాస్తవాలను ముఖాముఖీ ప్రజల నుంచి తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయటం– పారదర్శక పాలనకు యంత్రాంగం తలఒగ్గి పనిచేయక తప్పని పరిస్థితిని కల్పించాయి.

సిటిజన్స్ ఛార్టర్‌లు, సంచార న్యాయస్థానాలు సిబ్బందిలో జవాబుదారీతనాన్ని పెంచుతున్నాయి.

ఇదే సమయంలో ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన రైతుల సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పావలా వడ్డీకే పంటరుణాలు కల్పించటం, సకాలంలో పంటరుణాలు తీర్చేసే వారికి వడ్డీలేని రుణాలను వర్తింపచేయటం, 50 శాతం సబ్సిడీ మీద సేద్యంలో యాంత్రీకరణ ప్రవేశపెట్టేలా ప్రోత్సహించటం, దుర్భిక్ష బాధిత లేదా వరద బాధిత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలను గణనీయంగా పెంచడం, మార్కెట్ ఆలంబననిధిని ప్రవేశ పెట్టడం వంటి చర్యల ద్వారా వ్యవసాయరంగ చరిత్రలో కొత్త పుటల్ని తెరిచింది శ్రీ కిరణ్ ప్రభుత్వం.

గ్రామీణాభివృద్ధి గ్రాఫ్‌ని మరింత పైపైకి తీసుకు వెళ్ళేలా రూ.1600 కోట్లతో అమలు చేస్తున్న 'మిల్క్‌మిషన్', సబ్సిడీ మీద పాడిపశువుల్ని పంపిణీ చేసే 'పశుక్రాంతి' పథకం తీసుకు వచ్చారు. పాల సేకరణ, శీతలీకరణ కేంద్రాల పెంపు గ్రామాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడం పత్రికల్లో చదువుతున్నాం.

మూడేళ్ళ పాలన - విశ్లేషణ

మహిళల అభివృద్ధి విషయంలో శ్రీ కిరణ్ పాలన కొత్త అధ్యాయాన్ని సృష్టించటం చూస్తున్నాం. అయిదు లక్షల రూపాయల దాకా 'వడ్డీ లేని రుణాలు' కల్పించారు. 'స్త్రీ శక్తి' సమీకృతంగా పనిచేసేలా 1645 స్త్రీ శక్తి భవనాల నిర్మాణం చేయిస్తున్నారు. స్వయం సహాయక బృందాల అవసరాల కోసం 'స్త్రీ నిధి' బ్యాంక్ ఏర్పాటు చేశారు. పైగా, స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం మహిళాభ్యుదయం బాటలో ఒక అసాధారణమైన మలుపు. ఇది ఎలాంటి సత్ఫలితం ఇచ్చిందో పంచాయతీ ఎన్నికలు చూపించాయి.

యువతకి అతి ప్రాధాన్యమిచ్చే బాధ్యతని కూడా తలకెత్తుకున్నారు శ్రీ కిరణ్. 'రాజీవ్ యువకిరణాలు' ద్వారా 15 లక్షల మంది యువతకి రూ.780 కోట్ల వ్యయంతో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటికే రెండున్నర లక్షల మందికి పైగా ఉద్యోగాలు కల్పించేందుకు దోహద పడిన ఇలాంటి పథకం మన రాష్ట్రంలో అమలు జరగడం ఇదే మొదటి సారి.

విద్యార్థులకు ఉన్నత విద్యకు దోహదపడేలా



కొమురంభీం వర్ధంతి

అడవి తల్లిని నమ్ముకొని జీవించే గిరిజనుల హక్కుల కోసం 'జల్, జమీన్, జంగిల్' నినాదంతో నిజాం సర్కారుతో పోరాడి అసువులు బాసిన గోండు గిరిజన వీరుడు కొమురంభీం 73వ వర్ధంతిని అక్టోబర్ 18 న ఆదిలాబాదు జిల్లా కెరమెరి మండలం జోడెఘాట్ గ్రామంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది.

గిరిజనుల హక్కుల కోసం కొమురంభీం చేసిన పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి ఆ వీరుణ్ణి స్మరించుకొనేందుకు ఈ సంవత్సరం ఆయన వర్ధంతి రోజును పర్యాటక శాఖ సహకారులతో కలిసి ఘనంగా నిర్వహించింది.

కొమురంభీంతో పాటు అనాడు పోరాటంలో అసువులు బాసిన మరో 14 మంది గిరిజన అమరుల పేరుతో ఒక స్మారకస్థూపాన్ని కూడా జోడేఘాట్ గ్రామంలో ఆవిష్కరించారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజల సౌకర్యార్థం జిల్లా నలుమూల నుండి ఆర్.టి.సి. బస్సులను ప్రత్యేకంగా జోడెఘాట్ వరకు నడిపారు. ఉచిత భోజనవసతి కల్పించడంతో పాటుగా వైద్య సౌకర్యం ఏర్పాటు చేశారు.

వివిధ గిరిజన సంస్కృతులు ప్రతిబింబించేలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని గిరిజన కళాకారులతోనే కాకుండా మహారాష్ట్ర నుండి కూడా గిరిజన కళాకారులను రప్పించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

17వ తేది రాత్రి గిరిజన సంప్రదాయం ప్రకారం భీం వారసులు, ఆయన మనవడు కొమురం సోనేరావు ఆధ్వర్యంలో సాంప్రదాయక అల్వాల్ పూజ నిర్వహించడంతో ప్రారంభమైన ఈ వేడుక 18వ తేదీ సాయంత్రం వరకు కొనసాగింది.

ఈ సందర్భంగా కొమురంభీం వర్ధంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ కార్యక్రమంలో అన్నిప్రాంతాలకు చెందిన వివిధ గిరిజన సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లాల్లో నలుమూలల నుండి గిరిజనులు పెద్ద సంఖ్యలో రావడంతో అక్కడే అధికార యంత్రాంగం వారికి ఒక ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేసి వారి అర్జీలను స్వీకరించారు. జోడేఘాట్ వరకు రాలేనివారికోసం కెరమెరి మండల కేంద్రానికి దగ్గరలో గల హట్టి బేస్ క్యాంప్‌లో కార్యక్రమం నిర్వహించారు.

హట్టి బేస్ క్యాంప్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు బాబు. ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి (ఉట్నూరు) జనార్ధన్ నివాస్, స్థానిక ఎం.పి. రమేష్‌రాథోడ్, ఎం.ఎల్.ఎలు, ప్రజాప్రతినిధులు కొమురంభీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి గిరిజనుల కోసం కొమురంభీం చేసిన సేవలను స్మరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక లోగోను కూడా జిల్లా అధికార యంత్రాంగం ఆవిష్కరించడం జరిగింది. పోరాట వీరుని వర్ధంతి సందర్భంగా ఆయా ప్రాంతాలలోని గిరిజన విద్యాలయాలకు సెలవు ప్రకటించడంతో గిరిజన విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

– వి. రవికుమార్, ఆదిలాబాద్

26 లక్షల మందికి ఫీజులు రీఇంబర్స్‌మెంట్ కూడా అమలు జరుగుతోంది.

ప్రభుత్వం చేసే అన్ని రకాల చెల్లింపుల్ని 'గ్రీన్‌ఛానల్' క్రింద నేరుగా ఆయా లబ్ధిదారుల అక్కౌంట్‌లోకే ఆన్‌లైన్‌లో జమచేసే విధానం అమల్లోకి వచ్చింది.

ఎస్.సి, ఎస్.టిల సంక్షేమం దిశగా సబ్‌ప్లాన్‌కి చట్టబద్ధత కల్పించగలిగిన ముఖ్యమంత్రిగా శ్రీ కిరణ్ చొరవని ఆయా వర్గాలు తరతరాలకీ గుర్తుంచుకుంటాయి. పది లక్షల ఎకరాలు ఎస్.సి. ఎస్.టి. భూముల అభివృద్ధి కోసం 'ఇందిర జల ప్రభ' ని అమలు చేయటంతో ఆయా వర్గాల బీడు భూముల్ని సస్యశ్యామలంగా మార్చటం వాళ్ళకి ఒక కలలా అనిపిస్తుంది. కానీ ఆ కలని వాస్తవం చేసిందీ ప్రభుత్వం.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆహారభద్రతని అంతకన్నా ముందే రాష్ట్రంలో అమలు చేసింది శ్రీ కిరణ్ ప్రభుత్వం. రూపాయకే కిలో బియ్యం, రూ. 185 లకే నిత్యావసరాల పంపిణీ, ఎస్.సి. ఎస్.టిలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, 'రాజీవ్ ఆరోగ్య శ్రీ' క్రింద చికిత్సల శ్రేణి పెంపు, గర్భిణీల కోసం 'అమ్మకొంగు, జననీ శిశు సురక్ష', గర్భిణీలు, పాలిచ్చే తల్లుల కోసం 'ఇందిరమ్మ అమృత హస్తం' అమలు చేయటం వంటి చర్యలు బలహీన వర్గాల సంక్షేమం పట్ల శ్రీ కిరణ్ ప్రభుత్వానికి గల నిబద్ధతకి దర్పణం పడతాయి.

అవ్వాళ ప్రతిభ కలిగిన ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు ప్రభుత్వ సాయంతో విదేశాల్లో ఉన్నత విద్యను సైతం అభ్యసించ గలుగుతున్నారంటే ముఖ్యమంత్రిగా శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి లోని మానవీయ కోణాన్ని అర్థం చేసుకోవచ్చు.

ఉపకార వేతనాల 'రాజీవ్ విద్యాదీవెన' గానీ, మెస్ ఛార్జీల పెంపు గానీ, ఉపాధిహామీ పథకంలో పని దినాలు పెంపు గానీ, మైనార్టీల సంక్షేమం కోసం బడ్జెట్‌ని రూ. 489 కోట్లకు పెంచి, ప్రత్యేక కమిషనరేట్‌ని ఏర్పాటు చేయటంగాని.... అలాంటి డజన్ల కొద్దీ చర్యలు సంక్షేమం, విద్య, వైద్య రంగాల్లో శ్రీ కిరణ్ ప్రభుత్వ అంకితభావాన్ని, ఆరాటాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

ఆడ పిల్లల విలువ తెలిసిన నాయకుడిగా ఆయన ప్రవేశపెట్టిన 'బంగారు తల్లి' పథకం తెలుగు నాట ఆడశిశువుల పాలిట కల్పతరువుగా రూపొందింది.

...అన్ని రకాల పథకాలు, కార్యక్రమాలను కేవలం 35 మాసాల వ్యవధిలో రూపొందించి, అమలు చేయడం సులభమా? ఎన్నో అవరోధాలు! మరెన్నో ఆటంకాలు! ఉద్యమాలు ! సాంకేతిక సమస్యలు . . .ఇంతటి ముళ్ళబాటలో సైతం ఈ ప్రభుత్వం మల్లెలు పూయించింది.

గెలుపు, ఓటముల్ని సమానంగా తీసుకోగలిగిన క్రికెట్ ఆటగాడు కనుకనే శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి ఎన్ని విమర్శలు, నిందలు ఎదురైనా తాను విశ్వసించిన 'సుపరిపాలన' అందించి తీరాలన్న లక్ష్యంతో అన్ని పథకాల్ని, కార్యక్రమాల్ని అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

– జీవి

[illegible] 2013లో ద్వితీయ బహుమతి పొందిన కథ

"రా...!"

[illegible]

మెట్రో

— [illegible]



[illegible]

ఫోనివ్వండి!"

"అను నీతో మాట్లాడే పొజిషన్లో లేదు!"

"రాజూ!" అ పక్క నుంచి అరిచింది అనుష్క

"అంకుల్! అనుకి ఏమైంది?"

"ఇప్పటిదాకా ఏం కాలా! కాకపోతే ఇంకో గంటలో పెళ్ళి కాబోతోంది."

"పెళ్ళా...?!" నమ్మలేనట్టుగా అరిచాడు రాజు.

"అవును పెళ్ళే! ఎంతైనా లవర్‌వి కదా! స్పీకర్ ఫోన్ ఆన్ చేస్తా. బెస్టాఫ్‌లక్ చెప్పు" స్పీకర్ ఆన్ చేశాడు నరసింహారావు.

"రాజూ! నన్ను బలవంతంగా ఇంకెవడికో కట్టబెడుతున్నాడు మా నాన్న. వెంటనే నువ్వొచ్చి నన్ను తీసుకెళ్ళు!"

ఆ మాట విన్న నరసింహ కూతురితో అన్నాడు "ఆ ఆ! తీస్కెళ్తాడు. ఇదేం సినిమా అనుకున్నావా? పెళ్ళికొడుక్కి మీ ఇద్దరి విషయం చెప్పాను. నీ హీరో ఇక్కడికొస్తే నా అల్లుడు ఇరగదీస్తాడు" అన్నాడు.

"నా రాజు చూడడానికి నాజూగ్గా కనబడతాడు గాని, కొడితే దెబ్బకి దిమ్మతిరిగి బొమ్మ కనబడుద్ది ఎవడికైనా" ఆవేశంగా అంది అనుష్క

ఈ సంభాషణ అంతా వింటున్న రాజు, "అనూ! పోకిరీ డైలాగులకు ఇది టైం కాదు. నువ్వూరుకో... అంకుల్! నెలరోజుల క్రితం మీరేగా మా ఇద్దరికీ పెళ్ళి చేస్తానన్నారు. ఇపుడిలా చేయడం న్యాయమా? చెప్పండి!'

"అపుడీ సంబంధం రాలేదు కాబట్టి అలా అన్నాను. ఇప్పుడు నా ఇష్టం."

"అంకుల్! ఎంతైనా అనూ మీ కూతురు. ప్లీజ్! ఒక్కసారి ఆలోచించండి" బ్రతిమలాడాడు రాజు.

"సరేనయ్యా! క్లైమాక్స్‌కు ముందు ఛేజింగ్ సీన్ ఉండకపోతే బాగోదు కాబట్టి నీకొక్క ఛాన్సిస్తున్నాను. ఇంకో గంటలో సంఘీ టెంపుల్లో పెళ్ళి. నేను అనూని తీసుకుని ఎల్.బి.నగర్‌లో మా ఇంటి నుండి గుడికి వెళ్ళేలోపు నువ్వొచ్చి మమ్మల్ని ఆపితే అనుష్క నీది. ఓకేనా!" ఛాలెంజ్ చేశాడు నరసింహారావు.

"అంకుల్! అది అయ్యేపనేనా?!" నీరసంగా అన్నాడు రాజు.

"రాజూ! నాకోసం సప్తసముద్రాలు దాటుకుని వస్తానన్నావు. ఆఫ్ట్రాల్ 30 కిలోమీటర్లు. అదీ ఒక గంటలో... బైక్ మీద రాలేవా?" నిష్ఠూరంగా అంది అనుష్క

"నీకు తెలీదు అనూ! సరదాగా ఒక చిన్న పరీక్ష పెట్టి పెళ్ళి రద్దు చేసుకునేంత అమాయకుడేం కాదు మీ నాన్న. పక్కా విలన్ బుర్రతో చేసిన ఛాలెంజ్ ఇది."

తండ్రి ముఖంలోకి చూసినా ''నాకలా అనిపించడం లేదు" అన్నది అనుష్క

"నీకూ నాకూ మధ్య ఉన్నది ఏడు సముద్రాలైతే సింగిల్ లెగ్‌తో ఈదుకుంటూ నిమిషానికో సముద్రం దాటేసేవాడిని. కానీ మన మధ్య ఉన్నవి కూకట్‌పల్లి, అమీర్‌పేట, ఖైరతాబాద్, లకడీకాపూల్, కోఠి, మలక్‌పేట, దిల్‌షుక్‌నగర్.... అబ్బబ్బ! ఒక్కో జంక్షన్ దగ్గరే గంట టైం పడుతుంది. అందులో ఇపుడు ఉదయం తొమ్మిదిన్నర. పీక్ అవర్!"

"పోనీ, పరిగెత్తుకుంటూ రా!" ఏదో ఒకటి చేసి చావు అన్న లెవెల్లో చెప్పింది అనుష్క

''ఇంత ట్రాఫిక్‌లో... ఈ పొల్యూషన్ మధ్య.... రన్నింగా!?... ఆ తర్వాత ఎందుకైనా పనికొస్తానా?..... అంకుల్! ఇంకోమాట చెప్పండి!"

"అబ్బే! ఛాలెంజ్ అనేది వీక్‌గా ఉంటే హీరోయిజంలో దమ్ముండదు. నీకు అను కావాలంటే టైమ్ వేస్ట్ చెయ్యకుండా బయలుదేరు!" ఫోన్ కట్ చేశాడు నరసింహారావు.

వెంటనే బయటికి పరుగెత్తి, బైక్ మీద మియాపూర్ నుంచి బయలుదేరాడు రాజు.

*****

అయిదు సంవత్సరాల తర్వాత... 2018లో....

అమీర్‌పేట మెట్రో రైల్‌స్టేషన్‌లో మెట్రో రైల్ వేగంగా వచ్చి ఆగింది. రైలెక్కబోయిన రాజు, ప్లాట్‌ఫారమ్ పైనే నిలబడిపోయాడు.

ట్రైన్‌లోంచి ఒక చిన్నబాబుతో ప్లాట్‌ఫారమ్ పైకి దిగిన అనుష్క కూడా రాజును చూసింది.

ఒకపక్క ఆఫీసుకు టైమవుతున్నా, ప్రతి అయిదు నిమిషాలకు ఒక మెట్రోట్రైన్ ఉంటుంది. కాబట్టి, ఈ ట్రైన్‌ని వదులుకున్నాడు రాజు.

"బాగున్నావా అనూ!" అనుష్కకు ఎదురెళ్ళి అడిగాడు రాజు.

'బాగుండక ఏమౌతాను?' అన్నట్టు అతని వంక చూసి "హు! ఆ రోజు వచ్చి పెళ్ళి ఆపాల్సిన వాడివి ఈ రోజు కలిశావా!" అంది అనుష్క

"ఏం చెయ్యను అనూ! ఆ ట్రాఫిక్‌లో మీ ఇంటికి వచ్చే సరికి నీ పెళ్ళయిపోయి మీ రిద్దరూ హనీమూన్‌కి వెళ్ళిపోయారని చెప్పాడు మీ నాన్న! ఆ రోజే గనక ఈ మెట్రో ట్రెయిన్ ఉండి ఉంటే 45 నిమిషాల్లోనే నిన్ను చేరుకుని, నిన్ను నా దాన్ని చేసుకుని ఉండేవాడిని"

ఈలోపు మరో మెట్రో ట్రైన్ వచ్చింది.

"నీ ట్రైన్ వచ్చింది. అపుడెలాగూ సరైన టైమ్‌కు రాలేకపోయావు. ఇప్పుడన్నా ఆఫీస్‌కు రైట్‌టైమ్‌కు వెళ్ళు" టాపిక్ పెంచకుండా ముందుకు వెళ్ళిపోయింది అనుష్క

☆

దివ్య దీపికలు

వెలిగించుము వెలిగించుము
వేనవేల దీపాలను
తొలగించుము తొలగించుము
కలుషితమౌ తిమిరాలను
చిమ్మ చీకటి కరగులాగున
కమ్మనికాంతులు కురియులాగున
సమ్మదముతో వెలిగించుమా
చక్కనగు దీపం



మానవత్వం పరిమళించగ
దానవత్వం తలను దించగ
మానుగా వెలిగించుమా
మంచిదగు దీపం
స్నేహగంధపు గుబాళింపులు
నేలయంతా పరచుకొనగా
మోదముతో వెలిగించుమా
మోహనమ్మగు దీపం
అజ్ఞానమను అంధకారము
అలమటించీ అరి పోవగ
అందముగ వెలిగించుమా
అక్షరమ్మను దీపం
దీపకాంతులు తేజరిల్లి
దిశ దిశకు వ్యాప్తి చెందగ
అవనిలో ఉదయించుగావుత
నవ్యభవ్య శుభోదయం

– కె.ఎస్. ఆచార్యులు



తెలుగు యువకవుల సాహితీ సౌరభం

యువత అంటే నమత
నవత
భవిత

అందుకే అమెరికాలో హ్యూస్టన్ నగరంలో వుండే తెలుగు ప్రముఖులు డా॥ వంగూరి చిట్టెన్ రాజు 'వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' సంస్థ స్థాపించి హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభలో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు మొట్టమొదటి యువజాతీయ సాహితీ సమ్మేళనం నిర్వహించారు. ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు యువతీ యువకులు అద్భుతాన్ని తమకు గల మక్కువను చాటి చెప్పారు. ఉత్సాహప్రోత్సాహాలుంటే యువశక్తి బహిర్గతమవుతుందని ఈ సాహితీ సత్సభం చాటి చెప్పింది.

ఏ సాహిత్య సభకైనా చూడండి-యాభై పైబడిన వారే కనిపిస్తారు గదా! మనం యువతీ యువకులకి ప్రాధాన్యమిస్తున్నామా? ఇప్పటివారికి "యువతకి భాషా సాహిత్యంపై ఆసక్తి లేదండీ" అనో, "వాళ్ళకి టెక్నాలజీ పిచ్చి, డబ్బు పిచ్చి తప్ప ఏమీ పట్టదండీ" అనో అనటం పరిపాటి.

అయితే ఈ యువజాతీయ సాహితీ సమ్మేళనం అవన్నీ నిజం కావని నిరూపించింది. వాళ్ళ భావాలేమిటన్నది మనం పట్టించుకున్నామా? వాళ్ళకి వేదిక మీద అవకాశం కల్పించామా? వాళ్ళని మన సాహిత్యం వైపు ఆకర్షించేలామా?... అన్న ప్రశ్నలు వేసుకొని సమాధానం అడిగిన ఉన్న శ్రీ వంగూరి చిట్టెన్ రాజు ఈ సాహితీ సప్తాహాన్ని పూర్తిగా యువతీయువకులతోనే నిర్వహించారు.

35 సంవత్సరాలు దాటిన వారికి సంగీతంలో, కవి సమ్మేళనంలో, ఉపన్యాసాలలో, క్విజ్ పోటీలో అసలు స్థానం లేకుండా ఏడు రోజులు జరగటం నిజంగా విశేషాల విశేషమే!

23 జిల్లాల నుంచే కాకుండా బెంగళూరు, మధ్యప్రదేశ్ నుంచి యువతీ యువకులు పాల్గొన్నారు. దాదాపు 250 మంది ఈ సమ్మేళనంలో పాల్గొనగా, హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి శ్రీ గుంగెళ్ళ లక్ష్మీ నారాయణ ఒక్క ఆంగ్ల పదం రాకుండా చక్కటి తెలుగులో, చమత్కారంతో వ్యాఖ్యానించటం అందర్నీ ఆకట్టుకొంది. పెద్ద వాళ్ళకంటే మిన్నగా ఈ లక్ష్మీ నారాయణ వ్యాఖ్యానం ఉందంటే యువతలో మెరికల వంటి వారు ఉన్నారని - మనం వాళ్ళని గుర్తించాలని తెలుస్తుంది.

పద్య, గేయ వచన కవితా రూపాలలో సామాజిక తపనతో కొందరు, భావోద్వేగాలతో కొందరు స్వీయ కవితా పఠనం చేశారు.

'కథ చెప్పటం' అనే కార్యక్రమం వినూత్నంగా వుంది. తెలుగు భాషా సాహిత్యాలు, సంస్కృతి, పండుగలు, చలనచిత్రాల తీరు తెన్నులు, ప్రసార మాధ్యమాలు, కథ, నవల, అనువాదం, ప్రపంచీకరణ ప్రభావం, తెలుగు కావ్యాలలో స్త్రీత్వ చిత్రణ, తెలంగాణ ప్రాంతీయ కవిత్వం, అవధానాలలో సమకాలీనత వంటి అంశాలపై యువతీ యువకులు సమయపాలన పాటిస్తూ ప్రసంగించిన విధం నేటి కొంతమంది పెద్దలకు కనువిప్పుగా భావించాలి.

డా॥ వంగూరి చిట్టెన్ రాజు సంకల్పానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ - ముఖ్యంగా డా॥ రాళ్ళబండి కవితా ప్రసాద్, మంకీరామయాజి, డా॥ ద్వా.నా. శాస్త్రి, డా॥ తెన్నేటి సుధాదేవి, శ్రీమతి శైలజారాణి, సింధుర నరసింహాచార్య, పొత్తూరి వెంకటరమణ సహకరించారు. సంగీత శిక్షణాలయాలు తమ విద్యార్థుల చేత విజయవంతం చేశారు. యువతను ప్రోత్సహిస్తే వారు 'రాబోవు యుగధాతలు' అవుతారని ఈ సభలు నిరూపించాయి.

- ద్వారక



సాహితీ విన్యాసాలు- 14

పొత్తపు గుడి (గ్రంథాలయం)
మంచుకొండ (హిమాలయం)
నీడుకుత్తుక (గరళకంఠం)
కను వినుకలి వెలపు పుట్టువు (వాల్మీకి)
- ఇవి అచ్చ తెలుగు మాటలు !
"వాడు అచ్చ తెలుగులో మాట్లాడుతున్నాడ్రా",
"నీకు అచ్చ తెలుగులో చెప్పినా అర్థం కాదా ?" అనేవి వాడుకలో ఉన్నాయి.

అచ్చ తెలుగునే జాను తెనుగు అని, శుద్ధాంధ్రమని అన్నారు. ఇంతకీ ఏది అచ్చ తెలుగు అవుతుంది ? 'బాల వ్యాకరణం' అనే గ్రంథంలో చిన్నయ సూరి దీనికి సూత్రం చెప్పారు-

"సంస్కృత సమేతరంబయిన భాష అచ్చ అనంబడు" అని సంస్కృత సమములు కాని పదాలు అచ్చ తెలుగు పదాలు. తెలుగు భాషలో ఉన్న పదాలను తత్సమాలు, తద్భవాలు, దేశ్యాలు, అన్య దేశ్యాలు - అని విభజించారు.



పెదిమలు కదపకుండా చదివించే పద్యం

వీటిలో మొదటిది కాకుండా మిగతా మూడింటికి సంబంధించిన పదాలు అచ్చ తెలుగు పదాలవుతాయి. తత్సమాలు లేదా సంస్కృత సమాలు అంటే సంస్కృతం నుంచి పెద్ద మార్పులు లేకుండా తెలుగులోకి వచ్చినవి - లక్ష్మి, రాముడు, సముద్రము, విద్య మొదలైనవి. ఇవి అచ్చ తెలుగు పదాలు కావు.

తద్భవాలు అంటే సంస్కృత, ప్రాకృత భాషల నుంచి వచ్చినవి- పెద్ద మార్పులతో పుట్టినవి. దేశ్యాలు అంటే తెలుగు ప్రాంతంలో వాడుకలో గలవి. ఇవి అచ్చ తెలుగుకి సంబంధించినవి. అన్యదేశ్యాలు అంటే ఇతర దేశాల భాషల నుంచి వచ్చి చేరిన పదాలు (పుకారు, తాకట్టు, ఉద్యోగం, రోడ్డు, స్టైలు మొదలైనవి). విడాకుగా ఉండగా ప్రకృతి- వికృతులు చదువుకొన్నాం. ప్రకృతులు అచ్చ తెలుగు పదాలు కావు. వికృతులు, అచ్చ తెలుగు పదాలు. ఉదా : సిరి, సంతసం, బత్తి, పయనము, బచ్చి మొదలైనవి. దేశ్యాలు అంటే అమ్మ, నాన్న, బువ్వ, గోడ, కూడు, గూడు మొదలైనవి.

ఇటువంటి అచ్చ తెలుగుకి 12వ శతాబ్దంలో పాల్కురికి సోమన శ్రీకారం చుట్టారు. దీనిని జాను తెలుగుగా ప్రకటించారు. సామాన్యులకి కవిత్వాన్ని చేరువగా తీసుకెళ్ళారు. ఆ తర్వాత నన్నె చోడుడు, తిక్కన అచ్చ తెలుగుకి కొంత ప్రాధాన్యమిచ్చారు.

అన్నమయ్య అక్షరబద్ధ నాటిన సొమ్ములు, ఆల్, ఈడ్, మెత్తక, అచ్చట్లు వంటి అచ్చ తెలుగు పదాలు వాడారు. యక్షగానాలలో కూడా ఈ పదాలు గమనిస్తాం.

కానీ, 16వ శతాబ్దం నాటి పొన్నెగంటి తెలగన అనే కవి మొట్ట మొదటగా అచ్చ తెలుగులో 'యయాతి చరిత్ర' అనే కావ్యం రాశారు. ఇది గొప్ప విశేషం. పూర్తిగా కావ్యమంతా అచ్చ తెలుగులో రాయడం చాలా కష్టం. దీనికి మార్గం చేసిన తెలగనని మనం మర్చిపోరాదు. అతనంటారు - "అచ్చ తెలుగులో ఒక పద్యం రాస్తేనే 'ఓహో' అని ఒప్పుకోరారు - మరి నేను కావ్యమంతా అచ్చ తెలుగులో రాస్తే 'మెచ్చరోయమ్మలుండంటిరి', మేలన లో కొనియాడరో" అంటారు.

నిజమే గదా ! అయితే తెలగన కొత్త పదాలను సృష్టించడంలో అగ్రస్థానంలో ఉంటారు. మచ్చుకి - 'హిరణ్యగర్భుడు' అనడానికి 'కడుపు బంగారు చొక్కమైన చేసిన మేటి' అంటారు. అంటే బ్రహ్మ అని అర్థం.

సిరి రాయడేల్లా ! కదు నీ
పరి ఇనుమున నేటి దాల్ప ! పలుయది చూడా
[illegible]
[illegible]

అలాగా తెలగన ఇప్పుడు పై సొగసుతిన్న అదునలారికి యయాతి చరిత్రను అంకితమిచ్చి రాశారు. ఇదే మార్గంలో కూచిమంచి తిమ్మ కవి సరిలేని 'సీతా సుందరీపరిణయము', 'అచ్చ తెలుగు రామాయణం' రాశారు. ఈ అచ్చ తెలుగు రామాయణానికి ఒకేవ ఆచార్య బాగమ్మ వ్యాఖ్యానం రాశారు. శ్రీకృష్ణుడ్ని 'తెలి దమ్మికేలు తెగడు కన్నుల వాడు' (తెల్లని తామర రేకుల వంటి కళ్ళు గలవాడు) అంటారు.

అచ్చ తెలుగును దేవులపల్లి నరసింహ శాస్త్రి 'అచ్చాంధ్రం'గా పేర్కొంటూ కావ్యం రాశారు. సంస్కృత కావ్యాలను అచ్చ తెలుగులోకి అనువదించిన వారూ ఉన్నారు. ఆధునికంలో హరికథా పితామహులైన ఆదిభట్ల నారాయణ దాసుగారు అచ్చ తెలుగులో వేల్పుమంచ, వేల్పుమాట, బ్రొవకోరిల్ల వంటి కావ్యాలు రాశారు.

మారేపల్లి రామచంద్ర శాస్త్రి 'కవిగారు' గా విశాఖ ప్రాంతంలో ప్రసిద్ధులు. ఆయన అచ్చ తెలుగుకి నిఘంటువు రాశారు. గాని కొంత భాగం - అదీ లిఖితప్రతిలో ఉంది. 'డిక్షనరీ' అనకుండా 'మేల్ అనావ్వ' ఆయన అభిప్రాయం. గుడ్ మార్నింగ్, శుభోదయం అనకుండా 'మేలుపొద్దు' అనాలంటారు కవిగారు. అచ్చ తెలుగు భాషకి నాలుగైదు నిఘంటువులు వెలువడ్డాయి.

కొసమెరుపు :

ప - ఫ - బ -భ -మ అనే వాటిని 'ఓష్ఠ్యములు' అంటారు. ఓష్ఠం అంటే పెదవి. పెదవి సహాయం వల్ల పుట్టేవి కాబట్టి ఓష్ఠ్యాలు అనే పేరు వచ్చింది. ఉ, ఊలు కూడా పెదాల వల్లే పుడతాయి. ఇటువంటి అక్షరాలు లేకుండా అచ్చ తెలుగులో కావ్యాలు రాసిన వారున్నారు.

కానీ మరింగంటి సింగరాచార్యుడు రామాయణంలోని ఆరు కాండన్ని పైన పేర్కొన్న ఓష్ఠ్యాలు లేకుండా రాశారు. అటువంటి పద్యానికి ఒక ఉదాహరణ :

సరసగ నేరనంటిని
ఘన దశరథనందన నాథ కార్యార్థిన్
ఘన దర నిధి దాటిన నీ
కరణిరయల చెలిత క్షితిధరము దాటా ! !"

- డా॥ ద్వా.నా. శాస్త్రి

ఎవరెస్ట్ శిఖరం ఎత్తును తొలిసారి కొలిచిన విజ్ఞాన మేరువు

ఒక మహానుభావుడి ద్విశత జయంతి వత్సరం పెద్దగా హడావుడీ లేకుండా గడచిపోయింది! ఆయనే రాధానాథ్ సిక్దర్ (1813-1870). న్యూటన్ మహాశయుడి 'ప్రెన్సిపియా మ్యాథమేటికా'ను చదివిన తొలి ఇద్దరు భారతీయులలో రాధానాథ్ సిక్దర్ ఒకరు. ఆధునిక భారత దేశపు తొలి శాస్త్రవేత్తగా సిక్దర్‌ను మనం గౌరవించాలి. సమస్యను బట్టి భౌతిక, గణిత శాస్త్రాల మౌలిక నియమాలను అనువర్తింపచేయడంలో సిక్దర్‌కు గొప్ప నైపుణ్యం ఉండేది.

అప్పటి కాలంలోనే స్త్రీల కోసం ఒక పత్రికను ఓ మిత్రుడి సాయంతో నిర్వహించిన ప్రతివాది ఆయన. ఈ పత్రిక ద్వారా బెంగాలీ భాష ఆధునీకరింపబడింది. జర్మనీకి చెందిన ఫిలసాఫికల్ సొసైటీ సభ్యులు కావడంతో రాధానాథ్ సిక్దర్ అటువంటి గౌరవం పొందిన తొలి భారతీయుడయ్యారు. సర్వే డిపార్ట్‌మెంట్‌లో చేసిన తొలి భారతీయుడిగా ఆయన సాధించిన విజ్ఞానపరమైన విజయాలు ప్రస్ఫుటంగా ఉన్నాయి. ఎవరెస్ట్ శిఖరం ఎత్తును కొలిచినవారాయన.



రాధానాథ్ సిక్దర్

19వ శతాబ్దం తొలినాళ్ళలో కొందరు బెంగాలీ యువకులు హెన్రీ లూయిస్ వివియన్ డిరోజియో నేతృత్వంలో అనాటి సమాజంలో ఉండే దురన్యాయాలనూ, మూఢనమ్మకాలనూ ప్రతిఘటించారు. ఈ బృందంలో ఒక్క రాధానాథ్ సిక్దర్‌కే గణిత, భౌతిక శాస్త్రాలలో పట్టు ఉండేది. రాధానాథ్ సిక్దర్ 1813 అక్టోబర్‌లో జన్మించారు. తండ్రి పేరు తితూరామ్ సిక్దర్, తల్లిపేరు గానీ, ఏ తేదీన జన్మించారనే వివరాలు కానీ ప్రస్తుతం అందుబాటులో లేవు. ఆయన జన్మించింది కలకత్తాలోని జోరాశాంకో. అది రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మస్థలం కూడా! తితూరామ్‌కు ఐదుగురు సంతానం–ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

కుమారులలో పెద్దవాడు రాధానాథ్, రెండవవాడు శ్రీనాథ్. ఆర్థిక సరిస్థితి అంతంతమాత్రమే కనుక సోదరులిద్దరూ ఇబ్బందులు పడక తప్పలేదు. కానీ ఇద్దరూ తెలివైనవారు కనుక ఉపకారవేతనం లభించేది. రాధానాథ్ సిక్దర్ తన ఉపకారవేతనం సొమ్ముతో పుస్తకాలు కొనుక్కునేవాడు. తమ్ముడు శ్రీనాథ్ ఉపకారవేతనంతో కుటుంబం జీవనం సాగించేది.

రాధానాథ్ చదువు స్థానికంగా ఉండే వీధిబడిలో మొదలైంది. 1824 లో రాధానాథ్ కలకత్తా నగరం హిందూ కాలేజి (అదే నేడు ప్రెసిడెన్సీ కాలేజి)లో చేరారు. 1830లో ఆ కళాశాల ప్రొఫెసర్ జాన్ టైట్లర్ వద్ద గణితశాస్త్రం నేర్చుకోవడం మొదలు పెట్టారు. ఆ సంవత్సమే టైట్లర్ సాయంతో ఐసాక్ న్యూటన్ ప్రిన్సిపియా మొదటి భాగం చదివారు. రాజనారాయణ్ బసక్, రాధానాథ్ సిక్దర్‌లు ఈ పుస్తకం చదివిన తొలి భారతీయులు.

అలాగే 1828–32 మధ్యకాలంలో యూక్లిడ్, విండ్‌వస్, జెఫ్‌సన్ వంటి ప్రముఖులు రాసిన గణితగ్రంథాలు అధ్యయనం చేశారు. రెండు వృత్తాలకు స్పర్శరేఖ గీయడంలో కొత్త విధానాన్ని రాధానాథ్ సిక్దర్ ప్రతిపాదించారు. ఈ పరిశోధనను 1831 లో ప్రచురిస్తూ 'గ్లీనింగ్స్ ఇన్ సైన్స్' జర్నల్ సంపాదకుడు కొనియాడుతూ– "ఏ మాత్రం మార్చకుండా ప్రచురిస్తున్నాము" అని ప్రకటించారు. అప్పటికి ఆయనకు ఇంకా పద్దెనిమిది సంవత్సరాలు కూడా నిండలేదు. అంత గణనీయమైన స్థాయిలో గణితశాస్త్ర ప్రతిభ ద్యోతకమైంది. అంతేకాదు, ఆంగ్ల, సంస్కృత భాషలతో పాటు తత్వశాస్త్రం వంటి వాటిల్లో మంచి అధికారం సాధించారు. గ్రీకు, లాటిన్ భాషలపై పట్టును కూడా కొంత సాధించగలిగారు. ఆయనకు విజ్ఞానశాస్త్రాల గ్రంథాలను భారతీయ భాషలలో అనువదించాలనే కోరిక ఉండేది. ఉద్యోగం రావడంతో ఈ ప్రయత్నం ఆగిపోయింది.

ఏడు సంవత్సరాల, పదిమాసాలు హిందూ కళాశాలలో చదివి – కోర్సు పూర్తి కాకుండానే 1831 డిసెంబర్ 19న గ్రేట్ ట్రిగొనోమెట్రిక్ సర్వే ఆఫ్ ఇండియాలో ఉద్యోగంలో చేరారు. ఈ సంస్థను 1802 లో సెయింట్ థామస్ పీక్ అప్పటి మద్రాసులో ప్రారంభించారు. ట్రిగొనోమెట్రిక్ సర్వే పేరుతో ఈ సంస్థ మొదలై, 1818 లో పేరు మార్చుకుంది. ఆ సంస్థకు డైరెక్టర్‌గా విలియం లాంబ్టన్ (1753–1823) మహాశయుడు, ఆయన సహాయకుడుగా సర్ జార్జి ఎవరెస్ట్ (1790–1866) పని చేశారు.

ఈ సంస్థ సర్వేయర్ జనరల్ అయిన తర్వాత ఈ విభజన జరిగింది. సంక్లిష్టమైన లెక్కింపులు చేయగల గణితశాస్త్ర నిపుణుడిని పంపమని టైట్లర్‌ను ఎవరెస్ట్ కోరారు. అప్పుడు రాధానాథ్ సిక్దర్ పేరును టైట్లర్ పంపారు. సర్వే డిపార్ట్‌మెంట్‌లో చేరిన తొలి భారతీయుడు రాధానాథ్ సిక్దర్. నెలకు నలభై రూపాయల వేతనంతో చేరిన రాధానాథ్ ప్రతిభా సామర్థ్యాలతో సంవత్సరంలోపే సబ్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు.

బ్యారక్‌పూర్ నుంచి కలకత్తాకు సర్వే చేయడానికి టవర్లు నిర్మించి, పని విజయవంతంగా పూర్తి చేశారు. ఆ టవర్లు నేటికీ ఉండటం విశేషం. 1832 లో ఎవరెస్ట్‌తో పాటు డెహ్రాడూన్ సర్కిల్‌లో పనిచేశారు. అప్పట్లో ఎవరెస్ట్ ఆ రంగంలో ప్రపంచ స్థాయి నిపుణుడు. భారతదేశంలో తొలిసారి సర్వేలో కోల్బ్ బార్ సిస్టమ్ మొదలు పెట్టిన ఘనుడు ఎవరెస్ట్. ఈ విధానంతో వాతావరణంలోని ఉష్ణోగ్రతా మార్పులకు మారని రీతిలో ఉండే ఇనుము, ఇత్తడి రాడ్లు వాడతారు. లెక్కింపులో దోషాలు తగ్గాయి, దాంతో దోష భూయిష్టమైన గొలుసుల పద్ధతి వాడకం తగ్గిపోయింది. కోల్బ్ విధానంతో రాధానాథ్ సిక్దర్, ఎవరెస్ట్ నేతృత్వంలో హైదరాబాద్ సంస్థానంలోని బీదర్ నుంచి ముస్సోరిలోని పాండో వరకు 870 మైళ్ళు (అంటే 1400 కిలో మీటర్లకు పైగా) సర్వే చేశారు. ఆ సర్వే ఫలితాల్ని 1847లో ప్రచురింపబడిన 'యాన్ అకౌంట్ ఆఫ్ ది మెజర్‌మెంట్స్ ఆఫ్ టు సెక్షన్స్ ఆఫ్ మెరిడియోనల్ ఆర్క్ ఆఫ్ ఇండియా' అనే పుస్తకంలో పొందుపరచబడి ఉన్నాయి.

1843లో పదవీ విరమణ పొందిన ఎవరెస్ట్ 1847 లో పుస్తకాన్ని వెలువరించారు. ఈ కృషిలో రాధానాథ్ సిక్దర్‌కు ధన్యవాదాలు తెలిపారు ఎవరెస్ట్.

గణితశాస్త్ర నియమాలపైన మంచి పట్టుగల రాధానాథ్ అవసరమైన చోట పాత నియమాలను పరిహరించడానికి, మార్చడానికీ జంకేవాడు కాదు.

ఎందరో సైన్స్ మహానుభావులు

ఉపసంహారం

లోకంలోకి పాకను పొంగిన
కవిత చీకట్లను తన్ని
వెలికి తీయాలని
పడును వెలుగుల ప్రయత్నం.
ఈ ప్రయత్నం ఇలా జరుగుతుండగానే
గుంపులు గుంపులుగా వెలువడిన
కవిత చీకట్లు ఒక్కసారిగా
వెలుగులను కబళించాలని చేస్తున్న
ప్రయత్నం.
చీకటి వెలుగుల ఆడుతున్న
ఈ నాటకానికి
విశ్వం ప్రేక్షక స్థానంలో వుంది.
పాత్రలేమో వెలుగుల చీకట్లు.
ఒక్కొక్కసారి
చీకట్లు ప్రదర్శించే దశల ముందు
వెలుతురులు వెలవెలబోతున్నాయి.



కొన్నిసార్లు
వెలుతురులు అభినయం చాతుని ముందు
చీకట్లు వెలవెల వెలవెల బోతున్నాయి.
ఈ చీకటి వెలుగుల నటనా పటిమను
అంచనా వేయలేక
తంతెరిగిన విశ్వం
అయోమయం స్థితిలో
ఆకాశం వైపు చూసింది.
ప్రేక్షక పాత్రలో వున్న ఆకాశం మాత్రం
ఏం సమాధానం చెబుతుంది.
అటు విశ్వం ఇటు ఆకాశం
రెండు కళ్ళు మూసుకున్నాయి.
మూసుకున్న కళ్ళలో
వెలుగులూ చీకట్లూ
చేయి చేయీ పట్టుకుని
కిలకిల నవ్వుతూ కనిపిస్తోంది.
ఇది ఈ నాటకానికి ఉపసంహారం.

– డా॥ సి. నారాయణ రెడ్డి

[illegible]

[illegible]

[illegible]

– డా॥ [illegible]



దీపావళి ...



ఒక తోబుట్టువు గుండె లోతుల్లోంచి...

- ఆచార్య పి.కె. జయలక్ష్మి

అమ్మానాన్న ఉన్నంత కాలమేనా తోబుట్టువుల బంధాలు?
వారి అనంతరం ఇంక వేరు బంధాలేనా? ఒంటరి జీవితాలేనా?
మనలో సున్నితత్వం ఏమై పోతోంది? మానవసంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనా?
ప్రేమ మమత ఆప్యాయత బాంధవ్యం.... వీటికి అర్థాలు వెతుక్కోవడం ఇంత కష్టమా?
ఎవరికైనా తల్లిదండ్రులు, భార్య / భర్త పిల్లలే ప్రధానం. ఇది కాదనలేని సత్యం
కానీ దేవుడిచ్చిన తోబుట్టువులూ మన రక్తసంబంధీకులే కదా?
కలిసి పుట్టాం, కలిసి పెరిగాం, పెద్దయ్యేదాకా వాళ్ళతోనేగా ఆప్తంగా గడిపాం
ఏదో ఒక సందర్భం సృష్టించుకొని ఎందుకు కలుసుకోలేకపోతున్నాం ?
పెద్దయ్యాక ఎందుకు మానసికంగా ఇంత దూరాలు పెంచుకుంటున్నాం?
తోబుట్టువులకి సమయం కేటాయించలేనంత బిజీ ఎందుకవుతున్నాం?
ఎప్పుడైనా కలుసుకున్నా మనస్ఫూర్తిగా ఎందుకు మాట్లాడుకోలేకపోతున్నాం?
ఏంటి అడ్డొస్తోంది మనసారా మాట్లాడ్డానికి? ఇవన్నీ మొహమాటం కలంకలేనా?
అవసరాలకి వాడుకుంటూ తీరాక వదిలేస్తున్నాం! మళ్ళీ అంటించుకుంటున్నాం?
ఎవరికీ ఎవరం ఎందుకు అర్థం కాము? అర్థం చేసుకోవాలని ఎందుకు ఆలోచించం?
పిల్లలకి కలిసిమెలిసి ఉండాలని ఇచ్చిపుచ్చుకోవాలని చెప్తాం, మనం మాత్రం పాటించం?
వాళ్ళకి చెప్పేప్పుడైనా గుర్తు రాదా మనకీ తోడబుట్టినవాళ్ళున్నారనీ, పంచుకొన్నామని?
సోదరులు తప్పు చేసినా క్షమించాలని పిల్లలకి బుద్ధులు చెప్తాం
మన సోదరులు చేసిన చిన్న తప్పుల్నాన్ని కూడా క్షమించలేక దూరమవుతున్నాం
తగాదాలాడుకోకుండా ప్రేమగా ఉండమని తమ్ముళ్లకి తర్ఫీదిస్తాం
కానీ వంక దొరికితే మన తోబుట్టువుల్ని దూరాలుంచుతున్నాం
ఎంతసేపూ వాళ్ళు మనల్ని పట్టించుకోవాలని ఆశిస్తుంటాం
ఆలోచిస్తున్నామా మనం వాళ్ళని ఎంత పట్టించుకుంటున్నాం
అప్పుడప్పుడు వాళ్ళని కలుస్తూ కష్టసుఖాలు పంచుకుంటూ సాఫల్యాలకి అభినందిస్తూ
మన చిన్ననాటి సంగతులని పిల్లలతో పంచుకుంటూ అవసరానికి నిలబడుతూ
'నీకు నేనున్నాను' అని ధైర్యాన్నిస్తూ మనసారా మాట్లాడితే మనం
ఎంత సంతోషాన్ని పునరుత్తేజాన్ని పొందుతామో మాటల్లో చెప్పలేం.
నిజం!
ఏదో సందర్భంలో వాళ్ళ పోలికల్ని పిల్లల్లో చూసుకొని అంతరాంతరాల్లో మురిసిపోతాం
వాళ్ళని కలవడానికి కనీసం ఫోను చేయడానికి సమయం దొరికించుకోలేకపోతున్నాం?
ఎంతసేపూ వాళ్ళే కలవాలి మాట్లాడాలి అనుకుంటాంగాని మనమెందుకు ప్రయత్నించం?
మనం ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా జీవితంలో అపురూపమైన
తోబుట్టువుల పట్ల అహం చూపిస్తూ బంధాలని బలహీన పరచుకోగలమా ?
ఏ కోరికలు, ఫిర్యాదులు లేకుండా ఒక మిత్రునిలా హాయిగా మన సోదరులతో
గడిపేటప్పుడు వాళ్ళ కళ్ళల్లో మెరిసే మెరుపుని పదిలంగా భద్రపరచుకోగలిగితే,
స్వార్థం వీడి, వివేకం క్షమ సర్దుబాటు ధోరణులతో మన పిల్లల్లాగే మన సోదరులని
కూడా స్వీకరించగలిగితే అద్భుతమవుతాం -
మనం మంచి తోబుట్టువు అన్పించుకోవడానికి
పిల్లలకి సోదర ప్రేమ గొప్పతనాన్ని తెలియ చెప్పడానికి.



☆

పిల్లల సినిమాల 18వ ఉత్సవం

నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించే 18వ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలకు భాగ్యనగరం ముస్తాబవుతోంది. గతంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈ ఉత్సవాలు జరిగినప్పటికీ, ఎన్నో ఏళ్ళుగా మన హైదరాబాద్ నగరం ఈ ఉత్సవాలకు శాశ్వత వేదికగా ఆతిథ్యమిస్తోంది. భారత బాలల చలనచిత్రోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ చిత్రోత్సవాలు జరుగుతున్నాయి.

విశ్వ సినీ జగత్తులో విడుదలైన ఉత్తమ బాలల చలనచిత్రాలను ఈ చలనచిత్రోత్సవాల సందర్భంగా ప్రదర్శించి, బాలల్లో సృజనాత్మకతను ఇనుమడింప జేయడమే ఈ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాల ప్రధానోద్దేశం. తొలిసారిగా ఈ ఏడాది 3డి సినిమాలను కూడా ప్రదర్శిస్తున్నారు.

2011 సంవత్సరం తరువాత నిర్మితమైన బాలల చలనచిత్రాలు, లఘు చిత్రాలకు ఈ పోటీలలో ప్రవేశం కల్పిస్తున్నాం. నటన (లైవ్ యాక్షన్), యానిమేషన్ ఫీచర్, బాలదర్శకులు (లిటిల్ డైరెక్టర్స్) అన్న మూడు కేటగిరీలలో చిత్రాలను అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుంది.

ఉత్తమ బాలల చలనచిత్రాలుగా ఎంపికైన వాటికి బంగారు ఏనుగుతో పాటు, 2 లక్షల రూపాయల నగదును బహుమతిగా అందజేస్తారు. ఈ బహుమతి క్రింద మొత్తం 12 ఉత్తమ బాలల చలన చిత్రాలను ఎంపికచేస్తారు.

ద్వితీయ బహుమతిగా ఎంపికైన బాలల చలన చిత్రాలకు రజత ఏనుగుతో పాటుగా, లక్ష రూపాయల నగదును బహుమతిగా అందజేస్తారు. ఈ అవార్డు క్రింద ఆరు చలన చిత్రాలను ఎంపికచేస్తారు. అంటే, మొత్తం 18 చిత్రాలను బహుమతులకు ఎంపిక చేస్తారు.

ప్రస్తుతం ఈ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాల కోసం 72 దేశాల నుంచి మొత్తం 894 బాలల సినిమాలు ఎంట్రీగా నమోదు అయ్యాయి. అవార్డుల పోటీకి 53 బాలల చలనచిత్రాలను ఎంపిక చేశారు. ఇక పోటీలో లేని సాధారణ ప్రదర్శనకు 143 చిత్రాలు ఎంపికయ్యాయి. మొత్తం 48 దేశాల చిత్రాలు ఎంపికయ్యాయి.

ఈ అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాలను అత్యంత రమణీయంగా, వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకుగాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్సవాల నిర్వహణకు వివిధ అంశాలలో సబ్ కమిటీలు కూడా ఏర్పాటు చేశాం.

ఈ 18వ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాల ప్రారంభ, ముగింపు వేడుకలకు పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు లలిత కళాతోరణాన్ని ప్రధాన వేదికగా నిర్ణయించాం. ఇందుకుగాను 50 లక్షల రూపాయల వ్యయంతో లలిత కళాతోరణం వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతోంది.

భారత బాలల చలనచిత్రోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాలల చలన చిత్రోత్సవాల ప్రారంభ వేడుక జరుగుతుంది. ఉత్తమ చిత్రాల పోటీకి ఎంపికైన చిత్రాలలో ఒకదానిని ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు. అలాగే 45 నిముషాల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది.

అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ముగింపు వేడుకలలో బంగారు ఏనుగు అవార్డు పొందిన ఒక ఉత్తమ చిత్రాన్ని ప్రదర్శిస్తారు. దీనితో పాటుగా 45 నిముషాల పాటు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి.

ఈ ఉత్సవాలకు దేశ విదేశాల నుంచి 550 మంది బాల ప్రతినిధులు హాజరు కానున్నారు. మన రాష్ట్రంలోని ఒక్కో జిల్లా నుంచి ఐదుగురు ప్రతినిధులను ఎంపిక చేశాం. అలాగే, వివిధ రాష్ట్రాల నుంచి బాల ప్రతినిధులు హాజరవుతారు. వివిధ దేశాల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

దేశ విదేశాల నుంచి ఈ ఉత్సవాలకు తరలి వచ్చే ప్రతినిధులకు స్వాగతం పలికేందుకు, వసతి సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రసాద్ ఐమాక్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌లో ఇంటర్‌నెట్, ఇతర అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉంచాం. తొలిసారిగా బాలల కోసం 5 స్టార్ హోటళ్ళలో బస ఏర్పాటు చేస్తున్నాం.

ఈ ఉత్సవాల సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్‌లోని జవహర్ బాల భవన్‌లో వివిధ అంశాలపై సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. సినిమా రూపొందించడం, యానిమేషన్, స్క్రిప్టు రచన, చిత్రాల గుణగణాలపై సదస్సులు ఉంటాయి. ప్రతీరోజూ అసమాన ప్రతిభ కనబరచే ఒకరిద్దరు బాల మేధావులను వేదికపై సన్మానిస్తారు.

నవంబర్ 15 నుంచి 19 వరకు ఈ కళాతోరణంలో ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. భారత బాలల చిత్రోత్సవ కమిటీ అధ్వర్యంలో కూడా 'ఓపెన్ ఫోరమ్' నిర్వహిస్తారు.

ఈ ఉత్సవాల సందర్భంగా బాలల సినిమాలపై సంపూర్ణ సమాచారంతో తెలుగులో ఒక సావనీర్‌ను ప్రచురించనున్నాం.

ప్రదర్శించే చిత్రాలు, వేళలు, ఇతర వివరాలు తెలిపే వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించడం జరిగింది.

- డి.కె. అరుణ

సినిమాటోగ్రఫీ,

సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి



బాలల చలన చిత్రోత్సవాల వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. దాన కిషోర్, మంత్రి శ్రీమతి డి.కె. అరుణ

ఉరుకులు, పరుగుల మీద

అమ్మా !

ఇది ఒక అద్భుతం.

జనాభా రద్దీతో కిటకిటలాడుతున్న ఈ హైదరాబాద్ సిటీకి పడమట వైపున నేను పనిచేస్తున్న హైటెక్ సిటీ నుంచి 28 కిలో మీటర్ల దూరంలో ఈశాన్యాన నాగోల్‌లో వున్న నా రూమ్‌కి ఇవ్వాళ మెట్రో రైల్లో 26 నిమిషాల్లో చేరిపోయాను. ఇది వరకు ఆఫీస్ ట్యాక్సీలో 2 గంటలు పట్టేది కదా! ఇప్పుడు మెట్రో ప్రయాణం కారు కన్నా చవక. గాలిలో తేలిపోతున్నంత ఆనందంగా వుందమ్మా. ఈసారి నువ్ వచ్చినపుడు సిటీ అంతా మెట్రోలో తిప్పి చూపిస్తా.

ప్రేమతో

నీ కొడుకు

మరో 3-4 ఏళ్ళలో ఇలాంటి ఉత్తరాల్ని హైదరాబాద్ నగర వాసులు తమ బంధువులకి, స్నేహితులకి పుంఖాను పుంఖాలుగా రాస్తారు.

'నిజమే' అని గుడ్డిగా నమ్మదగినంత వేగంగా మెట్రో రైలు పనులు సాగుతున్నాయి. అది హైదరాబాద్ నగరాన్ని గత రెండేళ్ళ కాలంలో సందర్శించిన ప్రతి ఒక్కరికీ కళ్ళకి కడుతున్న అద్భుతం.

☆ ☆ ☆

దేశంలో కలకత్తా, ఢిల్లీ నగరాల్లో ఇప్పుడు మెట్రో రైళ్ళు నడుస్తున్నాయి. కలకత్తాలోది భూగర్భ మార్గంలో. ఇప్పుడు హైదరాబాద్‌లో అవతరిస్తున్న 'మెట్రో' - సామాన్యుడి పరిభాషలో చెప్పాలంటే- 'ఆకాశంలో నడిచే రైలు'.

ఇది దేశంలో మూడవది. మొదటిది ఢిల్లీలో వుంది. రెండవది బెంగుళూరు.

30 అడుగుల ఎత్తున రైలు పట్టాలమీద నడిచే రైళ్ళలో ప్రయాణమా? ఎంత ప్రమాదం? "ఇలాంటి రైళ్ళు ఎక్కువ్వ నాయనా" అంటూ జంటనగరాల్లో వదుపుకుంటున్న, ఉద్యోగాలు చేస్తున్న ఇతర ప్రాంతాల పిల్లల్ని హెచ్చరించే పల్లె వాసుల ప్రశ్నలకి, సందేహాలకి సమాధానం ఏమిటి?



నిర్మాణంలో ఒక మెట్రో రైల్ స్టేషన్

దీనికి, 'ఆంధ్రప్రదేశ్' పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో 'మెట్రో రైల్' మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్.వి.ఎస్. రెడ్డి వివరించారంటే -

ఇది మనం ఇప్పుడు ప్రయాణిస్తున్న నేలపై నడిచే రైలు లాంటి రైలు కాదు. మనం వాడే రైలు పట్టాల మీద రైళ్ళు పరుగెత్తి, పరుగెత్తి, ఆ వేగ ఉధృతికి కాలక్రమేణా పట్టాలు చిట్లవచ్చు. ప్రమాదాలు కూడా జరగవచ్చునేమో కాని, ఈ మెట్రో రైలు పట్టాలకి అలా జరిగే ఆస్కారం లేదు. కారణం - ఇవి అలా ఎప్పటికీ పగుళ్ళు ఏర్పడటానికి వీల్లేకుండా విదేశాలలో (ఫ్రాన్స్) పోతపోయబడిన (Head Hardened) పట్టాలు. ఇలాంటి పట్టాలు తయారు చేసే రెండు విదేశీ కంపెనీల్ని టాటా, మిట్టల్ సంస్థలు కొనుగోలు చేశాయి.

అంత దృఢంగా పట్టాలు వుంటేనే మెట్రో రైళ్ళని నిరంతరంగా తెల్లవారు ఝామున 4:30 గంటల నుంచి రాత్రి 11:30 గంటల దాకా నడప గలుగుతాం. పైగా రైలు నడిచే పట్టాని అంటి పెట్టుకుని ప్రక్కనే మరో పట్టా వుంటుంది. అంటే, మెట్రో రైలు పరుగెత్తేటప్పుడు ఏమాత్రం విసకటానికి అవకాశం వుండదు.

అలాగే సిగ్నలింగ్ సిస్టమ్ కూడా- Communication Based Train Control (CBTC) అనే వ్యవస్థని మొదటిసారిగా మనదేశంలో ఇక్కడే ప్రవేశపెడుతున్నాం. ఈ విధానంలో అన్ని మెట్రో రైళ్ళ నడకని అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థ సాయంతో కేంద్ర సిగ్నలింగ్ స్టేషన్ నుంచే నియంత్రించ గలుగుతాం. డ్రైవర్ల అవసరమే వుండదు. అంటే ఫ్రాన్స్, అమెరికా, స్విట్జర్లాండ్, సింగపూర్ లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో ఎలా నడుస్తున్నాయో, అలాగే ఇక్కడ కూడా మెట్రో రైళ్ళు నడుస్తాయి. మన తరువాత ఢిల్లీలో కూడా ఈ తరహా విధానం రాబోతోంది. మనుషులు సిగ్నల్ ఇవ్వటం, జెండా ఊపటం లాంటి కాలంచెల్లిన విధానం వుండదు. కనుక మానవ తప్పిదానికి అవకాశం వుండదు.

మెట్రో రైలులోనే తను నడిచే పట్టాల మీద ముందు వెనక ఎంత దూరంలో మరో రైలు నడుస్తోందో పసిగట్టి, అందుకు తగినట్లుగా తన నడకవేగాన్ని పెంచుకోగల, తగ్గించుకోగల స్పీడ్ కంట్రోల్ వ్యవస్థ వుంటుంది. అందుకే వీటిని Intelligent రైళ్ళు అంటారు.

☆ ☆ ☆

ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని మెట్రోరైల్ సంస్థకి ఎలా తెలిసింది? ఈ జాగ్రత్తలు సరి పోతాయా? ఈ ప్రశ్నకు శ్రీ రెడ్డి ఆసక్తికరమైన విషయం చెప్పారు.

నేను ఈ ప్రాజెక్టు గురించి అభివృద్ధి చెందిన దేశాల్లోని మెట్రో రైళ్ళు ఎలా నడుస్తున్నాయో చూసి, అధ్యయనం చేశాను. కొన్ని దేశాల్లో అయిదు దశాబ్దాల క్రితమే వున్నాయి. కొన్ని చోట్ల రెండు మూడు దశాబ్దాల క్రితం కొత్తగా ఏర్పడ్డాయి. వాటిలో ఒక్కొక్క చోట ఒక్కో రకమైన లోపం నాకు కనిపించింది. లోపం అనేకంటే, మెరుగుపరచాల్సిన



శరవేగంగా తయారవుతున్న మెట్రో రైల్ మార్గం

అంశాలు కనిపించాయి.

పైగా, మనదేశంలో పల్లె ప్రజలు నగరాలకి వచ్చినప్పుడు వాళ్ళకి అంతా కొత్తగా వుంటుంది. కాబట్టి మన ప్రయాణీకుల మనస్తత్వాలు, మన పరిసరాలకి తగిన అవసరాలు పరిగణనలోకి తీసుకొని మరికొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సి వుంటుంది. ఒక రకంగా చెప్పాలంటే - మెట్రోరైలు ప్రాజెక్టు ఆయా దేశాల్లో ఏనాడో వాడకంలోకి వచ్చాక, మనం ఇప్పుడు ప్రారంభిస్తున్నాం కాబట్టి, అక్కడి లోపాలు ఇక్కడ ఏర్పడకుండా డిజైనింగ్ స్థాయి నుంచే మనం చాలా మెరుగుపరచిన మెట్రో వ్యవస్థని రూపొందించుకోగలిగాం. అందుకే ఇది అత్యాధునిక వ్యవస్థగా అవతరిస్తోంది.

ప్రతి 2-3 నిమిషాలకీ ఓ మెట్రోరైల్ నడుస్తుందంటే రోజుకి సుమారు 50,000 మంది ప్రయాణం చేస్తారు. మన అవసరాలు, మన పరిసరాలకి తగినట్లుగానే మెట్రోరైల్ ఏర్పడుతోంది.

☆ ☆ ☆

ఒక మెట్రోరైల్‌కి మూడు పెట్టెలుంటాయనీ, ఒక్కో రైలులో 1000 మంది ప్రయాణిస్తారనీ అంటున్నారు. కాని హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లో మీరు ప్రదర్శిస్తున్న మోడల్ బోగీ చూస్తే అందులో 300 మంది పట్టేలా కనిపించడం లేదే!

అవును. ఇలా వుంటుందీ మెట్రోరైలు పెట్టె అని చూపిస్తున్నాం. కానీ, అసలు బోగీ పరిమాణం దీనికన్నా పెద్దదిగా వుంటుంది. 10 అడుగుల వెడల్పు, 65 అడుగుల పొడుగు వుంటుంది. ఒక్కో దానిలో 300కి పైగా ఒకేసారి ప్రయాణించవచ్చు. అంటే మూడు బోగీలుండే రైల్‌లో 1000 మంది దాకా ప్రయాణించ వచ్చు.

టిక్కెటు ధర కూడా రూ. 8 నుంచి ఆరంభించి గరిష్ఠ ఛార్జి రూ.19 వరకే వుంటుంది. అంటే శిల్పారామం నుంచి నాగోల్‌కి, లేదా మియాపూర్ నుంచి ఎల్.బి.నగర్ టిక్కెట్టు ఖరీదు రూ. 19 లే.

☆ ☆ ☆

అభివృద్ధి చెందిన దేశాల్లో మెట్రో రైళ్ళని చూసి మనం ఇక్కడ ప్రవేశపెడుతున్న కొత్త విషయాలు ఏమిటి?

మెట్రో రైలు మార్గంలో స్టేషన్లకి దగ్గరగా ఏవన్నా విద్యా సంస్థలు వున్నాయనుకోండి. పిల్లలు మెట్రో రైలు దిగి, ట్రాఫిక్‌లో నడిచి, అవసరమైతే రోడ్డు దాటి స్కూలుకి వెళ్ళే శ్రమలేకుండా... ఎత్తులోనున్న స్టేషన్‌లోంచే ఆ స్కూలు ఆవరణ దాకా 'పై దారి' (Sky Walk) ఏర్పాటు చేస్తాం. ఏవన్నా పెద్ద పెద్ద ఆఫీసులు, కార్యాలయ సముదాయాలు వున్న చోట - ఎక్కడెక్కడ సాధ్యమైతే - అక్కడంతా ఈ 'పైదారు'ల్ని నిర్మిస్తాం.

అలాగే, మెట్రోరైల్ ఎక్కి దిగే ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా వుండే కాలనీల దగ్గర్లోని స్టేషన్లకి దగ్గరగా- ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు మాకు అందుబాటులో వుంటాయో అక్కడ - వాణిజ్య సముదాయాల్ని కట్టి అద్దెలకిస్తాం. ఇందువల్ల మెట్రోరైల్ దిగి ఇంటికెళ్ళేటప్పుడే అక్కడ ఆగి, కూరలు కొనుక్కోవచ్చు, షాపింగ్ చేసుకోవచ్చు.... ఒక రకంగా చెప్పాలంటే సాధారణ ఇంటి అవసరాల తాలూకు షాపింగ్‌కి ఈ మాల్స్ ఉపయోగపడేలా చేయాలన్నది ఉద్దేశ్యం...

☆ ☆ ☆


మొదటి దశలో మెట్టుగూడ-నాగోల్ మెట్రో మార్గం 2015 మార్చికి సిద్ధమవుతుందంటున్నారు. మొదటి దశలోని మొత్తం మూడు మార్గాలూ ఎప్పటికి పూర్తి చేయాలనుకుంటున్నారు? చేయగలరా?

రెండోదశ....?

2015 మార్చి నాటికే ఎనిమిది కిలోమీటర్ల మార్గాన్ని పూర్తిచేస్తాం. 2017 నాటికి ప్రథమ దశ మొత్తం పూర్తి కావాలన్నది మా లక్ష్యం. ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇదే వేగంతో పనులు సాగితే, తప్పకుండా సాధించగలం.

రెండవ దశ గురించి ఇప్పుడే చెప్పను. కాని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. రెండవ దశ కూడా పూర్తయితే ఈ నగరం శివార్ల నుంచి ఎటునుంచి ఎటైనా నగరంలోకి ప్రయాణించగలుగుతారు- నగరంలోని ట్రాఫిక్ రద్దీలోకి అడుగు పెట్టకుండా.

- జీవి



'మెట్రో రైల్' ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్.వి.ఎస్.రెడ్డి తో 'ఆంధ్రప్రదేశ్' పత్రిక ముఖాముఖి

వస్తోంది మన 'మెట్రో'

'మెట్రో' వ్యవస్థ

భాగ్యనగరానికి మణిహారంగా నిలిచే హైదరాబాద్ మెట్రో రైల్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

ఎల్ & టి సంస్థ భాగస్వామ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో చేపట్టిన మెట్రో రైల్ ప్రాజెక్ట్ మొదటి దశలో భాగంగా నగరంలోని మూడు మార్గాల్లో సుమారు 71 కిలోమీటర్ల పొడవున మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణం సాగుతోంది.

ప్రస్తుతం మూడో కారిడార్ (నాగోలు-శిల్పారామం మార్గం)లో నాగోలు -మెట్టుగూడ మధ్య ఎనిమిది కిలోమీటర్ల దారిలో వచ్చే 2015 కల్లా రైళ్లు నడపాలనే లక్ష్యంతో అధికారులు పనులు వేగవంతం చేస్తున్నారు. ఇప్పటికే 176 పిల్లర్లు, 248 పునాదుల నిర్మాణం పూర్తయింది. దీంతో పాటు వయాడక్ట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే ట్రాక్‌లు హైదరాబాద్ చేరుకున్నాయి. వయాడక్ట్‌ల నిర్మాణం పూర్తయిన వెంటనే ట్రాక్‌ల ఏర్పాటుతో పాటు స్టేషన్లను నిర్మించేందుకు మెట్రోరైలు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ఏడు స్టేషన్లకు త్వరలో పునాదులు

మొదటి దశ పనులను 2014 నాటికి పూర్తి చేసి, 2015 నాటికి మొదటి మెట్రో రైల్‌ను హైదరాబాద్‌లో పరుగులు తీయించాలని మెట్రో రైల్ ప్రాజెక్ట్ చేబట్టిన ఎల్ & టి సంస్థ భావిస్తోంది. ఇందులో భాగంగా నాగోలు, ఉప్పల్, ఎన్‌జీఆర్ఐ, హబ్సిగూడ, తార్నాక, లాలాగూడ, మెట్టుగూడ స్టేషన్ల నిర్మాణానికి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన గడువు ప్రకారం 2015లోపు నాగోలు-మెట్టుగూడ మధ్య రైళ్లు నడపాల్సి ఉండటంతో పనులు శరవేగంగా కొనసాగిస్తున్నారు.

మూడు మార్గాలు, ఆరు దశల పనులు

మూడు మార్గాల్లో 71 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును ఆరుదశల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. **కారిడార్ 1:** మియాపూర్, ఎల్.బీ.నగర్; **కారిడార్ 2 :** జేబిఎస్ - ఫలక్‌నుమా; **కారిడార్ 3 :** నాగోల్ - శిల్పారామం మార్గాలను ఆరు దశలుగా విభజించారు.

ఇందులో ఒకటో దశ : నాగోల్- మెట్టుగూడ, రెండో దశ : మియాపూర్ -ఎస్.ఆర్.నగర్; మూడోదశ: మెట్టుగూడ-బేగంపేట్; నాల్గోదశ : బేగంపేట్, శిల్పారామం; ఐదోదశ : ఎస్.ఆర్.నగర్ -ఎల్.బీ.నగర్; ఆరోదశ : జె.బీ.ఎస్. - ఫలక్‌నుమా.

కదిలే మెట్ల (escalator) మీదే ఎక్కాలి

ముఖ్యంగా మెట్రో రైలు ప్రాజెక్టులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, కాలుష్య రహితమైన ప్రయాణం, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం, స్టేషన్ల నుంచి రైళ్ల వరకు పూర్తి స్థాయి భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన స్టేషన్లు ప్రతి కిలోమీటర్‌కు ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్నారు.

ఇందులో ముఖ్యంగా స్టేషన్లకు కదిలే మెట్లు (ఎస్కలేటర్లు), లిఫ్టులను సమకూర్చుతున్నారు. ప్రధాన రహదారులగుండా వెళ్లే మెట్రో మార్గాలు ప్రధాన బస్టాండ్లు, నివాస ప్రాంతాలకు అనుసంధానంగా ఉంటాయి. అదే విధంగా భరత్‌నగర్, మలక్ పేట్, బేగంపేట్, ఖైరతాబాద్, ఫలక్‌నుమా తదితర ఎంఎంటీఎస్ స్టేషన్లతో పాటు నాంపల్లి సికింద్రాబాద్, బేగంపేట్ లాంటి ప్రధాన రైల్ టెర్మినళ్లకు అనుబంధంగా సేవలందిస్తాయి.

మియాపూర్, ఎం.జీ.బీ.ఎస్, కోఠి, దిల్‌సుఖ్‌నగర్, చార్మినార్, జూబ్లీ బస్‌స్టేషన్‌కు కూడా మెట్రో అనుబంధంగా ఉండనుంది. సొంత వాహనాల్లో వచ్చేవారికి స్టేషన్ల వద్ద పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనం, ఎకో-ఫ్రెండ్లీ పద్ధతిలో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టు కాలుష్యం, కార్బన్‌ను తగ్గించటంతో పాటు ఇంధన వాడకాన్ని కూడా తగ్గించే అవకాశాలున్నాయి.

3 నిమిషాలకో రైలు

కొరియాకు చెందిన హ్యుండయ్ రోటమ్ సంస్థ నుంచి కొనుగోలు చేస్తున్న రైలు కోచ్‌లు అల్ట్రా మోడ్రన్ వ్యవస్థతో కూడుకున్నవి. ఇవి స్టెయిన్‌లెస్ స్టీల్‌తో కూడిన అల్యూమినియం బాడీతో తక్కువ బరువు ఉండేవి. దీంతో రైలు తేలిగ్గా కదిలే వీలుంటుంది. మొదట్లో ప్రతి రైలుకు మూడు అల్ట్రా మోడ్రన్ కోచ్‌లను సమకూర్చుతున్నారు. వీటిల్లో సుమారు వెయ్యి మంది వరకూ ప్రయాణించే అవకాశముంటుంది. అనంతరం కోచ్‌లను ఆరుకు విస్తరించే అవకాశం వుంది. అంతేకాకుండా రద్దీ వేళల్లో ప్రతి మూడు నిముషాలకు ఒకటి, మామూలు సమయాల్లో పదిహేను నిముషాలకు ఒకటి చొప్పున రైళ్లు నడవనున్నాయి. ఫలితంగా ప్రయాణీకులు స్టేషన్లలో ఎక్కువ సేపు వేచి ఉండే సమస్య తప్పుతుంది.

వికలాంగులకు, మహిళలకు వేరే సీట్లు

ఫ్రాన్స్‌లోని టాటా కోరస్ ఉక్కు కర్మాగారం నుంచి ట్రాక్‌లు దిగుమతి చేసుకుంటున్నారు. ఇందులో రెండు మోటరైజ్డ్ డ్రైవింగ్ కార్లు ఉంటాయి. వికలాంగులు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఎల్‌సీడీ స్క్రీన్‌లతో కూడిన రూట్ మ్యాప్‌లు అన్ని డోర్లకూ ఏర్పాటు చేయనున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు సమాచారం కోసం టీవీలను సిద్ధం చేస్తున్నారు. పూర్తి భద్రతతో కూడిన ఫీచర్లు, ఫైర్, స్మోక్ డిటెక్షన్ వ్యవస్థ వీటి సొంతం. ట్రైన్ లోపల, బయట సీసీటీవి కెమెరాలు, మొబైల్, ల్యాప్‌టాప్ చార్జింగ్‌కు సాకెట్లు, మైక్రో ప్రొసెసర్ కంట్రోల్ బ్రేకులుంటాయి. కనిష్ఠంగా 33, గరిష్ఠంగా 80 కిలోమీటర్ల స్పీడ్‌తో వెళ్లేలా వీటిని డిజైన్ చేస్తున్నారు. ప్యాసింజర్ ఎమర్జెన్సీ అలారం, పబ్లిక్ అడ్రస్ వ్యవస్థ కూడా అందుబాటులో ఉంటాయి.

యంత్రాలే టిక్కెట్లమ్ముతాయి

టిక్కెట్టు కౌంటర్లతో పాటే జాప్యాన్ని నివారించేందుకు టిక్కెట్లమ్మే యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఆటోమెటిక్ ఫీ కలెక్షన్ విధానంతో స్టేషన్‌లోకి రాకపోకలు సులభతరం కానుంది. వెయిటింగ్ రూమ్‌లు, టెలిఫోన్, మరుగుదొడ్లతో పాటు అన్ని స్టేషన్లలో మినరల్ వాటర్, టీ, కాఫీ, శీతల పానీయాలకు వెండింగ్ మెషీన్లు ఏర్పాటు



నిర్మాణం ఇది

చేయనున్నారు. నగర సంస్కృతి, సంప్రదాయాలను, వారసత్వ సంపదను ప్రతిబింబించే విధంగా స్టేషన్లను డిజైన్ చేస్తున్నారు.

విద్యుత్ వినియోగం సాధ్యమైనంత తక్కువగా ఉండే విధంగా గాలి, వెలుతురు వచ్చేలా వీటిని రూపొందిస్తున్నారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరించేందుకు వీలుగా స్టేషన్ మేనేజర్ ఎల్లప్పుడూ ప్రయాణికులకు అందుబాటులో ఉంటారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా స్టేషన్ వెలుపల నుంచి రైలు ఎక్కే వరకు అడుగడుగునా మార్గసూచికలు ఏర్పాటు చేయనున్నారు.

భద్రతా వ్యవస్థను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు బ్యాగేజీ స్క్రీనింగ్ డివైస్‌లు, హ్యాండ్ హెల్డ్ డివైస్‌లు, సీసీటీవీలు ఏర్పాటు చేయనున్నారు. ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే ఫస్ట్ ఎయిడ్ ఇచ్చేందుకు అన్ని స్టేషన్లలో ఫస్ట్ ఎయిడ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడకుండా అవసరాలకు తగ్గట్టుగా డీజీ, యూపీఎస్ బ్యాకప్ సమకూర్చుతున్నారు. ఫైర్ ప్రొటెక్షన్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

- గోసాల ప్రసాద్



కోచ్ ఇలా వుంటుంది

హైదరాబాద్ నగరానికి తలమానికం కానున్న మెట్రోరైలు పథకంలో ఒక కీలకఘట్టం ఆవిష్కృతమైంది. ఒకవైపు మెట్రోరైలు పట్టాలు ఎక్కడానికి అవసరమైన పిల్లర్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతుండగానే మరోవైపు కోచ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం జరిగింది.

మెట్రోరైలుకు అవసరమైన కోచ్‌ల కోసం ఇప్పటికే పలు దేశాలను సంప్రదించిన మెట్రోరైల్ యాజమాన్యం చివరకు కొరియాలోని హ్యుండయ్ రోటమ్ కంపెనీ నుంచి నమూనా బోగీని తెప్పించి నెక్లెస్‌రోడ్డులోని పి.వి.జ్ఞానభూమి సమీపంలో నెల రోజుల పాటు ప్రదర్శనకు ఉంచింది. అక్టోబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి ఈ ప్రదర్శనను ప్రారంభించారు.

బోగీని సమగ్రంగా పరిశీలించిన ముఖ్యమంత్రి దానికి సంబంధించిన అన్ని వివరాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి మెట్రో రైలును మరో మణిహారంగా అభివర్ణించారు. 14 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ని అనుకున్న సమయానికే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు.

ప్రాజెక్ట్ తొలిదశ 2015 మార్చి 31 నాటికి పూర్తి చేస్తామనే ఆశాభావం వ్యక్తం చేశారు. పీవీ ఎక్స్‌ప్రెస్ హైవే, ఔటర్ రింగ్‌రోడ్డుతో పాటు మెట్రోరైల్ అందుబాటులోకి వస్తే రవాణా వ్యవస్థ మరింత మెరుగవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

నిర్మాణ పనులు వేగంగా సాగిస్తున్నందుకు మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్‌ని, ఎల్ అండ్ టీ కంపెనీని సి.ఎం. అభినందించారు.

కొరియా నుంచి దిగుమతి చేసుకున్న ఈ బోగీని జంటనగరాల ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించారు. మూడు దశలలో చేపడుతున్న మెట్రో రైలు కోసం మొత్తం మూడు కారిడార్లు నిర్మించనున్నారు.

తొలి దశలో 57 రైళ్ళను నడపాలని నిర్ణయించగా వీటికి 171 కోచ్‌లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఒక్కో రైలుకు తొలిదశలో మూడు బోగీలుంటాయి. తర్వాత వీటిని ఆరుకు పెంచే అవకాశాలున్నాయి.

పూర్తిగా ఎయిర్‌కండీషన్డ్ సౌకర్యంతో నిర్మించిన ఈ కోచ్‌లో ప్రయాణీకుల భద్రతకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. దీని బాహ్య నిర్మాణం అల్యూమినియం, స్టెయిన్‌లెస్ స్టీల్‌తో కూడి ఉంటుంది. అలాగే లోపల ప్రయాణీకులు కూర్చోవడంతో పాటు నిల్చునే వారికి కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

ప్రయాణీకులకు సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే అధునాతన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ కూడా మెట్రో కోచ్‌లో అమర్చారు. దీనివల్ల ప్రయాణీకులకు రైలు కదలికలకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది.

- చెన్నూరి గణేష్



పినాసి సుబ్బారావు

— నామని సుజనాదేవి

"పైన ట్యాంక్ ఉన్నా.. ఆ నీళ్ళు పట్టుకోనివ్వక.. ఇలా క్రింది నుంచి పైకి నీళ్ళు మోయమంటారు... ఈ కాళ్ళ నొప్పులతో.. మీతో వేగలేక ఛస్తున్నాను" క్రింది అంతస్థు నుండి పైకి నీళ్ళ బిందెతో వచ్చి బిందె దించుతూ విసుక్కుంది మాణిక్యం భర్త సుబ్బారావుపైన.

"పిచ్చిమొహమా... ట్యాంక్‌లోకి నీళ్ళు ఎక్కించాలంటే కరెంట్ ఖర్చవుతుందా! అదే మంచిగా క్రింది నుంచి పైకి నీళ్ళు మోస్తే ఎక్సర్ సైజ్‌కి ఎక్సర్‌సైజ్... ఆరోగ్యానికి ఆరోగ్యం..." దేవుడికి ఊదుబత్తీలు వెలిగించి చూపించి తిరిగి ఆర్పేసి జాగ్రత్త చేస్తూ అన్నాడు సుబ్బారావు.

"ఏమండీ.. ఇక్కడ పెట్టిన పాతబట్టల సంచీ కనబడటం లేదేమిటండీ.."

"అదిగో.. ఎదురుగా చూడు... అదే కనబడుతుంది..."

"ఇక్కడ చిన్న స్టీలు బిందె ఉంది... ఇదెక్కడిదీ? ఇంత కొత్తది.. బట్టలేమయ్యాయి"

"మరే. నేనే... అవి ఇచ్చేసి.. ఇది తీసుకున్నా..." నింపాదిగా అన్నాడు సుబ్బారావు.

"వార్నీ.. మీ పినాసితనం దొంగలు తోలా... ప్రక్కింటి పనిమనిషి అడిగిందని పాత చీరలు, చిన్నవైన మీ షర్ట్‌లు తీసిపెట్టా.. అవి మీకెప్పుడుకుండానే పెట్టా... అయినా ఛీ.."

[illegible]



'దీపావళి హాస్యకథల పోటీ-2013'లో
ప్రథమ బహుమతి పొందిన కథ

'యుజర్ ప్రొడక్ట్ నాట్ మ్యాచింగ్ మై రిక్వైర్‌మెంట్స్' అని ఎస్.ఎమ్.ఎస్ పంపిస్తే, 'వారంటీ ఎక్స్‌పైర్డ్... మ్యానుఫాక్చరర్ నాట్ రెస్పాన్సిబుల్' అని మామ రిప్లై ఇచ్చాడట..."

"మరే.. మీ తాత అలాంటివాడే..." అన్నాడు సుబ్బారావు వెటకారంగా.

"అ... అవునవును.. మీలాగా బస్ ఎక్కడానికెళుతూ... ఏరోప్లేన్ అని అబద్ధమాడింది మా నాన్నేకదూ..." మాణిక్యం అంది ఎత్తిపొడుపుగా.

"అదేంటమ్మా.." దివ్య అడిగింది.

"గొప్పలు చెప్పడంలో తుపాకి రాముడ్ని మీ నాన్న. పెళ్ళయిన కొత్తలో మీ నాన్న ట్రైనింగ్‌కి ఢిల్లీ వెళుతుంటే, నేనూ వస్తానన్నాను - సిగ్గు విడిచి... అంతే.... 'అయ్యో బంగారం... అక్కడికి నిన్ను అనుమతించరు...' అన్నారు.. 'ఏం ఎందుకలా...' అన్నాను.... పిచ్చిదానా... 'ఎక్స్‌ప్లోజివ్స్ నాట్ అలౌడ్ ఇన్ ఏరోప్లేన్' అని నేనో పేలుడు పదార్థాన్నని చెప్పకనే చెప్పారు.... విమానం ఎక్కడం లేదని చెప్పక..." అని మాణిక్యం అంటుండగా....

"అరె.... సుబ్బారావ్.. బావున్నావట్రా? ఏమ్మా.. బావున్నావా..." అంటూ ఇంట్లో కొచ్చాడు డబ్బారావు.

"అ.. ఏదో ఇలా ఉన్నాం... ఈయన్ను కట్టుకున్నాక ఎలా ఉంటామో మీకు తెలీదా అన్నయ్యా.."

"అంటే వీడింకా మారలేదన్నమాట..."

"ఏంటో.. వచ్చానిలి ఇలా మాట్లాడు కుంటున్నారు.... ఏంటిలా వచ్చావ్...." అన్నాడు సుబ్బారావు.

"మరేం లేదు.... మీ ఆఫీసులో పనుండి వచ్చాను. ఇంకా టైం అవలేదు కదా, చెల్లిని కూడా చూడక చాలా పెళ్ళయిందని ఇలా వచ్చాను..."

"ఉండండన్నయ్యా.. టిఫిన్ తెస్తాను... అలా కూర్చోండి..."

"ఎందుకే.. మేం బయట... మంచి టిఫిన్లు తింటాంగాని... నువ్వు రారా"

ఆ మాటకి ధామ్మని పడిపోయిన డబ్బారావు, "నువ్వింత ఉదార హృదయుడివి ఎప్పుడయ్యావు... నీ పీనాసితనం ఎక్కడికెళ్ళింది..." ఆశ్చర్యంగా అన్నాడు.

"పద చూద్దువు గాని..." అంటూ బయటికి తీస్కెళ్ళాడు సుబ్బారావు.

హోటల్ నుండి అప్పుడే బయటకొస్తున్న వీరేశ్వర్రావు, "వెళ్ళరా సుబ్బారావు... టిఫిన్స్ సూపర్‌గా ఉన్నాయి" అంటూ షేక్‌హ్యాండిచ్చి వెళ్ళాడు.

"రండిసార్.. రండి.. ఇడ్లీ.... వడ, దోశ, పెసరట్ ఉప్మా..." ఆహ్వానించాడు సర్వర్...

అన్ని టిఫిన్లు ఒక్కో ప్లేట్ సుష్టుగా తింటున్న వారిని సర్వర్ గుడ్లు మిటకరిస్తూ చూస్తుంటే అవలీలగా లాగించేశారు.

బయటకు వస్తుంటే "బిల్...సర్" అన్నాడు యజమాని.

"ఓ.. అదా..." అంటూ దర్జాగా జేబులో చేయిపెట్టి 'రేషన్‌కార్డ్' తీసి చూపించాడు సుబ్బారావ్.

"ఇదేంటి సర్... డబ్బులడిగితే కార్డ్ చూపెడుతున్నారు" అయోమయంగా అన్నాడు హోటల్ యజమాని.

సీరియస్‌గా ఎదురుగా ఉన్న బోర్డ్ చూపించాడు సుబ్బారావ్ అతనికి. "All cards are accepted" తాటికాయంత అక్షరాలతో ఉంది.

"అది మీరేనా రాయించింది..."

"అ..."

"మరిదేంటి?...."

"రేషన్ కార్డ్...."

"మరి అలా... ఆముదం తాగినట్లు తింగరి మొహం వేసుకుని చూస్తావేంటి?... ఇంగ్లీష్ రాదా.... ఇంకా ఓటర్ కార్డ్.. ఎంప్లాయ్‌కార్డ్... ఐడెంటిటీ కార్డ్... అన్నీ చూపించాలా.... ఇవి చాలా..."

దెబ్బకు కళ్ళు తిరిగి ధామ్మని క్రింద పడ్డాడు యజమాని.

గుడ్లు మిటకరించిన సర్వర్ వచ్చి "ఇంతకు ముందు ఇందులో నుంచి వెళ్ళినతను మీ ఫ్రెండా సార్..." అన్నాడు చేతులు కట్టుకుని భయం భయంగా.

"నువ్వు చాలా షార్ప్‌య్యే... ఎలా పని గట్టావ్..." సుబ్బారావన్నాడు.

"మరే... ఆ బప్పా గారు.... వెడ్డింగ్ కార్డ్ చూపించారండీ...." సర్వర్ అంటుంటే దర్జాగా బయటకొచ్చాడు సుబ్బారావు, డబ్బారావు గుడ్లు మిటకరిస్తూ చూస్తుంటే.

ఆ సాయంత్రం ఆఫీస్‌లో ఉండగా ఇంటి నుంచి 'అర్జంట్‌గా' రమ్మని ఫోన్ వస్తే ఆగమేఘాలపై వచ్చాడు. ఇంట్లో భార్య మాణిక్యం పడుకుని ఉంది, ప్రక్కకు బిక్కమొహం వేసుకుని కూర్చుని ఉంది కూతురు దివ్య.

"ఏమయ్యిందే... అలా దిగాలు మొహాలు వేసుకుని చూడక...... ఏమయ్యిందో చెప్పి చావొచ్చుగా... మళ్ళీ ఎంత ఖర్చవుతుందోనని హడలి చచ్చి హార్ట్ ఎటాక్ వచ్చేలా ఉంది"...

"మరే అమ్మ.. నీళ్ళు తీసుకొస్తూ కళ్ళు తిరిగి పడిపోయింది. నాన్నా.."

వెంటనే ఆ వీధి చివరనున్న మాణిక్యం మేనమామ దగ్గరకు తీస్కెళ్ళాడు సుబ్బారావు. అతను డాక్టర్ అవడంతో ఖర్చుండదని ఎప్పుడు ఏ నొప్పి అయినా అతని దగ్గరకే వెళుతుంటారంతా.

అన్ని పరీక్షలు చేసి... "సరిగ్గా సమయానికి తీసుకొచ్చారు... పోషకాహార లోపంవల్ల, నీరసం, విపరీతమైన ఒత్తిడి వల్ల ఇలా అయ్యింది. ఇప్పటికైనా సరైన పౌష్టికాహారం తీసుకుని, రెస్ట్ తీసుకోక పోతే తర్వాత జీవితాంతం బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి ఉంటుంది" అన్నాడాయన.


అమ్మో... అలా అయితే ఇంట్లో పని మనిషికి, వంటమనిషికి జీవితాంతం ఎంత ఖర్చు..? అయ్య బాబోయ్.. ఇప్పుడు మంచిగా ఆహారం పెట్టి ఏదో... సుఖంగా కష్టం కలగకుండా.. చూసుకుంటే చాలు... అమ్మో పదిరూపాయల కరెంట్‌కి చూసుకుంటే పదివేలు ఖర్చయ్యేలా ఉంది అనుకుంటూ... 'తప్పయ్యిందే మాణిక్యం' అనుకున్నాడు.

***

అలా చెప్పమని డాక్టర్‌కి మాణిక్యమే చెప్పిన విషయం అతనికి తెలియదు సుమా! ★




అయ్యో.. సారీ నండీ...! క్యాండిల్ బదులు
సీమటపాకాయ పెట్టినట్టున్నాను!
ఢాం


...ఈ మానవులు కాల్చుచున్న భూచక్రములు వెలుగులు విరజిమ్ముతూ.. భలే ఉన్నాయి కదా నాథా..! మీరు వాటిని వేలికి ధరించిన బాగుండునేమో!



ఉల్లిబాంబులు కాదోయ్! నిజం ఉల్లిగడ్డలే!
ధరలు మండుతున్నాయి కదా!
ఢామ్
ఢామ్


ఓసి నీ భయం మంటెట్టా...
కాస్త చూసి కాల్చవే లక్ష్మీబాంబును!

ఢాం... ఢాం ...


నాని గాడు టపాకాయలు కావాలంటున్నాడండీ..!!
మెజీషియన్
ఢాం...
ఢాం...
ఢాం...


లవర్స్ పార్కు
నీకో రోజు పెడ్తానన్న ప్రేమపరీక్ష ఇదే గోపీ... దీన్ని పేలిస్తే నువ్వు నెగ్గినట్టే..!!


సైంటిస్టు


తెలుగు పండితుడు
!!

తెలుగులోకి తర్జుమా కానున్న ప్రభుత్వ చట్టాలు

రాష్ట్ర ప్రభుత్వ చట్టాలను తెలుగులోకి అనువదించి 'ఆంధ్రప్రదేశ్ గెజిట్టు సాధారణ సంచిక' లో ప్రచురించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు వెలువరించింది. ఇందుకు రాష్ట్ర న్యాయశాఖ ద్వారా సెప్టెంబర్ 26వ తేదీన ఉత్తర్వు (జీ.వో. ఎం.ఎస్. నం.128) జారీ చేసింది. ఇప్పటికే మన రాష్ట్రంలో అమలులో ఉన్న చట్టాలతో పాటు గెజిట్టు ప్రచురణలన్నీ తెలుగులో తర్జుమా చేసి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు జీవోలో వివరించింది.

ఆంధ్రప్రదేశ్ అధికార భాషాచట్టం - 1966 (లోని 9వ ఎ.పి.చట్టం) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదం 1 ప్రకారం ఈ కింది చట్టాల

GOVERNMENT OF ANDHRA PRADESH

LAW (D) DEPARTMENT

G.O.Ms.No. 128 **Dated: 26th September 2013**

ORDER:

The Following Notification shall be published in English and Telugu Languages in the Andhra Pradesh Gazette Extraordinary issue. The translation in Telugu of the State Acts mentioned in the appendix to this notification shall be published in Part IV-C Extraordinary of the Andhra Pradesh Gazette.

NOTIFICATION

Under sub-section (1) of Section 6 of the Andhra Pradesh Official Language Act, 1966 (Act 9 of 1966), the Governor of Andhra Pradesh hereby authorizes the publication of the translations in the Telugu Language of the State Acts mentioned in the Appendix to this Notification, in the Extraordinary issue of the Andhra Pradesh Gazette so that the said translation shall be deemed to be the authoritative text of these Acts in the Telugu Language.

APPENDIX

1. The Andhra Pradesh Appropriation Act, 2012 (Act No. 1 of 2012)
2. The Andhra Pradesh Appropriation (No.2) Act, 2012 (Act No. 2 of 2012)
3. The Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Act, 2012 (Act No. 3 of 2012)

ను తెలుగులోకి అనువదించనున్నట్లు జీవోలో తెలిపింది. ఆంధ్రప్రదేశ్ వినియోజన చట్టం - 2012, అవినీతి చర్యల నిరోధక చట్టం, సహకార సంఘాల (సవరణ) చట్టం, అబ్కారీచట్టం, జీతాలు, పెన్షన చెల్లింపులు, విలువ ఆధారిత పన్ను సవరణ చట్టాలు, న్యాయ విశ్వ విద్యాలయ (సవరణ) చట్టం మొదలైనవి తెలుగులోకి అనువదించనున్నట్లు జీవోలో క్షుణ్ణంగా పేర్కొంది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

68,818 మంది వికలాంగులకు పెన్షన్లు మంజూరు

రాష్ట్రంలోని 68,818 మంది కొత్త వికలాంగులకు నెలవారీ సామాజిక భద్రత పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా సెప్టెంబర్ 27వ తేదీన రెండు ఉత్తర్వులు (జీ.వో. ఆర్.టి. నం. 1527, 1528) జారీ చేస్తూ గతంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ను పరిశీలించి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది.

నిజానికి గత జులై 16వ తేదీ వరకు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమాల్లో వచ్చిన దరఖాస్తుల ప్రకారం 58,189 మంది కొత్త వికలాంగులకు నెలవారీ పెన్షన్లు అందుతాయి. వీరితో పాటు గతంలో పెన్షన్‌లు కోల్పోయి, 'సదరమ్' ద్వారా ఎంపికయిన మరో 10 వేల

GOVERNMENT OF ANDHRA PRADESH

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (RD.I) DEPARTMENT

G.O.RT.No. 1527,1528 **Dated: 27th September 2013**

ORDER:

In the reference third read above, the Government issued certain guidelines for evaluation of various disabilities and procedure for certification to the persons with disabilities for concessions and other benefits and for taking action for producing of false certificates in respect of the claims for reservation etc.

2. In the reference fourth read above, Government have introduced a Software for Assessment of Disability for Access, Rehabilitation and Empowerment" (SADAREM) for assessment of the disability percentage and also issued certain guidelines for effective implementation of the above Software. The District Collectors have been directed to make available the Software developed and to take up assessment of the disabled persons and issue the certificates and ID cards on saturation mode.

3. In the reference fifth read above, the Chief Executive Officer, Society for Elimination of Rural Poverty, Hyderabad has requested the Government

619 మంది వికలాంగులకు సామాజిక భద్రత పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు (జీ.వో. నం.1527) లో వివరించింది. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో సెర్ప్ సి.ఇ.వోను ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

3,025 పోస్టుల భర్తీకి జీవో జారీ

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 3,025 పోస్టులను నేరుగా భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఉత్తర్వు వెలువరించింది. దీని కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి సెప్టెంబర్ 30వ తేదీన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం.262) జారీ చేస్తూ ఈ పోస్టుల నియామకాల ప్రక్రియ మూడు విధాలుగా జరుగుతుందని వివరించింది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ (ఎ.పి.పి.ఎస్.సి.) ద్వారా నేరుగా 287 పోస్టులు వివిధ కేటగిరీల్లో భర్తీ అవుతాయి. ఈ ప్రక్రియలో సెక్రటేరియట్ స్థాయిలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 50, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో 46 బిల్లు కలెక్టర్ పోస్టులు, 15 రెవెన్యూ ఆఫీసర్ పోస్టులు, 46 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, రెవెన్యూ శాఖలో సబ్ -రిజిస్ట్రార్ (గ్రేడ్ -11) పోస్టులు, 24, ఇతర శాఖల్లో మరికొన్ని పోస్టులు నేరుగా భర్తీ అవుతాయని జీవోలో పేర్కొంది.

అలాగే డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ ద్వారా 1,462 పోస్టులు భర్తీ చేయనున్నట్లు జీవోలో తెలిపింది. వీటిలో ఉన్నత విద్యా శాఖకు సంబంధించి, ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, ఖాదీగ్రామోద్యోగ మహా విద్యాలయ పోస్టులు, ఆర్డీసీకి సంబంధించిన వివిధ కేటగిరీల పోస్టులు భర్తీ అవుతాయని జీవోలో పేర్కొంది. ఇక జిల్లా ఎంపిక కమిటీ ద్వారా 1,276 టీచర్ పోస్టులు, స్కూలు అసిస్టెంట్ పోస్టులు, మొదలైనవి నేరుగా భర్తీ చేయనున్నట్లు జీవోలో వివరించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

GOVERNMENT OF ANDHRA PRADESH

FINANCE (SMPC-I) DEPARTMENT

G.O.Ms.No. 262 **Dated: 30th September 2013**

ORDER:

1. In the G.O. first read above the General Administration (Services-A) Department issued orders adopting an annual calendar for recruitments and prescribed a schedule for estimation and notification of vacancies for recruitment. It was ordered that all departments should follow this schedule. In the G.O. second and fourth read above orders were issued according permission to fill (57,304) vacancies in different categories including the categories that are classified as Group-I, Group-II and Group-IV Services, other gazetted, non-gazetted and technical categories in various departments through direct recruitment by the relevant recruiting agencies. Several secretariat departments have sent further proposals for filling vacancies in various categories meant for direct recruitment in the departments and institutions under their administrative control

---

సెల్‌టవర్ ఏర్పాటుకు ఇంటి ఓనర్ ఎన్.ఓ.సి. చాలు !

గ్రామ పంచాయతీల పరిధుల్లో సెల్‌టవర్ల నిర్మాణంలో లోగడ జారీ చేసి నిబంధనల్లో స్వల్పంగా మార్పులు చేసి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నవరించిన ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా సెప్టెంబర్ 24వ తేదీన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం. 420) జారీ చేసింది.

ఇక నుంచి గ్రామాల్లో భవనాలపై సెల్‌ఫోన్, ఇతర టెలీకాం సంబంధిత టవర్లను ఏర్పాటు చేయాలంటే భవన యజమానుల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్.ఓ.సి) మాత్రమే విధిగా దరఖాస్తుతో జత చేయాలని జీవోలో సూచించింది. అయితే చుట్టు పక్కల భవనాల యజమానుల నుంచి ఎన్.ఓ.సి. అవసరం లేదని జీ.వో. లో స్పష్టం చేసింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

GOVERNMENT OF ANDHRA PRADESH

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (PTS.IV) DEPARTMENT

G.O.Ms.No. 420 **Dated: 24th September 2013**

ORDER:

The appended Notification will be published in an Extraordinary Issue of the Andhra Pradesh Gazette, dt.25.9.2013.

2. The Commissioner, Printing Stationary and Stores Purchase, Hyderabad is requested to furnish 100 copies of the Notification to Government immediately.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

V.NAGI REDDY
PRINCIPAL SECRETARY TO GOVERNMENT(PR)

To
The Commissioner, Printing, Stationery and Stores Purchase,
Chanchalguda, Hyderabad (With a request to publish the
Gazette Notification and furnish 100 copies to Government immediately)

Copy to:
The Commissioner, Panchayat Raj & Rural Employment ,A.P., Hyderabad
All the District Collectors in the State
All the Chief Executive Officers, Zilla Parishads in the State
All the District Panchayat officers in the State
Sri J.Nagaraju,TAC Member, Hyderabad Telecom District, BSNL, Hyd.,A.P.
P.S to Special Secretary to CM
P.S to Minister (PR&RWS)
P.S to Principal Secretary (PR)

రోడ్డు ప్రమాద బాధితులకై కొత్త పైలెట్ ప్రాజెక్టు

GOVERNMENT OF ANDHRA PRADESH

TRANSPORT, ROADS & BUILDINGS (SER.IV) DEPARTMENT

G.O.Rt.No. 91 **Dated: 26th September 2013**

O R D E R :

In the reference 1st read above, the Secretary General, General Insurance Council, Mumbai has stated that the G.I Council has commissioned a Consultant to study the problem and to suggest strategies to co-ordinate and improve efforts with regard to Road Safety, provision of ambulances, incidence management, traffic aid posts and medical aid facilities, for implementing the

హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు ఉన్న జాతీయ రహదారి 9 (కొత్త ఎన్.హెచ్.65) మీద వాహన ప్రమాద బాధితుల కోసం అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కొత్తగా పైలెట్ ప్రాజెక్టును అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు గాను రాష్ట్ర రోడ్డు రవాణా, భవనాల శాఖ సెప్టెంబర్ 26వ తేదీన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం.91) విడుదల చేస్తూ ఈ సేవలు 2013 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2015 మార్చి 31వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని వివరించింది.

ముంబైకి చెందిన జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ (జి.ఐ.సి.) అధ్వర్యంలో అమలయ్యే పైలెట్ ప్రాజెక్టులో భాగంగా రోడ్డు భద్రత, ప్రమాదాలు జరిగితే సత్వరం అంబులెన్స్‌లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు, వైద్య సేవలు కల్పించడం వంటివి తక్షణ సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని జీవోలో తెలిపింది. ఈ ప్రయోగాత్మక సేవా కార్యక్రమానికి అయ్యే ఖర్చును జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ భరిస్తుందని జీవోలో పేర్కొంది.

ప్రజా సేవలో భాగంగా అమలవుతున్న ఈ ప్రాజెక్టు కోసం జి.ఎం.ఆర్.హైదరాబాద్, విజయవాడ, ఎక్స్‌ప్రెస్‌వే ప్రయివేట్ లిమిటెడ్, స్వర్ణటోల్‌వే ప్రయివేట్ లిమిటెడ్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్.హెచ్.ఎ.ఐ.) పోలీసు, రవాణా, ఆరోగ్య శాఖలు నిరభ్యంతర పత్రాలు జారీ చేసినట్లు జీవోలో తెలిపింది.

ఇరవై నెలల పాటు అమలు జరిగే ప్రమాద బాధితుల అత్యవసర సేవల నిర్వహణకు వీలుగా అదనపు సిబ్బంది రూపంలో స్పెషల్ పోలీసు అఫీసర్లను నియమించాలని జీవోలో రోడ్డు భద్రతా విభాగం అదనపు డి.జి.పీ, డి.జి.పి.ని ఆదేశించింది. అంతేకాక, కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 1033 నంబర్‌తో టోల్ నంబర్ పెట్టాలనీ, వాహన ప్రమాదాల నివారణచర్యల్లో భాగంగా స్పీడ్‌గన్ టెస్టులు, మద్యపాన పరీక్షలు, సామర్థ్యానికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లే వాహనాలను తనిఖీ చేయాలని జీవోలో సూచించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి)

☆

ఎ.పి. జెన్‌కోకు అదనంగా 1105 పోస్టులు మంజూరు

GOVERNMENT OF ANDHRA PRADESH

FINANCE (SMPC-I) DEPARTMENT

G.O.Ms.No. 266 **Dated: 1st October 2013**

O R D E R :

The Energy Department has proposed for sanction of 1105 posts (Engineering 458, O&M workmen 530, Accounts 66, P&G 14, fire fighting Staff 37) in the Andhra Pradesh Generation Corporation for operation and maintenance of new power projects. The Department has stated that all expenses towards manpower cost will be completely borne by APGENCO from its internal resources. The proposal has also been recommended by the Public Enterprises Department.

2. Government after careful examination of the proposal of the Energy Department hereby accord sanction for creation of 1105 additional posts in APGENCO for operation and maintenance works of the new power projects as detailed below.

ఎ.పి. జెన్‌కోలో 2012-13 సంవత్సరానికి వివిధ కేడర్లలో అదనంగా కొత్తగా 1105 పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర అర్థిక శాఖ నుంచి అక్టోబర్ ఒకటో తేదీన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం.266) జారీ చేస్తూ ఇంధన శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకుని పోస్టులు సృష్టించినట్లు స్పష్టం చేసింది.

అర్థిక శాఖ అమోదించిన ఈ పోస్టుల్లో ప్రధానంగా డివిజనల్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పోస్టులు 26, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పోస్టులు 92, అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు 187, సబ్ -ఇంజనీర్ పోస్టులు 70, జూనియర్ అకౌంట్స్ అఫీసర్ పోస్టులు 28, ప్లాంటు అటెండెంట్ పోస్టులు 150, జూనియర్ ప్లాంటు అటెండెంట్ పోస్టులు 330, వంటి వాటితో కలిపి మొత్తం 43 కేడర్లలో పోస్టుల నియామకాలు జరుగుతాయి. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు, ఏ పోస్టుకు ఎంత పేస్కేలు ఉంటుందన్న వివరాలను పట్టిక రూపంలో జీవోలో పొందుపరచింది. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో ఇంధన శాఖను అదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి)

☆

కుడి ఎడమైతే . . .



గోరంత దీపాలు

చీకట్లను పోకార్చి
వాకిట్లో వెలిగే దివ్వెలు
దానవతను నిరసించే
మానవతా చిరునవ్వులు !

శ్వేత జిలుగులు వెదజల్లే
చిచ్చుబుడ్ల విలాసం



అవినీతిని పారద్రోలే
అంతరంగాల వికాసం !

తళతళ మెరుపులీనే
కాకరపూవొత్తులు
మిల మిల ఊసులాడే
నవోషస్సు గుర్తులు !

చిటపట చిందులాడే
సీమ టపాకాయలు
చిరుపాపల చేతుల్లో
మరు మల్లెల ఛాయలు !

ఆకాశంలో అందగించే
రంగు రంగుల తారజువ్వలు

మనోవనిలో వికసించే
సౌజన్య సుకుమార జాజి పువ్వులు!
పుడమిని స్పర్శించే
భూచక్ర భ్రమణచందం
ఆనంద డోలికలూగే
అనురాగ రాగబంధం !

విజయ విహారంలో విష్ణుచక్రాలు
విరిసే వింత వింత కాంతులు
సాత్రాజితీ కరకమలాలలో
పరాక్రమించే శరజాల పూబంతులు !

మతాతీత మతాబులు
మమతలీను వెలుగు విరులు
సీమంతుల దరహాసాలలో
చిగురించిన ఆశల సిరులు !!

– సి. కామేశ్వరరావు

☆ విద్యాభ్యాసంలో ఏఏ అంశాలను గుర్తించడానికి, నేర్చుకోవడానికి పిల్లవాడు ఇబ్బంది పడుతున్నాడో గుర్తించగల్గితే– తగుజాగ్రత్తలు తీసుకోవచ్చు వారికి అర్థమయ్యే రీతిలో బోధన చేయించేందుకు విడిగా ఇంటివద్ద వీరికి ప్రత్యేక శ్రద్ధవహించాలి.

☆ డిస్లెక్సియా అనే సమస్య పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మనస్తత్వ శాస్త్రవేత్తలకు అందరికీ సంబంధించిన విషయం. దీనిని అరికట్టడానికి అందరూ కలిసి కృషి చేయాలి.

☆ వీరికి గ్రహణశక్తి నియంత్రణ చికిత్స (కాగ్నిటివ్ కంట్రోల్ థెరపి) అనే పద్ధతి మంచిది. ఈ సమస్యగల పిల్లల్లో దృశ్య, శ్రవణ ఇంద్రియ జ్ఞాన పరంగాను, భాషా వ్యక్తీకరణలోను ఇబ్బందులు ఎదుర్కొంటారు. దీనికి విరుగుడుగా స్పర్శేంద్రియ వినియోగంలో తర్ఫీదు ఇవ్వడమే గ్రహణ శక్తి నియంత్రణ చికిత్సలో కీలక పాత్ర పోషిస్తుంది.

☆ అంటే అంకెల ద్వారా కూడికలు నేర్పే పద్ధతిగాక దృశ్యపరంగా సహాయక సాధనాలతో కూడిక నేర్పాలి. ఉదాహరణకు 3+4ను కూడాలంటే మూడు ఎర్రబంతులు, నాలుగు ఎర్రబంతులను తీసుకుని కూడికలు నేర్పాలి.

☆ డిస్లెక్సియా సమస్య తీవ్రంగా ఉన్నవారికి స్పర్శ సహాయంతో విద్యా బోధన చేయాలి. అంటే అక్షరాలు, అంకెలను తడిమిచూస్తూ నేర్చుకోవాలి.

☆ ఉపాధ్యాయుడు ఈ సమస్యగల పిల్లలతో అనునయంగా మాట్లాడాలి. నల్లబోర్డుపై అక్షరాలు స్పష్టంగా, విడిగా, పెద్దవిగా రాయాలి. ఇతరుల కన్నా వీరికి వాటిని రాసుకునేందుకు ఎక్కువ గడువు ఇవ్వాలి. హోమ్ వర్కు తక్కువగా ఇవ్వాలి. వీరి నోట్ పుస్తకాలపై ఎర్ర ఇంకుతో ఏ విధమైన రిమార్కులు రాయకూడదు.

పరిశోధనలు

☆ 'డిస్లెక్సియా' సమస్య నుండి బయటపడడం పై కావలసినంత పరిశోధనలు జరుగుతున్నాయి.

☆ 'డిస్లెక్సియా' కు గురైన వారు వారంతట వారే కాలంగడిచే కొద్దీ కోలుకుంటున్నారు.

☆ అయితే కొంతమందిలో కోలుకున్నా వయసు పెరుగుతున్న కొద్దీ మళ్లీ దాని ఇబ్బందుల్లో ఇరుక్కుంటున్నారు.

☆ అధిక రక్తపోటు, ఊబకాయం వంటి రుగ్మతల మాదిరి డిస్లెక్సియా కూడా ఒక రుగ్మతని కొంతమంది పరిశోధకులు భావిస్తున్నారు.

☆ ఆడుతూ, పాడుతూ చదువుకునే పద్ధతికి బదులు చదువును కఠినాతి కఠినంగా మార్చి వేసే ప్రస్తుత పద్ధతికి మూల్యంగా ఈ 'డిస్లెక్సియా' తయారవుతోందని మరికొంత మంది పరిశోధకుల వాదన.

ఎందరో గొప్పవారు!

☆ ప్రపంచంలోని ఎందరో గొప్పవారు తమ బాల్య స్థితిలో డిస్లెక్సియా పీడితులే.

☆ ఉదాహరణకు థామస్ ఆల్వా ఎడిసన్, ఐన్‌స్టీన్ వంటి శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు, సినీగాయకులు, నటులు పలువురు బాల్య స్థితిలో డిస్లెక్సియా పీడితులే.

☆ అమెరికా పూర్వపు అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్, ఫెయిరీ టేల్స్ రాసిన కథకుడు క్రిస్టియన్ యాండర్సన్, ప్రసిద్ధ శిల్పి ఆగస్టె రోడిన్, అమెరికా సేనాపతి జనరల్ జార్జి ఎస్. పాటన్ వంటి వారెందరో ఈ డిస్లెక్సియా బాధితులే.

☆ ఈ సమస్యలో ఇరుకున్న వారంతా మొగ్గదశలో వున్న మేధావులని పొరబాటు పడకూడదు.

☆ ఈ సమస్యను ఎదుర్కొంటున్న పిల్లలు అందరూ భావిస్తున్నట్లు మందబుద్ధులు కారని గుర్తుంచుకోవాలి.

☆ డిస్లెక్సియా బాధితులను శారీరక, మానసిక వైకల్యం గలవారు గానో, మానసిక రుగ్మతలు గల వారిగానో భావించకూడదు. ఇదొక సమస్య మాత్రమే అని గమనించాలి అంటున్నారు నిపుణులు

– సి.వి. సర్వేశ్వరశర్మ

పద్మావతీ మెడికల్ కాలేజీకి రూ. 182 కోట్లు మంజూరు

GOVERNMENT OF ANDHRA PRADESH

HEALTH, MEDICAL & FAMILY WELFARE (E1) DEPARTMENT

G.O.Rt.No. 1171 **Dated: 3rd October 2013**

O R D E R :

In the letters 2nd read above, the Director, Sri Venkateswara Institute of Medical Sciences, Tirupathi has requested the Government to issue revised / revalidated Essentiality Certificate in favour of SVIMS, Tirupathi to establish Sri Padmavathi Medical College for Women at Tirupathi with an intake capacity of 150 seats under the management of SVIMS, Tirupathi. Basing on the proposal of the Director, SVIMS, Tirupathi, the Government have issued revised / revalidated Essentiality Certificate Dated: 17/09/2013 in favour of SVIMS, Tirupathi to start Sri Padmavathi Medical College for Women at Tirupathi with an intake capacity of 150 seats under the management of SVIMS, Tirupathi.

In the letter 3rd read above, the Executive Officer, Tirumala Tirumala Devasthanams, Tirupathi has reported that in the Government Memo. 1st read above, the Director, SVIMS and the Executive Officer, TTD have been requested to prepare a suitable model for the proposed Sri Padmavathi Medical College that

తిరుపతిలోని శ్రీ పద్మావతి వైద్య కళాశాలలో కనీస వసతులను మెరుగు పరచేందుకు రూ.182.11 కోట్లు కేటాయించేలా పాలనా పరమైన అనుమతిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా అక్టోబర్ 3వ తేదీన (జీ.వో. ఆర్.టి. నం. 1171) జారీ చేస్తూ ఈ మహిళా వైద్య కళాశాలకు గత సెప్టెంబర్‌లో 150 ఎం.బి.బి.ఎస్. సీట్లు మంజూరైనందున అందుకు తగినట్లు వసతుల కల్పనకు చర్యలు గైకొనాలని వివరించింది.

కేటాయించిన నిధుల నుంచి కాలేజీ భవనాలు, హాస్పిటల్ భవనాలు, రెసిడెన్షియల్ క్వార్టర్ల భవనాలకు రూ. 103 కోట్లు వెచ్చించాలని జీవోలో పేర్కొంది. అలాగే ఓవర్ హెడ్ నీటి ట్యాంకు, తాగునీటి వసతి, విద్యుదీకరణ, అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు, ఉద్యాన వనాలు, ప్రహరీ గోడలు, ఇతర సౌకర్యాలకు గాను రూ. 31 కోట్ల 11 లక్షలు, ఫర్నీచర్, ల్యాబ్ పరికరాల కోసం రూ. 48 కోట్లు కేటాయించినట్లు జీవోలో వివరించింది. శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

అటవీశాఖలో 3 విడతలుగా పోస్టుల భర్తీ

GOVERNMENT OF ANDHRA PRADESH

FINANCE (SMPC_I) DEPARTMENT

G.O.Ms.No. 284 **Dated: 11th October 2013**

O R D E R :

The EFS&T Department in the references read above have reported that the protection of forests against illicit felling, encroachment, forest fires, poaching of wild animals, illegal quarrying and mining, theft of gene pool material etc., is becoming increasingly difficult in view of large areas of jurisdictions of the Beats, Sections and Ranges, and increasing biotic pressure. Further the department had informed that there is an immediate need to sanction Asst. Beat Officer posts in Telagana Region Forest Beats. The EFS&T Dept., have therefore requested to sanction of 3820 additional Front-line staff posts, including 1184 Asst. Beat Officer posts for Telangana Region in order to ensure effective forest protection.

2. After careful examination of the proposal of the department and keeping in

రాష్ట్ర అటవీశాఖలో మూడు విడతలుగా వివిధ కేటగిరీల్లో సిబ్బందిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి అక్టోబర్ 11వ తేదీన ఉత్తర్వులు (జీవో.ఎం.ఎస్.నం. 284) విడుదల చేస్తూ ప్రస్తుత (2013-14) ఆర్థిక సంవత్సరంలో నేరుగా 1274 పోస్టులు భర్తీ చేయాలని అనుమతి ఇచ్చినట్లు స్పష్టం చేసింది.

అడవుల్లో వన్యప్రాణులను అక్రమంగా వేటాడం, కలప, ఇతర అటవీ ఉత్పత్తుల అక్రమ రవాణా వంటి కార్యకలాపాలు తీవ్రంగా జరుగుతున్నందున స్మగ్లర్లను, దొంగలను అరి కట్టేందుకు 3,820 పోస్టులు మంజూరు చేయాలని రాష్ట్ర అటవీశాఖ అధికారులు పంపిన విజ్ఞప్తుల ప్రకారం ఈ నియామకాలకు అనుమతి ఇచ్చినట్లు జీవోలు పేర్కొంది. ఈ నేపథ్యంలో తొలి విడతగా ప్రస్తుత సంవత్సరం ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ పోస్టులు 40, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 200, ఫారెస్టు బీట్ ఆఫీసర్ పోస్టులు 534, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులు 500 నేరుగా భర్తీ చేయాలని జీవోలో సూచించింది. వచ్చే (2014-15) ఆర్థిక సంవత్సరం 1273 పోస్టులనూ, 2015-16 ఆర్థిక సంవత్సరంలో 1273 పోస్టులను అవే కేటగిరీల్లో నేరుగా భర్తీ చేయాలని జీవోలో ఉన్నతాధికారులను ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

విద్యుత్తు సంస్థ బలోపేతానికి 88 కొత్త పోస్టులు

విద్యుత్తు సంస్థలో వివిధ కేటగిరీలలో 88 కొత్త పోస్టులను నియమించి, పునర్ వ్యవస్థీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ ద్వారా సెప్టెంబర్ 26న ఉత్తర్వు (జీ.వో. ఎం.ఎస్. నం.261)లు జారీ చేస్తూ విద్యుత్తు సౌధ, ఎ.పి. ట్రాన్స్‌కోల పని సామర్థ్యాన్ని మెరుగు పరచాలన్న దృష్ట్యా కొత్త పోస్టు సృష్టించినట్లు పేర్కొంది.

ఇంధన శాఖ పంపిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి చీఫ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పోస్టు ఒకటి, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పోస్టులు పది, డివిజనల్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పోస్టులు 47 భర్తీ చేయాలని

GOVERNMENT OF ANDHRA PRADESH

FINANCE (SMPC-I) DEPARTMENT

G.O.Rt.No. 261 **Dated: 26th September 2013**

ORDER:

The Energy Department have stated that the Chairman & Managing Director, Transmission Corporation of Andhra Pradesh Limited (APTRANSCO) has sent proposals for creation of 88 new posts in different categories in Engineering, P&G, Accounts and O&M Services for restructuring of circles to be coterminous with the districts and strengthening of Vidyuth Soudha and field in Transmission Corporation of Andhra Pradesh Limited in his letter first read above. The Energy

నిర్ణయించినట్లు జీవోలో పేర్కొంది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) పోస్టులు 3, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (టెలీకాం) పోస్టులు 4, పర్సోనల్ ఆఫీసర్ పోస్టులు 9, అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులు 3, ఫోర్‌మన్ గ్రేడ్2 పోస్టులు 5, లైన్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు 6 భర్తీ చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు జీవోలో వివరించింది. ఈ పోస్టులకు సంబంధించిన నెలసరి వేతనాల పేస్కేల్ల వివరాలను జీవోలో పట్టిక రూపంలో పొందుపరచింది. వేతనాల చెల్లింపులను, ఇతరత్రా అయ్యే ఖర్చులను ఎ.పి. ట్రాన్స్‌కో భరిస్తుందని జీవోలో సూచించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

బోర్డు డైరెక్టర్ల భర్తీకి వయో పరిమితి తగ్గింపు

రాష్ట్ర విద్యుత్తు సంస్థలో బోర్డు డైరెక్టర్ల నియామకంలో వయోపరిమితిని సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు వెలువరించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం.54) రాష్ట్ర ఇంధన శాఖ సెప్టెంబర్ 26న జారీ చేస్తూ ఎ.పి. ట్రాన్స్‌కో, ఎ.పి. జెన్‌కో, డిస్కంల బోర్డు డైరెక్టర్ల నియామకాలకు మాత్రమే ఈ సడలింపు పరిమితమని పేర్కొంది.

డైరెక్టర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోదలచిన వారు తమ వయస్సు నోటిఫికేషన్ విడుదలైన నాటికి 62 సంవత్సరాలు నిండరాదని జీవోలో స్పష్టం చేసింది. ఇంతవరకు విద్యుత్తు సంస్థల పాలకమండళ్లలో డైరెక్టర్ల నియామకానికి వయస్సు పరిమితి 65 సంవత్సరాలు ఉండేది.

GOVERNMENT OF ANDHRA PRADESH

ENERGY (POWER-III) DEPARTMENT

G.O.Ms.No.54 **Dated: 26th September 2013**

ORDER:

Government after careful examination of the matter hereby decided to make the following amendment to the orders issued in G.O.Ms.No.18, Energy (Pr.III) Department on 14.5.2012 and as subsequently amended from time to time.

AMENDEMENT

In the said G.O in para 1, under the heading "III Process of selection of eligible persons" under the sub-heading "B. Age of the applicant and appointee", the following shall be substituted, namely:-

"The applicant shall not be more than sixty two (62) years of age as on the date of notification".

The Chairman & Managing Directors / Managing Director of the APTRANSCO / DISCOMs / APGENCO shall take necessary action accordingly.

వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో ఎ.పి. ట్రాన్స్‌కో, డిస్కం, ఎ.పి. జెన్‌కో సి.ఎం.డి.లు, ఎం.డి.లను ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

ఎన్.ఎఫ్.బి.ఎస్. సాయం రూ.20 వేలకు పెంపు

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్.) లో రాష్ట్రంలోని నిరుపేదలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని పెంచి మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం. 424) అక్టోబర్ 8న జారీ చేస్తూ ఆర్థిక సహాయాన్ని రూ.5 వేల నుంచి రూ. 20 వేలకు పెంచినట్లు స్పష్టం చేసింది.

2012 అక్టోబర్ 18వ తేదీ నుంచి పెంచిన మొత్తం మంజూరు చేసేలా అమలవుతుందనీ, మరణించిన ప్రధాన పోషకుని వయస్సు 18 ఏళ్లకు తగ్గకుండా అరవై ఏళ్లకు లోబడి ఉండాలని

GOVERNMENT OF ANDHRA PRADESH

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (RD.II) DEPARTMENT

G.O.Rt.No. 424 **Dated: 8th October 2013**

ORDER:

The Government of India, during the year 1995-1996, introduced a programme called National Social Assistance Programme (NSAP) in which one of the components is National Family Benefit Scheme (NFBS). Under National Family Benefit Scheme on the death of any primary bread earner of a family within the age group of 18-64 years the surviving head of the household is entitled for a benefit of Rs.10,000 and the household should be Below Poverty Line.

2. Government of India, in the reference first read above, has provided requisite flexibility in the choice and implementation of the Schemes under NSAP. As per the flexibility given by Government of India, Government of Andhra Pradesh vide the reference second read above, issued orders to change the extent of financial assistance from Rs.10,000/- to Rs.5,000/- to each family under

జీవోలో వివరించింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారై ఉండి, వీరి కుటుంబాలలోని ఒకరు లేదా అంతకు మించి మైనర్ పిల్లలు వికలాంగులై ఉండాలనీ, లేదా ఒక బాలిక మాత్రమే ఉన్న కుటుంబం ఈ ఎన్.ఎఫ్.బి.ఎస్. పథకంలో దరఖాస్తు చేసుకోవాలని జీవోలో సూచించింది. ఇవేకాక లబ్ధిదారులకు ఉండాల్సిన ఇతర అర్హతల వివరాలను కూడా జీవోలో విపులంగా పొందుపరచింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

రూ.20 కోట్లతో సర్కారు భూముల పరిరక్షణ చర్యలు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2013-14) రూ.20 కోట్లు మంజూరు చేసేందుకు పాలనాపరమైన అనుమతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ద్వారా అక్టోబర్ 3న ఉత్తర్వులు (జీ.వో. ఆర్.టి. నం.1481) జారీ చేస్తూ ప్రభుత్వానికి చెందిన విలువైన స్థలాలు కబ్జా కాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు ఈ నిధులు వెచ్చించాలని స్పష్టం చేసింది.

రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలలో ఉన్న విలువైన ప్రభుత్వ స్థలాలకు చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించడం, ఫెన్సింగు ఏర్పాటు తదితర రక్షణ చర్యలు చేపట్టాలని జీవోలో వివరించింది. వెంటనే

GOVERNMENT OF ANDHRA PRADESH

REVENUE (DA) DEPARTMENT

G.O.Ms.No.1481 **Dated: 3rd October 2013**

ORDER:

ORDER:

In the reference 1st read above, Government have issued administrative sanction orders for an amount of Rs.10,00,00,000 (ten crores) to the Special Chief Secretary and Chief Commissioner of Land Administration, Andhra Pradesh, Hyderabad, from the provision of Non-plan i.e., 9,00,00,000 (Nine crores) as additional funds and 1, 00,00,0000 (one crores from the B.E. provision 2013-14 in relaxation of quarterly regulations and treasury control orders.

2. In the reference 2nd read above, the Special Chief Secretary and Chief Commissioner of Land Administration, Andhra Pradesh, Hyderabad, has stated that sanction of funds were allocated among all the districts proportionately to their requirements and the Collectors have utilized the funds to the maximum extent except in some cases in Andhra and Rayalaseema Areas due to strike. The Collectors have furnished their additional requirement to a tune of nearly Rs.40.00 Crores to complete the works which are identified and to complete the drive, as these works cannot be left midway and land safeguarded will be a very valuable resource of the Government. Therefore he has requested the Govt., to release additional funds of Rs.40.00 Crores for protection of Government Lands.

3. In the reference 3rd read above, Finance Department have issued B.R.O. to the Special Chief Secretary and Chief Commissioner of Land Administration, Andhra Pradesh, Hyderabad, for an amount of Rs. 20,00,00,000 (Twenty crores) to wards protection of Government lands in relaxation quarterly regulations and treasury control orders duly obtaining the supplementary grant during the year 2013-14 under the following head of account. under MH. -2053 – Dist. Administration, MH.800 – Other Expenditure, SH. (04) – Protection of

తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో భూపరిపాలన విభాగం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, చీఫ్ కమిషనర్‌ను ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

అమావాస్య చీకట్లను పారద్రోలి వెలుగులను ప్రసారం చేసే శుభ సందర్భం దీపావళి. లోకంలోను, మనసులలోనూ కాంతిని నింపి ఆనందమయం చేస్తుంది కనుకనే దివ్య దీపావళి అయింది. అందరూ చేసుకునే పండుగ అయింది. అన్ని సంప్రదాయాల వారూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారీ పండుగని. దీనికి ప్రధాన కారణంగా నరక చతుర్దశిని పేర్కొంటారు. ఆ కథ అందరికీ తెలిసిందే!

దీపావళి జరుపుకోవటానికి ముందు రోజు అంటే ఆశ్వయుజ కృష్ణ చతుర్దశి నాడు శ్రీ కృష్ణుడు నరకాసురుని సంహరించాడు. నరకాసురుని పై యుద్ధానికి వెడుతున్నపుడు శ్రీ కృష్ణునితో పాటు సత్యభామ కూడా బయలు దేరింది. కృష్ణుడు యుద్ధం చేస్తూ మూర్ఛపోతే సేద తీర్చుతూనే నరకుని యుద్ధంలో నిలువరించింది. సత్యభామ సమక్షంలోనే శ్రీ కృష్ణుడు నరకాసురుని సంహరించాడు. నరకుని పీడ వదలినందుకు మరునాడు ఆపుసేతితో దీపాలు వరుసగా వెలిగించి తమ ఆనందాన్ని భరత ఖండవాసులందరూ వ్యక్తం చేశారట! ఇది ద్వాపర యుగం చివరలో జరిగింది.

చైనాలోనూ వుంది దీపావళి

నరకుని జన్మకు బీజావాసం జరిగింది కృత యుగంలో. యజ్ఞ వరాహ రూపంలో భూదేవిని ఉద్ధరించిన విష్ణుమూర్తిని భూదేవి తనకొక కుమారుని ప్రసాదించమని కోరింది. అడిగిన సమయాన్ని బట్టి మహా బలవంతుడు, లోకకంటకుడు అయిన కుమారుడు జన్మిస్తాడని చెప్పి ఆమె కోరికను తీర్చుతాడు. భయ పడిన దేవతలు ఆమె గర్భం నుండీ శిశువు బయటకు రాకుండా నిలిపి ఉంచారు. త్రేతా యుగం కూడా గడిచి పోతోంది. భూదేవి విష్ణువుతో మొర పెట్టుకుంది. త్రేతా యుగంలో కుమారుడు జన్మిస్తాడని అభయం ఇచ్చాడు. అదే విధంగా రావణ వధానంతరం కుమారుడు జన్మించాడు. భూదేవి ఆ బాలుని పెంచమని జనకునికి అప్పజెప్పింది.

జనకుడు ఆ బాలుని 16 సంవత్సరాలు వచ్చే వరకు పెంచుతాడు. అప్పుడు భూదేవి తనతో తీసుకొని వెళ్ళింది. విష్ణువు అతడిని ప్రాగ్జ్యోతిషానికి రాజుగా చేసి ధర్మబద్ధంగా రాజ్యపాలన చేయమని, గోవులను, బ్రాహ్మణుల ను, మునులను బాధించవద్దని, లేకపోతే హాని కలుగుతుందని హెచ్చరించి వెడతాడు.

చాలా కాలం తండ్రి చెప్పినట్టే ప్రవర్తించాడు. కానీ బాణాసురుని సాంగత్యం వల్ల అతడిలో సహజంగా ఉన్న అసుర లక్షణాలు బహిర్గతమయ్యాయి. వైదిక పద్ధతికి దూరమయ్యాడు. వామాచారాన్ని అనుసరించాడు. పంచమకారాలతో తాంత్రిక ఆరాధన చేసి కామాఖ్యా దేవిని ప్రసన్నం చేసుకుని ఎన్నో సిద్ధులు పొందాడు. కాని, ఆశక్తి అంతు లేదు కదా! మరి కొన్ని సిద్ధులు సాధించటానికి దేవికి బలి ఇవ్వటం కోసం బలిష్ఠులైన రాజ కుమారులను, అందమైన రాజకుమార్తెలను తెచ్చి, బంధించి ఉంచాడు. దేవమాత అదితి కుండలాల ను, వరుణుడి ఛత్రాన్ని స్వంతం చేసుకున్నాడు.



సాధు హింస మొదలు పెట్టాడు. ద్వాపర యుగం చివరలో సంహరించబడ్డాడు. అయినా ఈనాటి వరకు తలుచుకోబడుతున్నాడు.

నరకునిది మూడు యుగాలకు విస్తరించిన 'ఘనమైన' చరిత్ర. నాలుగవది అయిన కలియుగంలో కూడా తల్లి అయిన భూదేవి కోరిక కారణంగా తలుచుకోబడుతూనే ఉన్నాడు.

సమస్తమైన సంపదలు, ఓషధులు, ఖనిజాలు భూమి నుండే ఉద్భవిస్తాయి. భూదేవి కుమారునిగా వాటినన్నిటినీ పొందే అర్హత నరకునికి ఉంది. కానీ నరకుడు ఆ అర్హతను దుర్వినియోగం చేసుకున్నాడు. సంపదలనే కాదు వెలుగుని కూడా స్వంతం చేసుకోవాలనుకున్నాడు. అందువల్ల తల్లి కళ్ళ ముందే చంపబడ్డాడు. పూర్వ జన్మలో తన కుమారుడు అయిన నరకుడు తన కళ్ళ ముందే చంపబడుతుంటే సత్యభామ అడ్డుకోలేదు, కాని విజయోత్సవ వేడుకలు తన కుమారుని పేరు మీద జరగాలని కోరింది. కనుకనే ఆ రోజు 'నరక చతుర్దశి'గా ప్రసిద్ధి పొందింది.

నరకుడు భూమి మీదనే జీవులందరికీ నరక మంటే ఏమిటో చవి చూపించాడు. ప్రాగ్జ్యోతిష మంటే ముందుగా వెలుగు ప్రసరించే దేశమని అర్థం. ఇంకెవ్వరికీ ఆ వెలుగు అందకుండా తన స్వంతం చేసుకోవాలనుకున్నాడు. మనుషులు పగలే ఇళ్ళు వదలి బయటికి రావటానికి భయపడే వారు. రాత్రి తమ ఉనికి తెలుస్తుందని దీపాలు వెలిగించుకొనే వారు కాదు. కనుక నరకుడు చనిపోయాడని తెలియగానే కరవుతీరా దీపాలు వెలిగించుకున్నారు. పండగ చేసుకున్నారు. తన కుమారుడే అయినా ఒక దుష్టుని సంహారంతో జీవులందరినీ ఉద్ధరించిన మంచితల్లి భూదేవి తల్లులందరికీ ఆదర్శం. ఈ దీపాలన్నీ ఒక రకంగా చూస్తే భూదేవికి, ఆ తల్లి అంశ కలిగిన మాతృ మూర్తులందరికీ అర్పించే నివాళిగా చెప్పుకోవచ్చు.

ద్వాపర యుగంలో మాత్రమే కాదు, అన్ని యుగాలలోనూ ఆశ్వయుజ కృష్ణ అమావాస్య అనగా దీపావళి అమావాస్య నాడు అనేక శుభ సంఘటనలు జరిగాయట. దీపావళి పండుగ చేసుకోవటం వల్ల వాటినన్నింటిని స్మరించినట్టవుతుంది.

త్రేతాయుగంలో – అంటే సుమారుగా 22 లక్షల సంవత్సరాలకు పూర్వం శ్రీరామచంద్రుడు రావణుని వధించి, సీతా సమేతుడై అయోధ్యకు వచ్చిన సందర్భంలో సీతారాములను ఆహ్వానించటానికి పౌరులు నగరాన్ని ఆవు నేతి దీపాలతో అలంకరించారట. ఆ దీపాలు తమ మనస్సులలోని

ఆనందానికి సంకేతాలని, శ్రీరాముడు అయోధ్యలో లేని రోజులన్నీ తమకు చీకటి అని, రాముని ఆగమనం తమ జీవితాలకి వెలుగునిచ్చిందని తెలియ చేయటానికి దీపాలు వెలిగించి స్వాగతం పలికారట. ఆ శుభ సంఘటనకు గుర్తుగా ప్రతి ఏడు అశ్వయుజ బహుళ అమావాస్య నాడు దీపాలు వెలిగించి ఉత్సవం జరుపుకోవటం ఆనవాయితీ అయిందని, దీపావళి పండుగ మూలం త్రేతాయుగంలోనే ఉందని ఒక విశ్వాసం.

జైన మత ప్రవక్త మహావీరుడు మహా పరి నిర్వాణం పొందింది కూడా దీపావళి నాడేనట. అందువల్ల జైనులు కూడా దీపావళిని పరమ పవిత్రంగా భావిస్తారు.

దీపావళితో కొత్త సంవత్సరం మొదలు

విక్రమాదిత్య చక్రవర్తి 30 లక్షల మంది శకుల ను, హూణులను భరత భూమి నుండి పారదోలినది కూడా ఈ దీపావళి పర్వదినానేనట. విక్రమ శకం పాటించే వారు ఈ నాటికీ దీపావళిని సంవత్సరాదిగా పాటిస్తారు. వ్యాపారస్తులు కొత్త లెక్కల పుస్తకాల ను మొదలు పెట్టటానికి కారణం ఇదే కావచ్చును.

సిక్కుల మత గురువు గురు గోవింద సింగ్‌ను మొగల్ చక్రవర్తి జహంగీర్ గ్వాలియర్ కోటలో బంధించాడు. కొన్నాళ్ళకు చక్రవర్తి గురుగోవింద్ సింగ్‌ని మాత్రం విడుదల చేస్తానన్నాడు. కానీ అయన దానికి అంగీకరించ లేదు. కోటలోని వారినందరినీ కూడా విడుదల చేయాలని పట్టు పట్టాడు. జహంగీర్ అయన మాట మన్నించి అందరిని విడుదల చేసింది కూడా దీపావళి నాడే. కనుక సిక్కులు దీపావళిని త్యాగానికి సంకేతంగా పరిగణిస్తారు.

ఈ విధంగా భారతదేశంలోని అన్ని సంప్రదాయాల వారికే కాదు, దేవలోకం వారికి కూడా దీపావళి పవిత్రమైనదే. దీపావళి నాడే లక్ష్మీదేవి పాల సముద్రం నుండి అవిర్భవించి విష్ణుమూర్తిని చేపట్టింది. దుర్వాస మహాముని శాపం కారణంగా స్వర్గ లక్ష్మిని కోల్పోయిన ఇంద్రుడు తిరిగి దానిని పొందుతాడని విష్ణువు సెలవిచ్చిన శుభ సమయం అది. కనుకనే దేవతలందరూ లక్ష్మీదేవి జన్మదిన వేడుకను వైభవంగా జరిపారు. తాము చీకట్లలో నుండి వెలుగులోకి వచ్చిన దానికి చిహ్నంగా దీపాలు వెలిగించి లక్ష్మీ దేవిని జ్యోతి స్వరూపంగా అరాధించటం ప్రారంభించారు.

ఆ నాడు లక్ష్మీదేవి తన వాహనమైన గుడ్లగూబ నెక్కి చీకటి పడిన తరువాత విహారం చేస్తుందట. తన స్వరూపమైన దీపాలు ఎవరి ఇంట్లో వెలుగుతుంటాయో వారిని అనుగ్రహిస్తుందట. అందుకని దీపాలను రాత్రంతా వెలిగించి ఉంచటం ఆచారంగా మారింది.

దీపాలను వెలిగించి పండుగ జరుపుకోవటం ఒక్క భారతదేశానికి మాత్రమే పరిమితం కాదు. వెల ుగుని అరాధిస్తూ ప్రపంచంలోని ఎన్నో దేశాల వారు దీపాలు వెలిగించి పండగ చేసుకుంటారు.

నేపాల్‌లో 'తీహార్' అనే పేరుతో ఐదు రోజుల పాటు దీపాల పండుగ చేసుకుంటారు. మొదటి రోజుని కాకుల పండుగ, రెండవ రోజు కుక్కల పండుగ, మూడవ రోజు అవుల పండుగ, నాలుగవ రోజు పశువుల పండుగ, ఐదవ రోజు (కార్తీక శుద్ధ విదియ) అదపడుచుల పండుగగా జరుపుకుంటారు.

'నాయూమ్ ముబా' అనే పేరుతో చైనా వారు దీపాల పండుగను చేసుకుంటారు.

జపాను దేశీయులు 'తోరో నాగీషి' అనే పేరుతో మూడు రోజుల పాటు దీపాలు వెలిగించి పండుగ జరుపుకుంటారు. పితృదేవతలు తమ ఇళ్లకు వచ్చి, విందారగించి వెడతారని వారి నమ్మకం. మొదటి రోజు ఇంటిని దీపాల వరుసలతో అలంకరిస్తారు. రెండవ రోజు బంధు మిత్రులను కలుసుకుని ఆనందంగా గడుపుతారు. మూడవ రోజు పడవల మీద విహారానికి వెళతారు.

బర్మా దేశంలో 'తంగీజ్' అనే పేరుతో నవంబర్‌లో దీపాల పండుగను చేసుకుంటారు.

క్రైస్తవ, మహమ్మదీయ, బౌద్ధ, యూదు మతస్థులు కూడా దీపాలను వెలిగించే పండుగల ను చేసుకుంటారు.

అకాల మృత్యువుని జయించవచ్చు

అమావాస్య నాడు వచ్చే ఈ పండుగను పితృదేవతారాధనకు సంబంధించినదిగా కూడా చెపుతారు. దీనిని ఐదు రోజులు జరుపుకునే సంప్రదాయం ఉంది. అశ్వయుజ కృష్ణ త్రయోదశిని, 'ధన త్రయోదశి' అంటారు. అది పాల సముద్రం నుండి ధన్వంతరి పుట్టిన రోజు. ఆ రోజు సూర్యాస్తమయం తరువాత యమ దీపాలు అనే పేరుతో సింహద్వారం ఇరువైపులా దీపాలు పెడతారు. దీనికి సంబంధించిన ఒక వ్రతం, దాని కథ కూడా ఉన్నాయి.

హేమరాజు లేక లేక కలిగిన కుమారుడు వివాహమైన నాలుగవ రోజున మరణిస్తాడని జ్యోతిష్కులు చెప్పగా, కుమారుని బ్రహ్మచారిగానే ఉంచాలని యమునా నది ఒడ్డున ఉన్న గుహల్లో దాచి ఉంచాడు. కానీ, ఆ బాలుడు యుక్త వయస్కుడు అయినాక హంసరాజు కుమార్తెను గాంధర్వ విధిన వివాహ మాడాడు. నాలుగవ రోజున యమ దూతలతని ప్రాణాలను హరిస్తున్నప్పుడు నూతన వధువు విలాపం వారి హృదయాలని నిర్వేదానికి గురి చేసింది. విధి నిర్వహణ గురించి తమను ప్రశ్నించిన యమునికి భటులు ఆ విషయాన్ని తెలుపుతారు. విన్న యమధర్మరాజు కూడా బాధ పడతాడు. ఇటువంటి అకాలమృత్యువుని ధనత్రయోదశి పూజ చేయటం ద్వారా నివారించవచ్చు నని చెపుతాడు.

ఈ కారణంగానే కాబోలు మరునాడు నరక చతుర్దశిని ప్రేత చతుర్దశి అని కూడా అంటారు.



శ్రీనివాసుడి పాదస్పర్శలో
రూ.5,800 కోట్ల 'తాగునీటి ప్రాజెక్టు'

తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అక్టోబర్ 5వ తేదీన స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

పట్టు వస్త్రాలతో పాటు చిత్తూరు జిల్లాలో ఏర్పాటు కానున్న శాశ్వత తాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా శ్రీవారి పాదాల వద్ద ఉంచారు.



ఆ విలువైన డాక్యుమెంట్లను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రమణ దీక్షితులు స్వామి వారి పాదాల వద్ద ఉంచి, పూజ చేసి తిరిగి వాటిని ముఖ్యమంత్రికి అందజేశారు.

జిల్లాలో తాగునీటి సమస్యను శాశ్వతంగా రూపుమాపేందుకు ఒక భారీ ప్రాజెక్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ. 5,800 కోట్లు మంజూరు చేశారు. రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తొలిదశలో 8,468 అవాస ప్రాంతాలు, రెండవ దశలో 2,449 అవాస ప్రాంతాలు లబ్ధి పొందుతాయి. కొంత మేరకు పారిశ్రామిక అవసరాలు తీరతాయి.

ముఖ్యంగా మదనపల్లి, పుంగనూరు, పలమనేరు, తిరుపతి మున్సిపాలిటీ, జెర్రికోన ప్రాజెక్టులను ఈ భారీ ప్రాజెక్టుతో అనుసంధానం చేస్తారు.

ఈ సందర్భంగా సి.ఎం. శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... "శ్రీ విజయ నామ సంవత్సర దసరా నవరాత్రుల తొలి రోజు అయిన ఈ రోజు ఎంతో గుర్తుండి పోయే శుభదినం. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జిల్లాకు తాగునీరు సరఫరా చేసే ప్రాజెక్టును మంజూరు చేసే అదృష్టం నాకు కలిగింది. కొన్ని దశాబ్దాలుగా జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర నీటి కొరతను ఈ ప్రాజెక్టు తీస్తుంది" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ కె. పార్థసారధి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

★

తెల్లవారు జామునే అభ్యంగన స్నానం చేసి, 'యమాయ తర్పయామి' అంటూ యముడికి ముమ్మారు తర్పణాలిస్తారు.

ధన త్రయోదశి నాటి యమ పూజలోని పరిశిష్టాంశమే చతుర్దశి నాటి యమ తర్పణం. ఆ రోజు కూడా సాయంకాలం దీపాలు యముడికే వెలిగిస్తారు. అమావాస్య నాడు సాయంత్రం సూర్యాస్తమయ సమయంలో మగ పిల్లల చేత 'దిబ్బూ దిబ్బూ దీపావళి, మళ్ళీ వచ్చే నాగుల చవితి' అంటూ గోగు పుల్లలకి వత్తులు కట్టి వెలిగించి దక్షిణం వైపుకి తిరిగి దివిటీలు కొట్టిస్తారు. వెంటనే కాళ్ళు చేతులు కడుక్కోవాలి. ఇదీ పితృదేవతారాధనలో భాగమే ! ఆ మరునాటి నుండి సాయంత్రం వీధి గుమ్మంలో కార్తీక దీపాలు పెడతారు. పితృదేవతలకు తమ ఇంటి దారి చూపటానికే వీధి గుమ్మంలో దీపాలు పెడతారని విశ్వాసం. ఇదే విశ్వాసం జపనీయుల్లో కూడా కనపడుతుంది.

దీపావళి మరునాడు అంటే, కార్తీక శుద్ధ పాడ్యమిని బలి పాడ్యమి అంటారు. ఆ నాడు బలి చక్రవర్తి భూలోక సంచారానికి వస్తాడని పురాణోక్తి. అదే రోజు గోవర్ధన పూజోత్సవం కూడా చేస్తారు. అదే రోజున శ్రీకృష్ణుడు గోవర్ధన పూజ నిర్వహించాడు. తరువాత అన్న కూటోత్సవం జరిపారు. గోవర్ధన పూజచేయటానికి అందరు తమ తమ ఇళ్ళలో వండిన పదార్థాలను తెచ్చి అన్నింటిని కలిపి ఒక రాసిగా పోసి కొండకి నివేదన చేసి, తమ పల్లె శివార్లలో ఉండే బోయపల్లెలలో వారికి, పల్లెలో తిరిగే కుక్కలు మొదలైన జంతువులకి కడుపు నిండా పెట్టి, మిగిలినది అందరు పంచుకొని తిన్నారు. దానిని గుర్తు చేసుకుంటూ ఈ పూజ చేస్తారు. ఈ కారణంగానే కాబోలు కార్తీక మాసంలో వనభోజనాలు చేయటం అనే సంప్రదాయం వచ్చినట్టుంది.

ఆ మరునాడు, అంటే కార్తీక శుద్ధ ద్వితీయను 'యమద్వితీయ' అంటారు. ఆ రోజు భగినీ (సోదరి) హస్త భోజనమ్ చేయాలని, అలా చేసిన వారిని అపమృత్యువు బాధించదని పెద్దల మాట. దీనికి ఒక ఇతిహ్యాం కూడా ఉంది.

యమున, యముడు కవలలు. సూర్యుని సంతానం. యముడికి సోదరి అంటే ఎనలేని ప్రేమ. అందువల్ల తన సోదరి అనుగ్రహానికి పాత్రులైన వారికి దూరంగా ఉంటానని ఆమెకు వరం ఇచ్చాడట. ఇందువల్లనే యమునలో స్నానం చేసిన వారికి అపమృత్యు భయం ఉండదట. అందరికీ యమునా స్నానం చేసే వీలు లేక పోవచ్చును. సోదర సోదరీ ప్రేమకు ఆదర్శంగా నిలిచిన యమునా, యముల బంధాన్ని గుర్తు చేసుకుంటూ కార్తీక శుద్ధ ద్వితీయ నాడు భగిని (సోదరి) హస్త భోజనం చేసి నట్లయితే అటువంటి ఫలితాన్నే పొందుతారని చెప్పటం జరిగింది. ఉత్తర దేశంలో చాలా ప్రాంతాలలో ఈ పండుగను తప్పని సరిగా చేసుకుంటారు.

ఒక్క రోజు తరువాత నాగుల చవితి, నాగ పంచమి, సోమ వారాలు, ఏకాదశులు, పూర్ణిమ, మాస శివరాత్రి...... అన్నీ పవిత్ర దినాలే. దీపావళికి ముందు, తరువాత కూడా వెలుగుల ప్రసారం ఎలా జరుగుతోందో గమనిస్తే వెలుగుకి మన పెద్దలు ఇచ్చిన అర్థం, ప్రాధాన్యం తెలుస్తాయి.

– *డాక్టర్ అనంత లక్ష్మి,*
99491 98141



అంబరాన్నంటిన బతుకమ్మ సంబరం

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీమతి డి.కె. అరుణ పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్స్‌లో అక్టోబర్ 4న రాష్ట్ర పండుగగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. మంత్రి శ్రీమతి డి.కె. అరుణ సాటి మహిళలతో కలసి బతుకమ్మ ఆట, పాటలలో పాల్గొన్నారు.

మంత్రి స్వయంగా బతుకమ్మను ఎత్తుకొని ఈ రేగింపులో పాల్గొనడం మహిళలను ఎంతో ఉత్సాహ పరచింది. బతుకమ్మ సంబరాలకు విచ్చేసిన మంత్రి డి.కె. అరుణకు స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. పసుపు, కుంకుమలతో ఆహ్వానించారు.

ఈ సందర్భంగా శ్రీమతి డి.కె. అరుణ మాట్లాడుతూ, "బతుకమ్మ అంటే బతుకునిచ్చే అమ్మ అని అర్థం. పూలకు పట్టాభిషేకం అనే విస్తృత అర్థం కూడా ఉంది. గత మూడేళ్ళ నుంచి రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించడం ఎంతో హర్షణీయం" అన్నారు.

రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖ, సంతోషాలతో వర్థిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. మహిళలతో కలసి బతుకమ్మ వేడుకలలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పట్టణ ప్రధాన కూడళ్ళలో బతుకమ్మలను తెచ్చి ఆట పాటలతో గౌరమ్మను పూజిస్తూ, మహిళలు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా, బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దిన మహిళలకు మంత్రి శ్రీమతి డి.కె. అరుణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ రాజా శంకర్, పాలమూరు విశ్వ విద్యాలయ విద్యార్థినులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్టోబర్ 6న గద్వాల పట్టణంలోని తేరు మైదానంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో కూడా మంత్రి శ్రీమతి డి.కె. అరుణ పాల్గొన్నారు. మంత్రి బతుకమ్మని నెత్తిన పెట్టుకొని వీరభద్ర స్వామి దేవాలయం నుంచి తేరుమైదానం వరకూ వచ్చి అక్కడ నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పశుదాణా కర్మాగారానికి భూమి పూజ

పశుదాణా కర్మాగారం ఏర్పాటు వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అధిక పాలదిగుబడితో పాటు, మంచి లాభాలు ఆర్జించ వచ్చని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీమతి డి.కె. అరుణ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ సహకార సమాఖ్య ఆధ్వర్యంలో గద్వాలలో ఏర్పాటు చేస్తున్న పశుదాణా కర్మాగారానికి అక్టోబర్ 5న మంత్రి భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటవుతున్న ఈ పశుదాణా కేంద్రం ఎంతో అధునాతనమైనదని, రోజుకు 100 మెట్రిక్ టన్నుల పశుదాణాను ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉంటుందని, ఇది దేశంలోనే ప్రథమమని అన్నారు.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన క్రింద 8 కోట్ల రూపాయలతో ఆధునిక పరికరాలు సమకూరుస్తున్నారని, ఇందులో గుళికల రూపంలో ఉత్పత్తి జరిగే పశుదాణాను రాష్ట్రమంతటికీ సరఫరా చేయవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మహ్మద్ అలీ రఫత్, ఆర్.డి.ఓ. శ్రీ నారాయణ రెడ్డి, ఏ.పి. డెయిరీ డైరెక్టర్ శ్రీ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- భూంపాగ్ జేకబ్‌రాస్

రాష్ట్రంలో తొలి టెక్స్‌టైల్ పార్క్



త్వరలో మరో నాలుగు టెక్స్‌టైల్ పార్కులు

- కేంద్ర మంత్రి శ్రీ కావూరి

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న దేశంలోనే తొలిసారిగా మన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇండియన్ పబ్లిక్ స్టోర్స్' ను కేంద్ర జౌళి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ కావూరి సాంబశివరావు ఆవిష్కరించారు. జాతీయ చేనేత మండలి అధ్వర్యంలో ఇండియన్ రిపబ్లిక్ బ్రాండింగ్‌తో ఉత్పత్తి చేసిన దుస్తుల్ని ఈ స్టోర్స్‌లో విక్రయించడం జరిగింది.

సమగ్ర మార్కెటింగ్ వ్యూహంలో భాగంగా తొలిదశలో 300 రిటైల్ చైన్ స్టోర్లు ఏర్పాటవుతాయి. వీటి ద్వారా ఏటా 36 లక్షల మీటర్ల వస్త్రాలను వినియోగించుకుని దేశీయ విపణిలో 2.6 మిలియన్ మీటర్ల దుస్తులను విక్రయించాలన్నది లక్ష్యం.

అంతర్జాతీయ బ్రాండ్లకు దీటుగా మన భారతీయ బ్రాండ్ల పేర్లతో తయారైన దుస్తులను యువతీ యువకులు ధరించేలా రూపుదిద్దుతుండగా..... డిజైనర్ హంట్ ప్రచారాన్ని ప్రముఖ డిజైనర్ రఘువేందర్ రాథోడ్ నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ కావూరి సాంబశివరావు మాట్లాడుతూ, 'మన రాష్ట్రంలో వచ్చే ఏడాది మరో నాలుగు టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు కానున్నాయి. ఇందుకు రూ. 4 వేల కోట్లు పెట్టుబడి మొత్తంగా కానున్నాయి. గుంటూరు, తుని, హైదరాబాద్ తదితర చోట్ల టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటవుతాయి. ఒక్కో పార్కును రూ. 500 కోట్లతో నిర్మించనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అనువైన భూమిని సమకూర్చిన వెంటనే పార్కుల పనులు ప్రారంభమవుతాయి'' అని వివరించారు.

"దేశీయ ఎగుమతులు, దిగుమతుల మధ్య రెండు లక్షల కోట్ల రూపాయల వ్యత్యాసముంది. దీన్ని అధిగమించేందుకు చేనేత, జౌళిరంగం సహకరిస్తుంది. మన రాష్ట్రంలో స్పిన్నింగ్ మిల్లులు ఉన్నా వీవింగ్ మిల్లులు లేవు. ఈ లోటును భర్తీ చేసి మన రాష్ట్రాన్ని తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్రలకు దీటుగా తీర్చిదిద్దుతాం. గార్మెంట్స్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది. మహిళలు నైపుణ్యాన్ని పెంచుకుంటే ఇళ్లల్లోనే దుస్తుల తయారీ ద్వారా మంచి ఉపాధి పొందవచ్చు" అని శ్రీ కావూరి సాంబశివరావు హామీ ఇచ్చారు.

కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ చిరంజీవి మాట్లాడుతూ, ''ప్రభుత్వ రంగ సంస్థ తన శైలికి భిన్నంగా ఆధునిక పోకడలతో దుస్తులు రూపొందించడం శుభ పరిణామం. మార్కెటింగ్ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వినియోగదారులను ఆకర్షించడం సులభమే. అది లోపించినందునే చేనేత ఉత్పత్తులు నిరాదరణకు గురవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని చేనేత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా శ్రీ కావూరి సాంబశివరావు చేస్తున్న కృషి అభినందనీయం" అని ప్రశంసించారు.

ఈ ప్రారంభోత్సవంలో ఎన్.టి.సి. సి.ఎం.డి. శ్రీ ఆర్.కె. సిన్హా తదితరులు పాల్గొన్నారు. చివరగా వేదికపై కొందరు పురుషులు నిర్వహించిన ఫ్యాషన్ షో చూపరులను ఆకట్టుకుంది.

హస్త కళాకారులకు ఆరోగ్యబీమా

'హస్తకళలను వెలుగులోకి తెచ్చేందుకు చర్యలు ప్రారంభించాం. దీనిలో భాగంగా 63 లక్షల మంది కళాకారులకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించదలిచాం. రూ. వంద కోట్ల నిధులతో కళాత్మక వస్తువులకు డిమాండ్ పెరిగేలా ప్రోత్సహించనున్నాం" అని కేంద్ర మంత్రి శ్రీ కావూరి సాంబశివరావు తెలిపారు.

హైదరాబాద్‌లో అదే రోజు జి.ఎం.సి. బాలయోగి పర్యాటక భవన్‌లో సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఫోరమ్‌ను ప్రారంభించి, శ్రీ సాంబశివరావు మాట్లాడుతూ..."కరీంనగర్ జిల్లా సిరిసిల్ల వద్ద చేనేత కార్మికులకు కూడా ప్రోత్సాహకాలు అందిస్తాం" అని పేర్కొన్నారు.

సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎం.డి. శ్రీ అల్కాఅరోరా, కేంద్ర జౌళి శాఖ కార్యదర్శి శ్రీ జహరా ఛటర్జీ, ప్రత్యేకాధికారి శ్రీ శ్రీధర్, తదితర్లు సభలో పాల్గొన్నారు.

- రాజఫణి వి.



అలాంటి వాళ్ళు మట్టికొట్టుకు పోయారు !

మనిషి జీవితంలో ఎప్పుడైనా సంపద పెరిగిపోతూండటం, రాజకీయ-అధికారబలం చేకూరుతూండటం ఒక పెను సమస్య !

ఇది సమస్య అని అప్పుడు తెలియకపోవచ్చు. తెలిసే అవకాశం కూడా తక్కువ.

మన సంపద వల్లా, మన అధికారబలం వల్లా "నీ అంతటి వాడు లేడు" అనే భజనపరులు చుట్టూ చేరుతుంటారు. ఈ భజన 'నిజం' అనిపిస్తుంది. కొత్త మత్తుని తలకెక్కిస్తుంది. అప్పుడు సమస్య ప్రారంభమవుతుంది !

అసలు, సంపద ఉన్నప్పుడు ఎలా ఉండాలి ?

ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం చెబుతూ, వ్యక్తిత్వ వికాసానికి ధార్మిక గ్రంథాలు చక్కని అవగాహనను కల్పించాయి.

సాధారణంగా - ఏమీ లేనప్పుడు అణగి మణగి ఉంటాడు మానవుడు. కానీ ఆ లేమిదశ తొలగి, 'రావడం' మొదలు పెడితే క్రమంగా అహం తలెత్తుతుంది. అది మదంగా మారే ప్రమాదమూ ఉంది.

అయితే సంపద రావడం దోషం కాదు. ఆ సమయంలోనే సంయమనం అవసరం. 'సంపద' అంటే ధనం మాత్రమే అనుకోనక్కరలేదు.

1. అధికారం, 2. యౌవనం, 3. డబ్బు, 4. విద్య - ఈ నాలుగు సంపదలే. నిజానికి ఈ నాలుగూ ఎవరికుంటాయో వారికీ, వారి వల్ల సమాజానికీ ఉపయోగం, ఇవి లేకుంటే జీవితానికీ ప్రయోజనమూ, కళా కూడా ఉండవు.

కాని విలువైన ఈ నాలుగింటిని వినియోగించు కోవడంలో వినయం, విజ్ఞత చాలా అవసరం. ఎంతటి ఉత్తముడికైనా ఈ నాలుగింటిలో ఏ ఒక్కటి చేరినా అంతో యింతో 'పారవశ్యం' కలగడం సహజం. 'పారవశ్యం' అంటే తన అసలు స్థితీ, ప్రపంచమూ పట్టక పోవడం.

దీనివల్ల చేయరానివి చేయడానికి కూడా సిద్ధపడతాడు. ఆ అకృత్యాల ఫలం క్రమంగా పేరుసూ, ఉన్న సంపదల్నీ నశింపజేస్తుంది కూడా.

"సంపన్నుం డొరు గాన లేడు...." అని భాగవత వాక్యం.

తాను తప్ప మిగిలిన వారందరూ వ్యర్థులనీ, తానేం చేసినా సమంజసమేననే భావం ఏర్పడుతుంది. దీంతో వినయ వివేకాలు శూన్యమౌతాయి. అధికారంతో ధనంతో, యౌవన బలంతో, విద్యా చమత్కారంతో ఏదైనా చేయగలననుకుంటాడు.

వీటి దుష్ప్రభావం తెలిసే సమయానికి అప్పటికే చాలా కోల్పోతాడు. పురాణేతిహాసాలలో ఇలాంటి సత్యాలకు తార్కాణాలెన్నో కనబడతాయి.

తపస్సు చేత సాధించిన 1. నిత్యయౌవనం, 2. వేద విద్యాది విజ్ఞానబలం, 3. ముల్లోకాలాపై అధిపత్యం, 4. అన్ని లోకాల ఐశ్వర్యం రావణునికి మదాన్ని

మన సమస్యలు - మహా పరిష్కారాలు



సామవేదం షణ్ముఖ శర్మ

పెంచాయి. స్త్రీలను అవమానించాడు. పరద్రవ్యాలను కొల్లగొట్టాడు- పరదేశాలను ఆక్రమించాడు. అధికారమదంతో యాజ్ఞికుల్నీ, తాపసుల్నీ హింసించాడు. తన అధీనంలో ఉన్న అసురశక్తులతో అన్యులపై ఆక్రమణలు జరిపాడు.

అఖరికి ఒక పతివ్రతామ తల్లిని బంధించి, వేధించాడు. సాక్షాత్తు అవతార పురుషుడు, అవక్ర పరాక్రముడు రాముడు - అని సోదరుడు, మరి కొందరు పెద్దలు హెచ్చరించినా - తన నాలుగు మదాల మైమరపుతో చెవికెక్కించుకోలేదు.

ఫలితం - సమూల నాశనం.

ఇది కేవలం నాటి రావణ కథ మాత్రమే కాదు. ఎందరో రాక్షసుల చరిత్ర. నేటికీ సమాజంలో అటువంటి మదోన్మత్తుల కథలు కనబడుతూనే ఉన్నాయి.

చిత్రమేమిటంటే - చుట్టూ ఇలాంటి చరిత్రలు కనిపిస్తున్నా గుర్తించక, గుర్తించినా తనకేమీ ఫరవాలేదు అనే ధీమా మదోన్మత్తుల మనస్తత్వంలో మరో విచిత్ర కోణం. ఎంత ఉన్నా తృప్తి చెందక, అవసరాలకు మించి ఇంకా సంపాదించాలని అక్రమాలకు పాల్పడే అధర్మగుణం మదోన్మత్తుల మరో స్వభావం.

తన కళ్ళ ముందే తన వాళ్లైన మదోన్మత్తులు భయంకరంగా దెబ్బతిన్న వైనాలు కనిపిస్తున్నా గమనించలేని అంధత్వం ఈ మదం వల్ల ఏర్పడుతుంది.

ఖరదూషణాది 14 వేల రాక్షసుల్ని అవలీలగా దునుమాడిన రాముడి పరాక్రమం రావణుని కళ్లను తెరిపించలేక పోయింది.

ఈ ధార్మిక గ్రంథాల గాథలన్నిటి పరమార్థం- ఉన్నవాడు మరింత అప్రమత్తంగా ఉండాలి.

సుందర పేర్కొన్న నాలుగూ లభిస్తే - 'ఇది ఈశ్వరానుగ్రహం' అనే ఎరుక ఉంటే అహం మొలకెత్తే ప్రసక్తి లేదు. అందుకే మన పెద్దవాళ్లు ఏ మంచి జరిగినా, ఏది లభించినా 'అంతా భగవంతుడి దయ' అనడం అలవాటు చేసుకున్నారు. ఈ భావనతో 'అంతా నా నిర్వాకం' అనే దురహంకారం దూరమయ్యే అవకాశముంది. అనుభవించే భౌతిక సుఖాల పట్ల పదార్థ దృష్టిపోయి 'ప్రసాదదృష్టి' ఏర్పడుతుంది.

ఒకప్పుడు లేనివి, అందరికీ రానివీ అయిన విద్యా, ధన, ఐశ్వర్య, అధికారాలు పురాకృత సుకృతం వల్లనో, దేవుని దయ వల్లనో తనకు లభించాయి కనుక - అవి ఉన్నప్పుడే సద్వినియోగం చేసుకొని పదిమందికి ఉపయోగపడేలా జీవించాలి - అని ఋషుల బోధ.

సంపదను ధర్మ బద్ధంగా ఆర్జించినప్పుడు, ధర్మానుగుణంగా వినియోగించినప్పుడు మదం పెరిగే అవకాశముండదు. అందుకే ధర్మ బద్ధమైన ఆర్జన, ధర్మార్థంగా వినియోగం- అనే సూత్రం మరువరాదు. ఇది రెండో విధమైన దృక్కోణం.

అన్నీ అమరినప్పుడు వినయ వివేకాలను పెంపొందించుకుంటే విజ్ఞత కలిగి ధన్యుడౌతాడు. ఇదో మూడవ సూత్రం.

ఉన్న స్థితిలో ఈ మూడు భావాలతో ఉండ గలిగితే సంపద స్థిరంగా ఉంటుంది. వ్యక్తి విజయశీలుడౌతాడు.

*

కులతత్వరహిత సమాజం ఏర్పడాలి

'పద్మభూషణ్' గుర్రం జాషువా 118 జయంత్యుత్సవాలు -2013 హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో సెప్టెంబర్ 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ముగింపు రోజున జాషువా జీవిత సాఫల్య పురస్కారం కింద రూ. 2 లక్షల నగదు బహుమతిని శ్రీ దాశరథి రంగాచార్యకు ప్రకటించారు.

జాషువా విశిష్ట సాహిత్య పురస్కారాన్ని శ్రీ కాలువ మల్లయ్యకూ, విశిష్ట మహిళా పురస్కారాన్ని శ్రీమతి కొలకలూరి స్వరూపరాణికీ ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ప్రదానం చేశారు. వీరిద్దరికీ రూ. 2 లక్షలు చొప్పున నగదు అందజేశారు.

అలాగే శ్రీ భాస్కర చౌదరి (ఉత్తమ పరిశోధన), శ్రీ ఆశావాది ప్రకాశరావు (ఉత్తమ పద్య కవిత),

జాషువా జయంత్యుత్సవాల్లో డిప్యూటీ సి.ఎం. శ్రీ రాజనర్సింహ

శ్రీ అంపశయ్య నవీన్ (ఉత్తమ గద్యరచన), శ్రీ రవ్వా శ్రీహరి (ఉత్తమ అనువాదం)లకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున ఉప ముఖ్యమంత్రి అందజేశారు.

అనంతరం శ్రీ దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ..., "ఆ రోజుల్లోనే కాదు, నేటి సమాజంలోనూ అంతులేని కుల వివక్ష ఉంది. దీనికి వ్యతిరేకంగా మనమంతా పోరాడాలి. అలాంటి విపత్కర పరిస్థితులలో గుర్రం జాషువా కవి చక్రవర్తిగా ఎదిగారు. 'గబ్బిలం' పుస్తకం చదివాకే నాటి సమాజంలో కుల వివక్ష ఎలా ఉండేదో నాకు తెలిసివచ్చింది" అని పేర్కొన్నారు.

"జాషువా ప్రేరణతో మనమంతా కులతత్వ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి. 'గబ్బిలం' పుస్తకం దళితుడి ఆవేదనకు ప్రతిరూపం. జాషువా పద్యాలను సి.డి., క్యాసెట్ల రూపంలో తెలుగు లోగిళ్లలోకి తీసుకెళ్ళాలి. తెలుగు భాషను కాపాడేందుకు జాషువా రచనలు అందరికీ చేరాలి. అతి త్వరలో బోయి భీమన్న పురస్కారాలను కూడా ప్రదానం చేసేందుకు గాను రూ. 10 లక్షలు మంజూరు చేశాం" అని శ్రీ రాజనర్సింహ తెలిపారు.



చివరగా పలు పుస్తకాలను ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్, శ్రీ ప్రసాద్ కుమార్, తెలుగు అకాడమీ సంచాలకుడు ఆచార్య కె. యాదగిరి, అవధాని శ్రీ మేడసాని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజున జరిగిన వేడుకల్లో ప్రధానంగా 118 మంది కవులతో జరిగిన 'శత కవితా వసంతం' కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది.

ఆచార్య మసన చెన్నప్ప, డాక్టర్ ఎండ్లూరి సుధాకర్, డాక్టర్ ఆశావాది ప్రకాశరావు, ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డిల అధ్యక్షతన నాలుగు సదస్సులు జరిగాయి.

ప్రధాన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య ఎన్. గోపి మాట్లాడుతూ.., "ఇప్పుడు దళిత సాహిత్యం ఆత్మ విశ్వాసంతో నిలబడిందంటే అందుకు జాషువానే స్ఫూర్తి ప్రదాత" అని పేర్కొన్నారు.

సాంస్కృతిక శాఖ సంచాలకుడు శ్రీ రాళ్లబండి కవితా ప్రసాద్ మాట్లాడుతూ.., "జాషువా భావ వ్యక్తీకరణపై సాంస్కృతిక శాఖ సెమినార్లు నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది" అని తెలిపారు.

గుర్రం జాషువా పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన సభలో శ్రీయుతులు వాడ్రేవు చినవీరభద్రుడు, రామ నారాయణ, చొక్కేటి ప్రభాకర్, తదితర ప్రముఖ కవులు పాల్గొన్నారు. జాషువా రచనల ఆధారంగా రూపొందించిన సాంస్కృతిక దృశ్యరూపకాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

స్వగృహంలో శ్రీ దాశరథికి సన్మానం

జాషువా జీవిత సాఫల్య పురస్కారాన్ని డాక్టర్ దాశరథి రంగాచార్యకు అక్టోబర్ 9వ తేదీన హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో తెలుగు అకాడమీ డైరెక్టర్ ఆచార్య యాదగిరి అందజేశారు. కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు.

ఈ సందర్భంగా ఆచార్య కె. యాదగిరి మాట్లాడుతూ, "సంప్రదాయం పునాదుల మీద ఎదిగిన అభ్యుదయ సారస్వత గోపురం శ్రీ దాశరథి రంగాచార్య" అని అభినందించారు.

– రాజఫణి వి.





దీపావళి చిటపటలు. . .



పనిమనిషి కావలెను వద్దు


- మొండెపు ప్రసాద్

[illegible]



[illegible] పోటీ-2013లో
తృతీయ బహుమతి పొందిన కథ

దీపావళి



జువ్వ విత్తనం
ఆకాశమంత చెట్టై
గుత్తులు గుత్తులుగా
రాల్చిన కాంతి పూలు



కాకర పువ్వొత్తి
చిటపట లాడుతూ
ఎర్ర ఎర్రగా
పూసిన వెలుగుపూలు

ముత్యాల మతాబు
రెండు చేతులు చాచి
ధారలు ధారలుగా
పోసిన మెరుపు పూలు

చిట్టి చిచ్చుబుడ్డి
గుప్పెట్లు విప్పి
సప్త వర్ణాలుగా పైకి
విసిరిన రంగు పూలు

చీకట్లో పడి కాలంతో
బాటు కొట్టుకుపోతున్న
అమావాస్యను పట్టుకునాపి
దాని దోసిట్లో పోశా.

చిన్ని చిన్న చేతుల
కేరింతల నడుమ
శ్యామసుందరి అమావాస్య
కలువలా వికసించింది
పసిపాపలా పరవశించింది
దీపావళై పరిమళించింది
పున్నమిలా రాత్రంతా నవ్వింది.

\- స్రవన్తి

"పనివాళ్లలో కూడా స్పెషలైజేషన్లు వచ్చేశాయన్న మాట!" ఆశ్చర్యంగా అంది.

"ఇది వరకు ఏ రోగానికైనా ఒకే డాక్టరుండేవాడు. ఇప్పుడు గుండెకొక డాక్టరు, ఊపిరితిత్తులకొక డాక్టరు, ఎముకలకొక డాక్టరు అంటూ మనిషిలోని ప్రతీ అవయవానికీ ఒక సెపరేట్ డాక్టరు పుట్టుకొచ్చారు కదమ్మా! అలాగే పనిమనుషులలో కూడా..."

ఆమె చెప్పిన లాజిక్‌కి సింధు అవాక్కయ్యింది. అర నిముషం తర్వాత తేరుకొని "ఇల్లు ఊడ్చి తడిగుడ్డ పెట్టడానికి ఎంత కావాలి?" అని అడిగింది.

"కిచెన్‌కి, హాలుకి కలిపి నాలుగు వందలు. ఒకొక్క బెడ్‌రూముకి రెండు వందలు. ఒకొక్క బాల్కనీకి యాభై రూపాయిలు"

"ఇదివరకు ఇంటికింతని తీసుకొనేవాళ్లు. ఇప్పుడు బెడ్‌రూముకొక రేటు, బాల్కనీకొక రేటు చెప్తున్నారేమిటి?" ఆశ్చర్యంగా అడిగింది.

"మీరు కొనేటప్పుడు గాని, అద్దెకి తీసుకొనేటప్పుడు గాని రెండు బెడ్‌రూముల ఇళ్ళు, మూడు బెడ్ రూముల ఇళ్ళు ఒకే రేటుకు దొరుకుతాయా ? బెడ్ రూములు ఎక్కువ వుంటే ఎక్కువ రేటు, తక్కువ వుంటే తక్కువ రేటు, బాల్కనీలు ఎక్కువ వుంటే ఎక్కువ రేటు, తక్కువ వుంటే తక్కువ రేటు చెప్తారు కదా! అలాగే మేము కూడా...."

"మరి అంట్లు తోమడానికి ఎంత తీసుకుంటావు?" అని అడిగింది.

"నలుగురు లేదా అంతకంటే తక్కువ సభ్యులున్న కుటుంబానికి నెలకి వెయ్యి రూపాయిలు. నలుగురి కంటే ఎక్కువ సభ్యులుంటే ప్రతీ మనిషికీ అదనంగా వంద రూపాయిలు"

"వంట నలుగురు మనుషులకి వండినా, ఆరుగురు మనుషులకి వండినా అవే గిన్నెలలో వండుతారు కదా ! అంట్ల గిన్నెలు పెరగవు కదా ! అదనంగా డబ్బులెందుకు ఇవ్వాలి?"

"వంటచేసే గిన్నెలు పెరగకపోవచ్చు. కాని టిఫిన్లు తినే ప్లేట్లు, భోజనం తినే పళ్ళాలు, కాఫీ గ్లాసులు పెరుగుతాయి కదా?!"

ఆమె లాజిక్ కంప్యూటర్ లాజిక్‌లా వుందని మనసులో అనుకొని "నువ్వు అడిగినంత జీతం ఇస్తాను. కాని నాకు పని మాత్రం శుభ్రంగా చేయాలి" అంది.

"పని శుభ్రంగానే చేస్తాను. కాని నేను పనిచేసేటప్పుడు నా వెనకే వుండి ఇలా తుడు, అలా తడి పెట్టు అంటే నాకు నచ్చదు"

"పని ఎలా చెయ్యాలో చెప్తే తప్పేంటి?"

"రిపేర్ చెయ్యడానికి ప్లంబర్‌ని గానీ, ఎలక్ట్రీషియన్‌ని గాని పిలిస్తే ఆ రిపేర్ ఎలా చెయ్యాలో వాళ్లకి చెప్తారా? చెప్పరు కదా?! రిపేర్ చెయ్య వలసిన వస్తువేదో వాళ్లకి చూపిస్తారు. వాళ్ళు రిపేర్ చేస్తారు. మరి పనమ్మాయిలకి మాత్రం ఇల్లెలా తుడవాలో, అంట్లెలా తోమాలో నేర్పడానికి ఎందుకు ప్రయత్నిస్తారు? మా ఇళ్లలో మేము గదులు తుడుస్తాము, అంట్లు తోముతాము. ఆ పనులెలా చెయ్యాలో మాకు తెలుసు. మీరు నేర్పవలసిన అవసరం లేదు"

"సరే పనులెలా చెయ్యాలో చెప్పను. ఏ పనులు చెయ్యాలో మాత్రమే చెప్తాను. కాని పనులు మాత్రం శుభ్రంగా చెయ్యాలి"

"నేను పనులు శుభ్రంగా చెయ్యాలంటే దానికవసరమైన పనిముట్లు నాకివ్వాలి"

"అంటే"

"ఇల్లు తుడవడానికి నాకు పొడవైన చీపురు కావాలి. చీపురు పొట్టిగా వుంటే బాగా వంగి తుడవలసి వస్తుంది. దాని వలన నడుం నొప్పి వస్తుంది. తడి పెట్టడానికి మోప్ కావాలి. మోకాళ్ల మీద కూర్చొని గుడ్డతో తడి పెడితే నడుం నొప్పి వస్తుంది. పిల్లల బొమ్మలు, ఆటవస్తువులు నేలమీద చిందరవందరగా పడేసివుంటే వాటిని సర్ది ఇల్లు తుడవాలంటే చాలా సమయం వృధా అవుతుంది. ఇంతా వాటిని సర్ది ఇల్లు తుడిచినా, తర్వాత ఆ బొమ్మెక్కడ పెట్టావు? ఈ వస్తువెక్కడ పెట్టావు ? అని నన్ను నిలదీసి అడుగుతారు. నాకది నచ్చదు. కాబట్టి నేలమీద ఎవైనా వస్తువులు పడేసివుంటే నేను వచ్చేసరికి వాటిని మీరే తీసి సర్దుకోవాలి. ఫ్రిజ్‌లు, బీరువాలు వంటి బరువైన వస్తువుల వెనకాల తుడవాలంటే, నేను వచ్చేసరికి ఆ వస్తువులని మీరు ముందుకి లాగి వుంచాలి. అంతటి బరువైన వస్తువులని లాగితే నా కండరాలు నొప్పిచేస్తాయి"

"అంతేనా, ఇంకేమైనా కండిషన్లున్నాయా?"

"నేను అంట్లు బూడిదతో తోమను. అలాగే నేను కొబ్బరిపీచుతో గాని, వట్టి చేత్తో గాని అంట్లు తోమను. అలా చెయ్యడం వలన చేతులు పుండ్లు పడతాయి. అంట్లు తోమడానికి విమ్ పౌడర్ ఇవ్వాలి. ఎక్కువ జిడ్డు పట్టిన గిన్నెలు, నాన్‌వెజ్ వండిన గిన్నెలు నేను రాడానికి ముందే సోప్ వాటర్‌లో నానబెట్టి వుంచాలి. అలా చెయ్యకపోతే వాటిని శుభ్రంగా కడగడానికి చాలా సమయం పడుతుంది"

ఆమె చెప్పిన కండిషన్లకి భయపడిపోయి సింధు "నేను ఆలోచించుకొని రెండు రోజుల్లో చెప్తాను" అంది.

"మీరు మరో పనమ్మాయితో మాట్లాడి నిర్ణయం తీసుకోడానికి అలా చెప్పారని నాకు తెలుసు. ఈ ఏరియాలో ఏ పనమ్మాయైనా అవే కండిషన్లు చెప్తుంది. ఎందుకంటే ఈ నిర్ణయాలు మా అసోసియేషన్‌లో తీసుకున్నవి. మీకు నన్ను పనిలో పెట్టుకోవాలనిపిస్తే నా సెల్ నెంబర్‌కి ఫోన్ చెయ్యండి" అని చెప్పి తన సెల్ నెంబరు రాసిన స్లిప్ ఇచ్చి వెళ్ళిపోయింది.

తర్వాతి రెండు రోజులలో మరో నలుగురు పనమ్మాయిలు వచ్చి అవే రేట్లు, అవే కండిషన్లు చెప్పారు. ఆ కండిషన్లకి ఒప్పుకొని పనమ్మాయిని పెట్టుకోవడం కంటే ఎవరిపని వారు చేసుకోవడమే సౌకర్యవంతమని జ్ఞానోదయం పొందిన సింధు గేటు బయట తగిలించిన 'పనిమనిషి కావలెను' అనే బోర్డులో 'కావలెను' అనే పదాన్ని కొట్టేసి దాని ప్రక్కన 'వద్దు' అని రాసింది.

☆

తెలుగు పలుకుబడులు-16

తరచుగా కనబడే అపభ్రంశాలు

- *జీవిత భీమా, పంటల భీమా పథకం* : బీమాకి వత్తులేదు. బీమా పథకం మాత్రమే.
- *సునాయాసంగా వంద పరుగులు* : అవలీలగా, శ్రమలేకుండా అనే అర్థంలో వాడతాం. సునాయాసంలో ఆయాసం లేకపోవడంతో బాటు సు కూడా వుంది. చాలా అతి తేలికగా అనే ధ్వని వుంది. కాని వ్యాకరణ విరుద్ధం. అనాయాసం అంటే సక్రమం.
- *మోసకారుల పట్టివేత :* మోసం చేసేవారని అర్థంలో వాడతాం. సంస్కృత పదాలను అన్యపదాలతో కలపరాదు. 'మోసం' తెలుగుమాట, 'కార' సంస్కృతం. మోసగాళ్ల అనచ్చు.
- *ప్రవరాఖ్యుడను పేరు గల వాడు కలడు* :మనుచరిత్రలోని ముఖ్య పాత్ర. అల్లసాని పెద్దన ప్రవరాఖ్య పదాన్ని వాడడం వల్ల యీ వాడుక వచ్చింది. ఆఖ్య అంటే ప్రవరుడను పేరు గల అని భావం. మళ్లీ ప్రవారాఖ్యుడను పేరు గల అనక్కరలేదు. ప్రవరుడు మాత్రమే పేరు.
- *ఆయన నిగర్వి:* గర్వం లేనివాడనే అర్థంలో వాడేమాట. గర్వం తొలగిన, గర్వం లేని అనే భావంలో వాడతాం. నిగర్వుడు అనడం మర్యాద. అగర్వి అన్నా అనచ్చు. ☆

సామెతలు

సామెతలోని సామ్యాలు చెలామణీలో లేకపోయినా సామెతలు వాడుకలో వున్నాయి. అలాంటి కాలం చెల్లని నానుళ్లను మరికొందిని చూద్దాం.

- *తవుడు బొక్క తహసీల్దారుడు, మీసాలెగబట్ట మాసూలు దారుడు :* తహసీల్దారుడంటే మనకి తెలుసు. రెవిన్యూ అధికారి. మాసూలు దారుడంటే రైతు దగ్గర ధాన్యరూపకంగా శిస్తు వసూలు చేసే వుద్యోగి. మహసూల్ పారసీక పదము. క్రమేపీ అది మాసూల్ అయింది. నిజానికి మహసూల్ కొంచెం అర్థం మార్చుకుని మాసూలై వరి నూర్పిడికి పర్యాయంగా వాడుకలో వుంది. మశహూర్ పాకం, అనే మాట మశూర్ పాకమై, ఇప్పుడు మైసూరు పాకంగా మన నోళ్ల తీపి చేస్తోంది.
- *తూర్పున కొర్రువేస్తే దుక్కి ఎద్దురంకె వేస్తుంది.*: కొర్రు అంటే ఇంద్రధనస్సు. హరివిల్లు, వానవెల్లి, ఇంద్రచాపం, సింగారి చెంగు, రైతు విరోధి లాంటి పేర్లున్నాయి. హరివిల్లు ఆకాశంలో కనిపిస్తే వర్షం ఆగినట్టు. నీటి తడిలోంచి సూర్యకిరణాలు ప్రసరించి, నింగి తెరపై ఇంద్రచాపం వెలుస్తుంది. అందుకే రైతు విరోధి అయింది. కవులకెంతో యిష్టమైంది.

– శ్రీ

తెలుగులో ఆలోచిద్దాం

సుబ్బారావు, నరేష్ మరియు వెంకట్ హాజరైనారు. మరియు అనేది అండ్ అనే ఆంగ్ల పద ప్రభావం. 'ఓట్ ఆఫ్ థాంక్స్' మన భాషకాదు. దీన్ని తెలుగు చేసి వందన సమర్పణ అంటున్నాం. నిజానికి సభ ముగిశాక వందనాలు వుండవు. ధన్యవాదాలు ఉంటాయి గాని అన్యవాదాలుండవు. 'స్వస్తివచనాలు' అంటే అర్థవంతంగా వుంటుంది. ఇంగ్లీషు ప్రభావం మనపై ఆలోచించేటప్పుడు, మాటల్లో, రాతల్లో బాగా కనపిస్తుంది. బడు, యొక్క ధాతువులు అలాగ సంక్రమించినవే. ఇప్పుడు తరచు వినిపించే చెప్పడం జరిగింది, చేయడం జరిగింది లాంటి ప్రయోగాలు తెలుగు సంప్రదాయం కాదు. సెలవు మంజూరు కోసం అర్జీ పెడితే దాన్ని శాంక్షన్ చేస్తూ 'గ్రాంటెడ్' అని అధికారి సంతకం పెడతాడు. ఆంగ్లేయుల పాలనలో ఎన్నో ఇంగ్లీషు మాటలు జన జీవనంలోకి, జనపదాలలోకి వచ్చి తిష్ట వేశాయి. ప్రతి భాషకీ సొంత పలుకుబడి విస్తృతంగా వుంటుంది. తెలుగు భాషకి తీయని పదకోశం వుంది. ఆ కోశాన్ని ఒక్కసారి పునశ్చరణ చేసుకుందాం..

-సంపాదకులు

పొడుపు

కుడి ఎడమైతే పొరబాటు లేదోయ్
నిజమేనోయి.

విడుపు

అద్దంలో ప్రతిబింబం.

ముందస్తు ఎన్నికలు

ఎమర్జన్సీ తరువాత ముందస్తు ఎన్నికలు వస్తాయని గట్టి వూహాగానాలు చెలరేగాయి. అప్పట్లో ఆంధ్రజ్యోతి ప్రధాన సంపాదకులుగా వున్న నండూరి రామమోహనరావు నాటి దిన పత్రికలో ప్రముఖంగా శీర్షిక పెడుతూ, "మధ్యంతరం ఎన్నికలు" అని పెట్టారు. తాటికాయంత అక్షరాలు. ప్రూఫ్ రీడర్లు అది చూసి, అమ్మో యింత అచ్చుతప్పా, అందునా శీర్షికలో అంటూ సున్నా లేపేసి మధ్యంతర ఎన్నికలుగా దిద్దిహాయిగా వూపిరి పీల్చుకున్నారు. అచ్చులో చూసి నండూరి లబోదిబోమన్నారు. మధ్యంతర అనడం సరికాదని, మధ్యంతరం సరైనదనీ ఆయన స్పష్టంగా తెలుసుకుని అలా రాశారు. కొన్ని సార్లు యిలాంటి అచ్చుతప్పులు మామూలే. ఇప్పుడు గొడవలేదు. బరువైన శబ్దాలు లేకుండా ముందస్తు, ముందస్తుగా అనేస్తున్నారు. ☆

తెలుగు పలుకుబడులు-16

నుడి కడలిలో తల మునక

భాష చాలా విచిత్రమైంది. శక్తి వంతమైంది.

ఒక్కొక్క పదానికి ఎన్ని సందర్భాల్లో ఎన్ని రకాల అర్థాలు ధ్వనిస్తాయో! దీనికి ఉదాహరణ చెప్పడం గానీ మన మాతృభాషలో మనకున్నటువంటి పరిశీలించుకొంటే మనకే ఆశ్చర్యం వేస్తుంది. మాతృభాషలో వ్యవహార భాషాజ్ఞానానికి పాండిత్యం అక్కర్లేదు. మనం రోజూ మాటలు వ్యవహారాలు స్పష్టంగా వాడుతుంటే చాలు. అనుభవపూర్వకంగానే అలవడుతుంది. చిన్న చిన్న పదాలతో వివిధ సందర్భాల్లో రకరకాల పొదిగించుకుంటే, కాలక్రమంలో ఎన్ని అర్థాలు, అర్థభావాలు మనకు తెలియకుండానే పలికించ గలుగుతున్నామో ఆలోచిస్తే తల తిరిగిపోతుంది.

తల అంటే గుర్తుకొచ్చింది. 'తల' అనే రెండు పొట్టి అక్షరాల పదంలో ఎన్ని అర్థాలు పలికిస్తామో ఎప్పుడైనా గమనించారా?

'ఎన్ని అర్థాలేమిటి నా తలకాయ? 'తల' అంటే ఒకటే అర్థం. శిరస్సు అని. అంటారా? అప్పుడే రెండు అర్థాలలో వాడేశారు, చూసుకోండి!



తల అంటే శిరస్సు అనేశారు. తలమీదుండేది అని కూడా. బజార్లో తిరుగుతూంటే తల మాసిన వాళ్ళు యింత బారెడు జుట్టు పెరిగిపోయి కనిపిస్తారు. కొందరు జుట్టు కత్తిరించుకోమని ఏ తలకు మాసిన వాడు వాళ్ళకు సలహా చెప్పడు కాబోలు. తల చెడిన మనిషి అనే వాడుక యిప్పుడు ఎక్కువ వినిపించటం లేదు. కానీ దరిద్రుడు 'తల కడిగితే పడగొట్టు వాడు' అనే పాత సామెత యిప్పటికీ వినిపిస్తుంది.

తలకట్టు అక్షరాలకు ఉంటుంది. మనుషులకు కూడా ఉంటుంది. దాన్నే తలపాగా అని కూడా అంటాం. తలదువ్వు కూడా తలపాగానే. గోత్రనామ సందర్భంలో ఉత్తర కుమారుడు, మాతృదేవుని కొరకు వీరుల తలదువ్వుకు చెక్కిన బొమ్మపాత్రకు కోసం కత్తిరించుకొని తీసుకొచ్చాడు.

తల అంటే కొన, చివర అని అర్థాలు కూడా మనకు తెలుసు : 'అవతలి', 'ఇవతలి', 'ఆ తల,' 'ఈ తల', అని వాడుతుంటాం కదా!

అందరూ అప్పుడప్పుడు తలంటు లేక తలంటి పోసుకోక తప్పదు. చిన్న పిల్లని, తలయందు అన్నట్లు 'తలాడు', 'తలయందు' అని కూడా వాడతారు. ఒక్కొక్కరు పెద్దవాళ్ళు వాళ్ళకు నచ్చని పని చేయబోతే చేస్తే, పిలిచి చేతే రకం తలంటి పోస్తారు, పొంపులూ, కుంకుడు కాయలూ లేకుండా. పెద్ద వాళ్ళంటే తల నెరిసిన వాళ్ళు కాబట్టి వాళ్ళు ఎంత తలవాచేలా చీవాట్లు పెట్టినా తల ఒగ్గక తప్పదు.

ఒక్కొక్కప్పుడు పిల్లలతో సాధిస్తారని. తప్పు తల పోస్తారని పెద్దలు అనిపిస్తుంటే వాళ్ళు చివరకు తలవంపులు తెస్తారు. సంఘంలో తల కొట్టేసినట్లవుతుంది. అందుకే ఎక్కువ గారాబం చేసి వాళ్ళను తలమీద ఎక్కించుకోకూడదు. అసలే ఈ కాలం (పైవాళ్ళ) పిల్లలు తలబిరుసుతనం, తల పొగరూ ఎక్కువగా ఉంటున్నాయి. యువ పరుడు రోజుల్లో ఇప్పటికీ తల ఊపి ఒప్పుకోరు. తాడి తన్నే వాడి తల తన్నే వాడుంటాడని వాళ్ళకు ఎంత చెప్పినా తలకెక్కితేగా!

అందరూ అలా కారనుకోండి. కొందరు యిప్పటికీ తల్లిదండ్రులను తలమీద పెట్టుకు పూజించే వాళ్ళున్నారు. అది ఆ తల్లిదండ్రులు తలరాత బట్టి ఉంటుందేమో!

"నా వాళ్ళు పదిమంది గోపాలకులున్నారు. వాళ్ళొక తలా, నేనొక తలా, మీకిచ్చిన కాలాలో కోరుకోండి" అంటాడు తిక్కన గారి శ్రీకృష్ణుడు యుద్ధంలో తన మద్దతు కోసం వచ్చిన అర్జున, దుర్యోధనులతో. మనుషులకు తల కాయలుంటాయి. అన్నిట తలకాయలన్నా, తలకాయలన్నా, చిన్న పూరిక్కుపో పెంకుటిళ్ళపో తల గుంజుతూ ఉంటాయి.

కొంతమంది దురదృష్టవంతులు ఎప్పుడూ పనిలో తలమునకలుగా వుంటారు. కొంతమంది అదృష్టవంతులు మాత్రం కాలక్షేపం ఎలా అవుతుందా అని తల బద్దలు కొట్టుకొంటూ ఉంటారు. అలాంటి వాళ్ళే లోటి తలంటూ పెత్తనాలుగా ముదురు చేసి పిచ్చిపాటి వాదాలు చేస్తూ కాలం గడుపుతుంటారు. అందుకే తల కింద అని అలా కాస్తా పని ఎందుకు పండదో చెప్పడు?

ప్రపంచంలో తలకాయ లేకుండా మాట్లాడేవాళ్ళు, పనిచేసే వాళ్ళు చాలా మంది కనిపిస్తారు. వాళ్ళతో వ్యవహారం తలనొప్పి వ్యవహారమే. వాళ్ళకు దూరంగా ఉండటమే మంచిది, ఏం చేస్తారేంటి, తల దీసి మొలేస్తారా?

కొందరికి తలవొంపులుకలంత బంగారం ఉన్నా తల కొరివి పెట్టే బిడ్డ మాత్రం ఉండదు. ఎంత తలగోక్కున్నా ఇలా ఎందుకవుతుందో చెప్పలేం. కొందరితో మాత్రం తలగోక్కోకూడదు సుమా!

కొందరు మిత్రులు పాపం తలలో నాలుకలా మనకు ఎన్నో విధాలుగా సహాయం చేస్తారు. వాళ్ళు ఉత్తములు. అధమున్నైతే మాత్రం. వాళ్ళను వదిలించుకోవాలంటే తల్లప్రాణం తోకకు వస్తుంది. దుకాణం భర్తలు అందుకోవడం వాడు సంపాదన చాలక, అప్పూ అప్పూ తల తాకట్టు పెట్టి అప్పులు తెస్తుంటాడు. 'తలకు మించిన బరువు గానీ, అప్పుగానీ నెత్తిన పెట్టుకొంటే ప్రమాదం రా బాబూ!' అంటే వినడు.

వేమన గారికెందుకో బోడితలంటే కొంచెం చిన్న చూపు. 'తలలు బోడులైన తలపులు బోడులౌనా' అంటాడు. తలపోసి చూస్తే ఈ మాటకు చాలా అర్థాలు స్ఫురిస్తాయి.

ఇంతకూ ఇదంతా విని, పాఠక మహాశయా, మీరెందుకలా తలపట్టుకు కూర్చున్నారు? ఓహో, యింక చాలంటారా? యింకా తలవని తలంపుగా తలలో నాలుక, తలకొరివి లాంటి అనేకం మిగిలే వున్నాయి.

- మల్లాది హనుమంతరావు

మనవి

ఈ శీర్షికకు మంచి ప్రతిస్పందన వస్తోంది. తెలుగు మాటల్ని తలుచుకుంటున్నారు. తమకు తోచినవి వ్రాసి పంపుతున్నారు. తెలుగు పలుకుల తీయందనాలను రుచి చూపిస్తున్నారు. అందుకు ధన్యవాదాలు. ఇకపై మరింత చురుకుగా పాల్గొని యీ శీర్షికను సుసంపన్నం చేయగలరని ఆశిస్తాం.

ఎడిటర్, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక, సమాచార భవన్, ఏ.సి. గార్డ్స్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ - 500 028

అభినయ పరిణామం

ఆర్. నాగేశ్వరరావు

మనిషిగా ఆయన జీవించింది ముప్పై రెండు సంవత్సరాలు మాత్రమే. అందులో నట జీవితం కేవలం ఏడు సంవత్సరాలు, ముప్పై సినిమాలు. అయినా విలన్ అంటే గుర్తుకు వచ్చే స్ఫురద్రూపం ఆర్.నాగేశ్వరరావు.

హైదరాబాద్‌లో ఓ సినిమా హాలు మేనేజర్‌గా పని చేస్తున్న రాజనాల నాగేశ్వరరావు సినిమాలపై గాలి మళ్ళి మద్రాసు చేరి ఎందరెందరినో సినీరంగానికి పరిచయం చేసిన సి. పుల్లయ్య ద్వారా 'సంక్రాంతి' (1952) సినిమాతో పరిచయమయ్యారు. వాచకంలో కొంచెం తొందర పాటు వినిపించేది. అది దుష్ట పాత్రల నిర్వహణకు ప్లస్ పాయింట్ అయ్యింది.

తొలిదశలో ఆయనకు 'కన్నతల్లి', 'పరోపకారం' చిత్రాల్లో వయసు మళ్ళిన ఉదాత్త పాత్రలే లభించాయి. గాయకుడు ఘంటసాల నిర్మించిన 'పరోపకారం' చిత్రంలో ఆయనే పాడిన 'జోడెడ్ల నడుమ జోరైన రగడ' అనే గీతాన్ని ఎడ్లబండి నడుపుతున్న ఆర్.నాగేశ్వరరావుపై చిత్రీకరించారు.

1954 లో వచ్చిన రెండు చిత్రాలు ఆర్. నాగేశ్వరరావు కు సమర్థుడైన నటుడిగా గుర్తింపు తెచ్చాయి. 'అగ్గి రాముడు' లోని రౌడీ పాత్ర. డైలాగులు తక్కువ. ట్రేడ్‌మార్కు రౌడీ ఆహార్యం - అంటే గళ్ళ లుంగీ, మొహానచారలు, నడుముకు బెల్టు, దుబ్బు జుట్టూ అన్నమాట. ఇందుకు పూర్తిగా వ్యతిరేకమైన విలన్ పాత్ర 'రాజుపేద'లోని సేనాధిపతి విక్రం. మార్క్‌ట్వైన్ వ్రాసిన 'ప్రిన్స్ అండ్ పాపర్' ఆధారంగా బి.ఏ. సుబ్బారావు రూపొందించిన 'రాజుపేద'లో ఆంగ్ల చిత్రంలోని పాత్రల తరహాలో ఆహార్యం, కంటి చూపులో నోటి మాటలో అణువణువునా మహారాజుకు వత్తాసు పలుకు తున్నట్టుగానే నటిస్తూ, సింహాసనంపైన కన్ను వేసి అందుకు పథకం పన్నిన సేనానిగా శభాష్ అనిపించారు.

భానుమతి స్వీయదర్శకత్వంలో రూపొందిన 'చండీరాణి' లో ప్రధాన విలన్ ఎస్వీ. రంగారావుకు సహకరించే పాత్ర బాగా చేశారు.

దర్శకులు కె.వి.రెడ్డికి ఆర్.నాగేశ్వరరావు అంటే ఎంతో అభిమానం. వారి దర్శకత్వంలో రూపొందిన



'దొంగ రాముడు' చిత్రంలోని బాబుల్ పాత్ర ఆర్. నాగేశ్వరరావు నట జీవితంలో చిరస్మరణీయమైంది. 'బాబుల్ గాడి దెబ్బంటే గోల్కొండ అబ్బ' అనే వూత పదంతో ఆ పాత్రకు ప్రాణం పోశారు నాగేశ్వరరావు. బాబుల్ వీరభద్రయ్యను హత్య చేశాక సావిత్రి బాబుల్ చేత నిజం చెప్పించాలని 'రావోయి మా యింటికి' అంటూ పాట పాడితే తాగిన మైకంలో "వచ్చాగా', అవల్ రైట్, నో.నో" అంటూ పాడి పాడి పదాలతో చేసిన అభినయం మరువలేనిది.

అంతా అయ్యాక చివర్లో పోలీస్ స్టేషన్లో నేరం ఒప్పుకుంటూ అమాయకంగా "ఆడు అరిచాడండీ, నేను పొడిచానండీ" అనటం పాత్రకు దర్శకులు యిచ్చిన ముక్తాయింపు.

పౌరాణిక చిత్రం 'మాయాబజార్' లో దుశ్శాసనుని పాత్ర పోషించినప్పుడు ఆర్.నాగేశ్వరరావుకు చిత్ర మంతటికీ ఒకే డైలాగ్ 'అది మన తక్షణ కర్తవ్యం'. దాన్ని రకరకాలుగా మాడ్యులేట్ చేసి పలకడం ఓ ప్రత్యేకత. అదే విధంగా 'అప్పుచేసి పప్పు కూడు' చిత్రంలో కూడా ఒకే డైలాగు 'అదే మనిషి, అదే దెబ్బ'.

సిగరెట్ స్టయిల్‌గా కాలుస్తూ రింగు రింగులుగా పొగ వదలటంలో స్పెషలిస్టు ఆర్.నాగేశ్వరరావు. ఈ అంశాన్ని 'ముందడుగు, ఇల్లరికం' చిత్రాల్లో చక్కగా వుపయోగించుకొన్నారు. 'ఇల్లరికం'లో సీనియర్ విలన్ సి.ఎస్.ఆర్. ఎత్తులు వేస్తే, అతని కొడుకు శేషగిరిగా ఆయనతో పోటీపడి నటించారు.

'జయం మనదే', 'రాజనందిని' చిత్రాల్లో విలన్‌గా ఎన్.టి.ఆర్.తో కత్తి పోరాటాలు చేసినప్పుడు భీకరంగా ఆవేశంతో ఆయనతో దీటుగా ఖడ్గవిన్యాసాలు చేసి మెప్పించాడు.

పై వాటికి భిన్నంగా రెండు మూడు ఉదాత్త భూమికలను సైతం పోషించారు ఆర్.నాగేశ్వరరావు. 'ఇలవేలుపు' చిత్రంలో ప్రకృతి ఆశ్రమ అధినేత 'నాన్న గారు' పాత్రలో గంభీరంగా, ప్రశాంతంగా తక్కువ మాటలతో, ప్రసన్న వదనంతో 'ఇతను అతనేనా' అనిపించేలా నటించారు.


మరొకటి 'పెళ్ళినాటి ప్రమాణాలు' చిత్రంలోని మిలటరీ ఆఫీసర్ విలక్షణమైన భూమిక. హీరోయిన్‌కి అన్న, హీరోకి స్నేహితుడు. తన బావ ట్రైవిస్ట్ రాధ (రాజసులోచన) తో చనువుగా వుండటాన్ని ముందుగా అపార్థం చేసుకొని, తరువాత ఆమెనే భార్యగా స్వీకరించిన విచిత్రమైన పాత్రలో చాలా హోప్లీగా నటించారు.

క్యాన్సర్ బారిన పడి, మృత్యువుతో పోరాడి చివరి చిత్రం 'శభాష్ రాముడు' ఘన విజయాన్ని చూసి చిన్న వయసులోనే కన్ను మూశారు ఆర్. నాగేశ్వరరావు.

తెలుగు తెరపై 'విలన్' అనే పదానికి తొలి పర్యాయపదం ఆర్.నాగేశ్వరరావు.

- ఎస్.వి. రామారావు

98491 39030



కథ



లచ్చుమ్మ లక్ష్మీహోం

- ఆదూరి హైమవతి

"అమ్మగారండీ! రేపట్నుంచీ మూణ్ణాలు రాలేన్నుకుంటా. మేం కొత్తిల్లేసుకున్నామని సెప్పిన్నుగదండా. గా ఇంట్లోకెల్లే పోతన్న మండి. బందుజలాగాలువత్తరు గదాండా. అల్లకే మరి యారాజాలు సెయ్యాలి గదండా. ఆదండీ కత" అంటూ పనంతా ముగించుకుని చీర చెంగుకు చేతులు తుడుచుకుంటూ వెళ్లబోయే ప్రశ్నల్నింటికీ ముందుగా తానే సమాధానాలు కలిపి ఇచ్చేసింది లక్ష్మి. రోజంతా ప్రశ్నలా ఉత్సాహంగా ఉంటుంది. పని చేసి అలసిపోయినట్టు కనిపించదు. అదే దానిలోని ప్రత్యేకత!

[illegible]

ఏ బిడ్డకూ సదూచెప్పించలేక పోయిందిట! (చూశారా! ఇలా లక్ష్మి భాష మాకొచ్చేసింది మరి!) వాళ్ళమ్మ పెద్ద పెద్ద కాలనీల్లో పనిచేస్తూ లక్ష్మిని వెంటేసుకు తిరగటం వల్ల, అన్ని భాషలు మాట్లాడే వాళ్ళ ఇళ్ళలో పని చేయటం వల్ల దీనికి చిన్నతనం నుండే అన్ని భాషలూ కొద్ది కొద్దిగా వచ్చాయి. అన్నీ కలగలిపి మాట్లాడుతుంటుంది.

అదీ, దాని ఇంటాయానా పిల్లలూ, తమ్ముళ్ళూ, మరదళ్ళూ, వారి పిల్లలూ అంతా కలసిన ఉమ్మడి కుటుంబం లక్ష్మిది. అందరికీ దీనిమాటే వేదవాక్కు. లక్ష్మి నుండీ చాలానే నేర్చుకోవాలి. బంధు మర్యాద, అపేక్ష, పొదుపు, ఒళ్ళొంచి పని చేయడం అన్నీనూ.

"ఏంటమ్మో గోరండా! తప్పకొత్తరు గదండా. ఇద్గోండి కారడ్డ" అంటూ నాకు గృహప్రవేశపు కార్డు ఇచ్చి "అమ్మోగోరండా అందరమ్మ గోర్లకీ ఇయ్యాల, బెగెల్లానందమ్మో గోరో! అందరూ కలిసొత్తారు గదండమ్మో గోరూ?" అంటూ గబ గబా వెళ్ళిపోయింది. అప్పుడు టైం రాత్రి తొమ్మిది.

లక్ష్మి అలా వెళ్ళగానే నేను ఇంటర్కాం వద్ద కూర్చుని అందరితో మాట్లాడసాగాను.

"ఏమండీ వినోదినిగారూ! ఇన్నేళ్ళుగా మన కాలనీలో పనిచేస్తున్న లక్ష్మి కొత్త ఇంట్లో చేరుతుందిట! గృహప్రవేశం కార్డు కూడా తెచ్చి అందరికీ ఇచ్చినట్లుంది. వెళ్ళకపోతే బావుండదేమో! లక్ష్మికి కోపం వచ్చి మనిళ్ళలో పని మానేస్తే ఇలాంటి పనిమనిషి మనకు దొరకడం కష్టం. ఏమంటారు?" అన్నాను.

"నేనూ అదే అనుకుంటున్నానండీ నర్మదగారూ! వెళ్ళి ముఖం చూపించి వస్తే సరి! పైగా ఆదివారం కూడానాయె! మళ్ళీ అది మనస్సు నొచ్చుకుని మానేస్తే నాకసలు అవదు అది లేకుండా" అంది వినోదిని.

"నా ఆఫీసు టైంకి వచ్చే వాళ్ళెవ్వరూ నాకు దొరకరు. నేను తప్పక వస్తాను" అంది వాసవి.

"లక్ష్మి లేకపోతే నా బ్యాంక్ ఉద్యోగమేమైపోను? రాత్రి వంట కూడా చేసి ఉంచుతుంది లక్ష్మి. నేనూ వస్తాను" అంది దమయంతి.

"లక్ష్మిని వదులుకునే ప్రస్తకే లేదు. ఎవ్వరు రాకున్నా నేను వెళతాను" అంది వనజ.

"నా పిల్లలకెవరు వండి పెట్టి, స్కూల్ బస్సెక్కిస్తారు? మేమిద్దరం ఏడు గంటలకే బయటికెళ్ళి పోతామాయె! నేను రానని ఎలా అనుకున్నారు?" అంది అనుపమ.

"రిటైరయ్యాక ఈ మోకాళ్ళ నొప్పులు వచ్చి నిల్చోలేకపోతే పాపం లక్ష్మి మా యిద్దరికీ ఇంత వండి పెడుతున్నది వేడివేడిగా! కార్లో వెళ్లి వద్దామంటే నేను రెడీ!" అంది అనురాధమ్మ.

పాపం ఇటీవలే స్కూల్ ప్రిన్సిపాల్‌గా రిటైరై మోకాళ్ళ నెప్పులతో మంచం దిగలేక అవస్త పడుతున్నది.

తేనెధార తెలుగు

ప్రాకృతం అనే ముడి ఖనిజం నుంచి
లభించిన మేలిమి బంగారం
తెలుగు!
భాష అనే శిశువు కోసం
అమ్మ కట్టిన ఊయల
తెలుగు!
సాహితీమూర్తులు అనే తేనెటీగలు
సమకూర్చిన తేనెధార
తెలుగు!
పల్లెసీమ అనే పాడియావు
పొదుగు నుండి వచ్చిన పాల తెలుపు
తెలుగు!
పుస్తకం అనే పున్నమికి పూచిన
వెన్నెల వెలుగు
తెలుగు!
తెలుగు వెలిగించింది భాషా దీపాన్ని!
సంస్కృతి అనే చమురు పోసి,
తెలుగు వెలిగించింది
ఆరిపోని అఖండ దీపాన్ని!
ఆంగ్లమైనా, అన్యభాషలైనా
సూర్యుడిలాంటి తెలుగు వెలుగు ముందు
దివిటీలే తప్ప దీటైనవి కాలేవు!
మేడిపండు భాషల మమకారాన్ని వదిలి
తెలుగు మామిడిపండు కమ్మదనాన్ని
చవిచూస్తే చాలు
అమృతం రుచి తెలిసివస్తుంది
అమ్మభాష గొప్పతనం అర్థమవుతుంది

- సోమిశెట్టి వేణుగోపాల్

ఇలా అంతా అంగీకరించాక, ఆరు బయటి పిల్లల ఆటస్థలంలో ఆదవారంతా భోజనాలయ్యాక ఆ రాత్రీ అలవాటు ప్రకారం కలిశారు.

"మనం ఊరికే లక్ష్మి ఇంటి గృహ ప్రవేశానికి వెళ్ళటం ఏం బావుంటుంది? మన స్థాయికి తగినట్లు అందరం కల్సి ఏదో ఒక మంచి బహుమతి తీసుకెళితే లక్ష్మికి సంతోషంగా ఉంటుంది. ఏమంటారు?" అనే ప్రపోజల్ పెట్టింది ప్రేమావతి.

"అలాగే, చెప్పండి ఎంత వేసుకుందాం? ఏం కొందాం?" అని అంతా చర్చించాక "లక్ష్మికి ఒక కలర్ టివి ప్రెజెంట్ చేస్తే ఎలా ఉంటుందటారు?" అని ఉమ అంది.

"అది ఇంట్లో ఎప్పుడుంటుంది గనుక కలర్ టివి చూడను. పైగా దాని గుడిసెలో కరెంట్ ఉంటుందో లేదో! అసలు టి.వి. పెట్టుకునేంత స్థలం ఉండాలి కదా?" తన సంశయం వెలిబుచ్చింది వందన.

చర్చ వాడిగా వేడిగా సాగి చివరకు అంతా కల్సి ఒక కవర్లో తలో ఐదువందలూ వేసుకుని ఇరవై ఇళ్ళకూ కల్సి పదివేలు పెట్టి ఇస్తే ఘనంగా ఉంటుందని నిర్ణయించారు.

అలా ఆ కాలనీ మహిళలంతా లక్ష్మి కొత్తింటి గృహప్రవేశానికి ప్రజెంటేషన్‌తో ప్రపోజల్ను ఏకగ్రీవంగా ఆమోదించారు.

మగవాళ్ళు మాత్రం "మీకేమన్నా పిచ్చా! చాదస్తమా! పనిమనిషి ఇంటికెళ్ళడమేంటి! వింటే ఎవరైనా నవ్విపోతారు! అసలా గుడిసెలో మీరంతా ఎక్కడ కూర్చుంటారు?" అని కోప్పడ్డారు.

"మీకేం ఏమైనా అంటారు, అది పని మానేస్తే అయ్యేది మా పనే! మీకు తెల్లారగానే కాఫీకి పాలెవరు తెస్తారు? ఉదయాన్నే నేవెళ్ళితేలేను. లక్ష్మి పనిలో చేరకముందు పాలు ఏడింటికో ఏడున్నరకో వస్తే 'కాఫీ కాఫీ' అని గొడవెట్టే వారా కాదా!? అది పనిలో చేరినప్పట్నుండీ ఉదయం ఆరుగంటలకే అన్నిళ్ళకూ పాలప్యాకెట్లు తెచ్చిస్తోంది. కనుక మేం వెళ్ళక తప్పదు. కావలిస్తే మీరూ రండి. ఇదిగో చూడండి గృహప్రవేశం కార్డు" అంటూ తన్మయి భర్త భరత్‌కు ఇచ్చింది.

భరత్ కలెక్టరేట్లో గజిటెడ్ ఉద్యోగి. కలెక్టర్ పి.ఏ.గా కూడా ఇటీవల నియమితుడయ్యాడు. ఆ ఇన్విటేషన్ తమ ఆఫీసులో అందరికీ రావటమేకాక కలెక్టర్‌గారు రేపు ఆ గృహప్రవేశానికి వెళ్ళాలనీ త్వరగా రమ్మనీ చెప్పారు. భరత్ కేమీ అర్థంకాక భార్యతో "ఇదేంటి తన్మై! ఆశ్చర్యంగా ఉంది" అన్నాడు.

"ఆ కాంపౌండ్లో ఓ చిన్న గుడిసె వేసుకుని ఉండి ఉంటారు. లేదా రాత్రి కాపలా కోసం ఒక పాకవేసుకోనిచ్చి ఉంటారు ఆ ఇంటి వారు" అంది తన్మయి

"మరి పేర్లు మహాలక్ష్మమ్మ, మహేశ్వరబాబు అని ఉన్నాయే!"



అలుపెరగని సంపాదకులు

పాత్రికేయ వృత్తిపట్ల అంకితభావం కలిగిన పాత్రికేయుడిగా పనిచేయటం - ఇప్పటి కాలమాన పరిస్థితుల్లో - ఒక అసిధారా వ్రతం.

అందులోనూ, ప్రకటనల కోసం వ్యక్తుల మీద, సంస్థల మీద ఆధారపడకుండా చిన్న పత్రికలు నడపలేని ఈ రోజుల్లో ఇద్దరు సంపాదకులు - ఇద్దరూ 85 ఏళ్ళు దాటిన వాళ్ళే - తాము నమ్మిన ప్రమాణాలతో ఇంగ్లీషులో పత్రికలు నడుపుతున్నారు.

ఒకటి - 'త్రివేణి' త్రైమాసిక పత్రిక, మరొకటి - 'న్యూ స్వతంత్ర టైమ్స్' మాస పత్రిక. 'త్రివేణి' సంపాదకుడి వయస్సు 91 ఏళ్ళు 'న్యూ స్వతంత్ర టైమ్స్' సంపాదకుడి వయస్సు 85 ఏళ్ళు. అయినా ఆ వయోభారం వల్ల వాళ్ళ జ్ఞాపక శక్తి క్షీణించనూ లేదు, వాళ్ళ సామర్థ్యానికి వన్నె తగ్గనూ లేదు. ప్రతి యువ పాత్రికేయుడు తెలుసుకోదగ్గ ఆ ఇద్దరు సంపాదకుల పరిచయం . . .

- ములుగు రాజేశ్వరరావు



'త్రివేణి' ఇంగ్లీషు పత్రికకు 85 ఏళ్ళు, దాని ప్రధాన సంపాదకుడికి 91 ఏళ్ళు.

అంటే, ఆయన అప్పట్నుంచీ జర్నలిజంలో ఉన్నారా !!! లేరు. కానీ, ఆయన జర్నలిజంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు.

దేశవిదేశాల్లోని చాలా కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు, విద్యాసంబంధిత శిక్షణా సంస్థలకు, రామకృష్ణ మఠ్ వంటి స్వచ్ఛంద సంస్థలకు, ప్రచురణకర్తలకు, విద్యావిషయక పుస్తకాలు చదివే పాఠకులకు, ప్రముఖుల జీవిత చరిత్రలు చదివేవారికి ఆయన సుపరిచితం- ఆయనే ఐ.వి.చలపతి రావు.

సాధారణ లెక్చరర్‌గానే ఆయన వృత్తి జీవితం ఆరంభమయినా విద్యాసంబంధమైన విషయాల పట్ల ఆయనకున్న అవగాహన, పరిజ్ఞానం చూసి రాష్ట్రంలోని, దేశంలోని చాలా విశ్వవిద్యాలయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు ఆయన సేవలను



85 ఏళ్ళ పత్రిక - 91 ఏళ్ళ ఎడిటర్

దశాబ్దాలుగా వినియోగించుకున్నాయి.....రాష్ట్ర ప్రభుత్వంలో Director of Public Instruction గా 1978లో పదవీ విరమణ చేశాక కూడా Central Institute of English & Foreign Languages వంటి సంస్థల్లో ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ఈ అంశాల పట్ల ఆయనకు ఎంత మక్కువంటే "ఈ వయస్సులో(91) ఎలా వెళ్లగలుగుతున్నారన్న" ప్రశ్నకు...... "స్టెజీదాకా వీల్‌ఛెయిర్‌లో వెడతాను. ఇబ్బందేం లేదు" అంటే అదేమీ పెద్ద పట్టించుకోవాల్సిన సమస్య కాదన్నట్లు తేలిగ్గా చెప్పేశారు.

మీకు జర్నలిజంతో అనుబంధం ఎలా ఏర్పడిందంటే....."కాలేజ్ మ్యాగజైన్‌కు వ్యాసాలు రాసేవాడిని. తరువాత లాహోర్(విభజనకు ముందు) నుండి 'ట్రూ కన్‌ఫెషన్స్' అనే పత్రికకు కథలు రాసేవాడిని. కరాచీనుండి వెలువడే 'ఎలక్ట్రో న్యూస్' అనే పత్రిక సైంటిస్టులకు సంబంధించిన వ్యాసాలు నాచేత రాయించుకునేది. అలా మొదలయింది" అని చెప్పారు. 30కి పైగా పలు అంశాలపై పుస్తకాలు, పలువురి ప్రముఖుల జీవితచరిత్రలు రాశారాయన. ఆయన భాష, శైలి ఆయన బలం.

మరి 'త్రివేణి' పత్రికతో అనుబంధం ఏమిటి? "మహాత్మాగాంధీ క్రమం

(తరువాయి పేజీలో)



సవాళ్ళు పాత్రికేయులకు నిత్యకృత్యమయినా చరిత్రలో కీలక ఘట్టాలుగా మిగిలిపోయే సంఘటనలకు సజీవసాక్షిగానేకాక, వాటిని లక్షలమందితో పంచుకునే అత్యంత అరుదైన అవకాశం చాలా చాలా కొద్దిమందికి మాత్రమే దక్కుతుంది.

ఇక ఆ కొద్దిమందిలోకూడా ఒకరిద్దరికి ఆ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయి. వాటిని వీక్షించుకొని అప్పటివారికేకాక, దశాబ్దాల తరబడి ఇప్పటికీ ఇంకావాటిని ప్రజానీకానికి పంచిపెడుతున్న పాత్రికేయులుశ్రీ వి. వామనరావు.

1947 జూలై నుండి ఇప్పటివరకు ఎత్తిన కలం దించకుండా పత్రికా క్షేత్రాన్ని సుసంపన్నం చేస్తున్న శ్రీ వామనరావు వయస్సు 85 సంవత్సరాలు. స్వగ్రామం కరీంనగర్ కాగా కార్యక్షేత్రం-హైదరాబాద్. మన రాష్ట్రంలోనే కాక, జాతీయస్థాయిలో అమిత గౌరవాభిమానాలను పొందిన పాత్రికేయులు, స్వాతంత్ర్య సమరయోధులు ఖాసా సుబ్బారావు గారికి అల్లుడు.

పాత్రికేయ వృత్తి సౌరభాలనేకాక, ప్రజాసంబంధాలు నెరిపే ప్రభుత్వాధికారిగా, కార్పొరేట్ యాజమాన్య సభ్యుడిగా, సంఘ సేవకుడిగా కూడా వామనరావు తన జీవితాన్ని పరిమళ భరితం చేసుకున్నారు. నిజాం హయాంలోని 'హైదరాబాద్ రాజ్యం' నుండి దిహిందూ, ఆంధ్రపత్రికలకు విలేకరిగా ఆయన జర్నలిస్ట్ జీవితం మొదలయింది.

నిజాంకాలం నాటి రజాకార్ల అరాచకాలను, భారత పోలీస్‌చర్యను, హైదరాబాద్ సంస్థాన విమోచనాన్ని, ఆ సమయంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చిన కె.ఎం.మున్షీతో సాన్నిహిత్యాన్ని, మిలిటరీ గవర్నర్‌గా జెఎన్ చౌదరి



నిజాం నాటి నుంచీ కలం వీరుడు

పాలనను, ఆతర్వాత వచ్చిన వెల్లోడి ప్రజాప్రభుత్వ పాలనను, 1956నాటి ఆంధ్రప్రదేశ్ అవతరణను పాత్రికేయుడిగా ప్రపంచానికి నివేదించారు.

సాధారణ నిబంధనలకు, సంప్రదాయాలకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, చలనచిత్ర, పర్యాటక శాఖకు డైరెక్టరుగా కూడా నేరుగా నియమితులయిన మొదటి, చివరి పాత్రికేయుడాయన. ప్రభుత్వానికీ, ప్రజలకూ, పత్రికలకూ వారధిగా నిలిచే ఈ శాఖ సంచాలకుడిగా ఆయన విధులు నిర్వర్తించే రోజుల్లోనే 1969 తెలంగాణా ఉద్యమం, 1972 నాటి జైఆంధ్ర ఉద్యమం,1971లో భారత్-పాక్ యుద్ధం

(తరువాయి పేజీలో)

నవంబరు 16 - జాతీయ పత్రికా దినోత్సవం

(త్రివేణి-చలపతిరావు)

తప్పకుండా చదివిన పత్రిక అది. దాని సలహామండలి అధ్యక్షులుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉండేవారు. జవహర్‌లాల్ నెహ్రూ, సరోజినీనాయుడు, హరీంద్రనాథ్ చటోపాధ్యాయ, రాజగోపాలాచారి, అరబిందో వంటి ప్రముఖులు వ్యాసాలు రాసేవారు. అనేక సంస్కరణోద్యమాలకు శ్రీకారం చుట్టిన అమూల్యమైన వారసత్వ సంపదవంటి తొలినాటి పత్రికలు చాలామటుకు అంతరించిపోగా ఒకటో అరో మిగిలాయి.వాటిలో త్రివేణి ఒకటి. కోలవెన్ను రామకోటేశ్వరరావు మద్రాస్‌నుండి ప్రారంభించిన ఈ పత్రికను ఎలాగయినా బతికించుకుందామన్న తపనలో అది బెంగుళూరు, మళ్ళీ మద్రాస్, బందర్‌ల మీదుగా 1991లో హైదరాబాద్‌లో నా దగ్గరకు చేరింది. దీన్ని ఎలాగయినా నిలబెట్టాలని ఒక ట్రస్ట్ ఏర్పాటుచేసి నడుపుతున్నా. ప్రభుత్వపరంగా కాస్త సహాయం ప్రకటనలరూపంలో అందితే నా మీద కాస్త భారం తగ్గుతుంది. అయినా వాటికోసం చూస్తూ నిరాశ పడి నాణ్యత, ప్రమాణాల విషయంలో రాజీపడదలుచుకోలేదు. అందుకే నా తదనంతరంకూడా అది అదే ప్రాభవంతో ప్రచురితమయ్యే ఏర్పాటుచేస్తున్నా..." అంటారు 'త్రివేణి' సంపాదకులు శ్రీ ఐ.వి. చలపతిరావు.

నిజానికి చలపతిరావుగారు ఒక మంచి విద్యావేత్తయినా, ఒక మంచి పత్రిక, మంచి విలువలను ప్రబోధించే, విజ్ఞానాన్ని పంచే పత్రికను పూర్వ వైభవంతో బతికించుకోవాలన్న ఆయన తపన, నిబద్ధత చూస్తే నూటికి నూరు శాతం..కాదు వెయ్యిశాతం ఆయనలో ఒక నిఖార్సయిన పాత్రికేయుడి విశ్వరూపం కనిపిస్తుంది. ★

(న్యూ స్వతంత్ర టైమ్స్-వామనరావు)

జరిగాయి. దీనికి ముందూ తర్వాత ముగ్గురు ముఖ్యమంత్రుల దగ్గర, రాష్ట్రపతి పాలనలో గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్ దగ్గర వృత్తిపరమైన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు.

ఇప్పుడు మీరు చదువుతున్న ఈ 'ఆంధ్రప్రదేశ్' మాసపత్రికలో సంపాదకీయం ప్రవేశపెట్టింది తనే అంటారు. భవాన్స్ జనరల్, డక్కన్ క్రానికల్ వంటి పలు పత్రికల్లో ఆయన విరివిగా, నిరాటంకంగా కాలమ్స్ రాశారు.

తొలినాటి తెలుగు పత్రికల్లో మణిపూసగా భాసిల్లిన 'స్వతంత్ర', 'స్వరాజ్య' పత్రికల స్థాపక సంపాదకులైన తన మామగారు ఖాసా సుబ్బారావుగారి స్మృత్యర్థం 1986లో శ్రీవామనరావు, 'న్యూ స్వతంత్ర టైమ్స్' పత్రికను ప్రారంభించారు. ఇప్పటికీ ఈ ముదిమి వయస్సులో కూడా నిరాటంకంగా, ఉత్సాహంగా ఒంటిచేత్తో నడుపుకుంటూపోతున్నారు.

అవార్డులు, రివార్డులు ఆయన ఖాతాలో పుష్కలంగా ఉన్నా నిండుగా, గుంభనంగా ఒక మహానదిలా సాగిపోతున్న ఆయన వ్యక్తిగతజీవితం–వృత్తిపరంగా మధురానుభూతులగతం, ప్రవృత్తిపరంగా చక్కటి ప్రజాసంబంధాలు, సత్సంబంధాల వర్తమానం. ★

వయో వృద్ధుల రక్షణకు కొత్త మార్గదర్శకాలు

కేంద్రం నుంచి అన్ని రాష్ట్రాలకూ జారీ



ఇళ్లల్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధుల రక్షణ, భద్రత కోసం పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేలా రూపొందించిన మార్గదర్శకాలను కేంద్ర హోంశాఖ ఇటీవల జారీ చేసింది. వృద్ధుల సంరక్షణకు పోలీసులు ఇంతవరకు పాటిస్తున్న విధానాలను సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది.

వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వృద్ధులు వారి పరిసరాలు ఎంత వరకు నేరాలు జరిగేందుకు అవకాశాలున్నాయి? పూర్తి వివరాలతో డేటాబేస్‌ను రూపొందించి, సిద్ధంచేయాలని కేంద్ర హోంశాఖ సూచించింది. వృద్ధులు నివసిస్తున్న పరిస్థితులు, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు తమ తమ పోలీసు స్టేషన్ పరిధుల్లో ఎవరికి వారే వృద్ధుల పరిరక్షణకు ఒక విధానాన్ని రూపొందించుకోవాలని ఆ శాఖ పేర్కొంది. అన్ని పోలీసుస్టేషన్లూ తగిన విధంగా కృషి చేసేలా పోలీసు కేంద్ర కార్యాలయం శ్రద్ధ తీసుకుని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు చేసుకోవాలని ఆ శాఖ వివరించింది.

వృద్ధులతో సీనియర్ పోలీసు అఫీసర్లు విధిగా నిత్యం స్వయంగా సంప్రదిస్తుండాలనీ, వృద్ధులు నివాసముండే పరిసరాల్లో రేయింబవళ్లూ గస్తీ తిరుగుతుండాలనీ హోంశాఖ సూచించింది. అదేకాక రోజంతా పని చేసేలా టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వృద్ధుల రక్షణ కోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

వృద్ధులపై ఎవరైనా నేరాలకు పాల్పడితే అలాంటి దారుణ ఉదంతాలను తేలిగ్గా పరిగణించకుండా అందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది.

సంపన్న కుటుంబాలలోని వృద్ధులకు ఎక్కువగా ప్రమాదాలు పొంచి ఉంటాయనీ, వారి వ్యక్తిగత భద్రతా సిబ్బంది, డ్రైవర్లు, ఇంట్లోని పనివారు, ఇతర సహాయకులు, వారి ఇళ్లలో అద్దెకుంటున్న వారి పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని ఆ శాఖ సూచించింది. పోలీసుస్టేషన్లలో నమోదై వున్న వృద్ధుల వివరాల రికార్డులను సీనియర్ పోలీసు ఆఫీసర్లు నిత్యం పరిశీలిస్తుండాలనీ, సామాజిక కార్యకర్తలు లేదా ఏదైనా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి గస్తీ తిరిగే సిబ్బంది ఒంటరిగా ఉండే వృద్ధుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులు పరిశీలించాలనీ ఆ శాఖ వివరించింది. నడక (జాగింగ్) కు వెళ్లినప్పుడు, షాపులకు వెళ్లినప్పుడు ఇళ్లకు వచ్చే సేల్స్ సిబ్బంది విషయంలో వృద్ధులు ఎలా వ్యవహరించాలి, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే విషయాలను వారికి అవగాహన కల్పించాలని హోంశాఖ సూచించింది.

– వి. రాజఫణి

సెప్టెంబర్ 22 : హైదరాబాద్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. కూకట్‌పల్లిలోని ముళ్ళకత్వ చెరువు సుందరీకరణ, కెపీహెచ్‌బీ నుంచి హైటెక్ సిటీ వరకూ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మియాపూర్ నుంచి ఎల్లమ్మబండ రహదారి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం హాఫీజ్‌పేట ఫ్లైఓవర్ వద్ద నుంచి మంజీరా వరకూ నిర్మించనున్న రహదారికి పునాదిరాయి వేశారు. మాదాపూర్‌లోని ఎన్‌ఐయుహెచ్‌లో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

సెప్టెంబర్ 23 : ఢిల్లీ పర్యటన నిమిత్తం బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో జాతీయ సమగ్రతా మండలి సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఏపీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు శ్రీ బొత్స సత్యనారాయణతో భేటీ అయ్యారు. రాత్రి ఏ.పి. భవన్‌లో బసచేశారు.

సెప్టెంబర్ 24 : ఢిల్లీ ఏపీ భవన్‌లో సీమాంధ్ర ప్రాంత ఎంపీలతో సమావేశమయ్యారు. ఢిల్లీలో కేంద్రమంత్రి శ్రీ థామస్‌తో రాష్ట్రమంత్రి శ్రీ శ్రీధర్‌బాబుతో కల్సి సమావేశమయ్యారు. ఆహార భద్రత అంశంపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు.

సెప్టెంబర్ 25 : క్యాంపు కార్యాలయంలో సీమాంధ్రప్రాంత మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, తదితరులు కలుసుకున్నారు. హైదరాబాద్ నాంపల్లిలో హజ్‌భవన్‌లో 'హజ్ యాత్ర-2013'ను లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. సచివాలయంలో 'పురపాలక, పట్టణాభివృద్ధి' శాఖపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టుకు భద్రత విషయంలో 2013 సంవత్సరానికి గాను లండన్ రోస్పా సంస్థ నుండి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ 'గోల్డ్' అవార్డు దక్కడంపై మెట్రో రైలు ఎం.డీ. ఎన్వీఎస్ రెడ్డిని, సిబ్బందిని అభినందించారు.

సెప్టెంబర్ 26 : క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్యకర్తలు, తదితరులు కలుసుకున్నారు.

సెప్టెంబర్ 27 : క్యాంపు కార్యాలయంలో కేంద్రమంత్రి శ్రీమతి పురంధేశ్వరితో సమావేశమయ్యారు. క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

సెప్టెంబర్ 28 : క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత నేతలు కలుసుకున్నారు. హైదరాబాద్ నుండి తిరుపతి చిత్తూరు జిల్లా పర్యటనకు బయలు దేరారు. తిరుపతి రేణిగుంట విమానాశ్రయంలో పలువురు నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. విమానాశ్రయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులు, శాసనసభ సభ్యులు, ఐకాస నాయకులు తదితరులు కలుసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా హెలికాప్టర్‌లో కలికిరికి చేరుకున్నారు. కలికిరిలోని తన నివాసంలో ఆత్మీయులతో, స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. సాయిబాబాగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి కలికిరిలో తన నివాసంలో బస చేశారు.

సెప్టెంబర్ 29 : కలికిరిలో తన స్వగృహంలో పలు అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యల ను విని, వినతి పత్రాలు స్వీకరించారు. పీలేరు నియోజకవర్గంలో ఘరికోన సాగునీటి ప్రాజెక్టు ప్రగతిపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్షించారు. కలికిరి నుండి హెలికాప్టర్‌లో కడప జిల్లా లక్కిరెడ్డి పల్లెకు చేరుకున్నారు. మాజీమంత్రి ఆర్. ఆర్. రాజగోపాల్ రెడ్డి స్మృతికి ఘనంగా నివాళు



లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పలకరించారు. తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.

సెప్టెంబర్ 30 : క్యాంపు కార్యాలయంలో కేంద్రమంత్రి శ్రీ సాయిప్రతాప్‌తో సమావేశం అయ్యారు. క్యాంపు కార్యాలయంలో పలువురు సీమాంధ్ర ప్రాంత మంత్రులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ఇన్‌ఛార్జి డిజీపీగా నియమితులైన శ్రీ ప్రసాదరావు క్యాంపు కార్యాలయంలో సి.ఎం.ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర బడ్జెట్ తయారీ విధానాన్ని, అందుకు అనుసరించాల్సిన నిబంధనల ను వివరిస్తూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పుష్పా సుబ్రహ్మణ్యం రచించిన 'బడ్జెట్ కరదీపిక'ను క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

అక్టోబర్ 1 : గాంధీజీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు సందేశమిచ్చారు. గాంధీజీ సిద్ధాంతాన్ని అనుసరించి, ఆయన కలలను సాకారం చేయడంలో ప్రజలంతా సహకరించాలని కోరారు. సచివాలయంలో సీమాంధ్ర ప్రాంత నాయకులు కలుసుకున్నారు.

అక్టోబర్ 2 : గాంధీ జయంతి సందర్భంగా శాసనసభా ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం లంగర్‌హౌస్ చేరుకుని బాపూఘాట్ వద్ద నివాళులర్పించారు. సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ నగరంలోని నెక్లెస్ రోడ్డులో మెట్రో రైలు నమూనా బోగీని ఆవిష్కరించారు. క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులతో సమావేశమయ్యారు.

అక్టోబర్ 3 : క్యాంపు కార్యాలయంలో కేంద్రమంత్రి శ్రీమతి కిల్లి కృపారాణి, రాష్ట్రమంత్రి బస్వరాజు సారయ్య వేర్వేరుగా సమావేశమయ్యారు. క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులు, శాసనసభ, శాసనమండలి సభ్యులతో సమావేశమయ్యారు.

అక్టోబర్ 4 : క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత నేతలతో సమావేశమయ్యారు. సీమాంధ్ర ప్రాంతంలోని శాంతిభద్రతల పరిస్థితిపై డీజీపీతో క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

అక్టోబర్ 5 : హైదరాబాద్ బేగంపేట మేరిగోల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఇన్ఫాంట్ అండ్ చైల్డ్ న్యూట్రిషన్ సదస్సును ప్రారంభించారు. రెండురోజుల పర్యటన నిమిత్తం చిత్తూరు జిల్లాకు బయలుదేరారు. తిరుమల పద్మావతి అతిథిగృహంకు సతీసమేతంగా చేరుకున్నారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీవారిని సతీసమేతంగా దర్శనం చేసుకున్నారు. రాత్రి తిరుమలలో పద్మావతి వసతి గృహంలో బసచేశారు.

అక్టోబర్ 6 : తిరుపతి పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్నారు. హైదరాబాద్‌లోని జూపార్కుకు చేరుకుని 'నెహ్రూ జూలాజికల్ పార్కు గోల్డెన్ జూబ్లీ' ఉత్సవాలను ప్రారంభించారు. జూపార్కులో నెహ్రూ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ మహంతి, ఇంఛార్జి డీజీపీ శ్రీ ప్రసాదరావు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఇంటెలిజెన్స్ అధికారులతో సీమాంధ్ర ప్రాంత పరిస్థితులపై సమీక్షించారు. క్యాంపు కార్యాలయంలో ఏపిజెన్‌కో, ట్రాన్స్‌కో డిస్కం అధికారులతో సమావేశమయ్యారు. సీమాంధ్ర ప్రాంత విద్యుత్ పరిస్థితిపై సమీక్షించారు. చిత్తూరు జిల్లా వాసుల తాగునీటి కష్టాలకు తెరదించేందుకు బృహత్తర ప్రణాళికకు ఆమోద ముద్ర వేశారు.

అక్టోబర్ 7 : సచివాలయంలో సీమాంధ్ర ప్రాంత నేతలు కలుసుకున్నారు. సచివాలయంలో, క్యాంపు కార్యాలయంలో వేరువేరుగా జాతీయ మీడియాతో మాట్లాడారు.

అక్టోబర్ 8 : క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత విద్యుత్ ఉద్యోగుల ఐకాస నేతలతో

సమావేశమయ్యారు. అనంతరం సీమాంధ్ర ప్రాంత నేతలు, తదితరులను కలిశారు.

అక్టోబర్ 9 : ఏపీఎన్జీవోలు, ఇతర ఉద్యోగ సంఘాల నేతలతో సచివాలయంలో సమ్మెపై చర్చలు జరిపారు. క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత నేతలు, తదితరులతో సమావేశమయ్యారు. బంగాళాఖాతంలో 'ఫైలిన్' పెను తుపాను ఏర్పడిన నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

అక్టోబర్ 10 : సచివాలయంలో సీమాంధ్ర విద్యుత్ ఉద్యోగులతో సమ్మెపై చర్చలు జరిపారు. అనంతరం సీమాంధ్ర ఉపాధ్యాయ ఐకాస నేతలతో సమ్మెపై చర్చలు జరిపారు. 'ఫైలిన్' తుపాను నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు.

అక్టోబర్ 11 : సచివాలయ సీమాంధ్ర ప్రాంత ఉద్యోగులతో సచివాలయంలో సమావేశమయ్యారు. సమ్మెపై చర్చలు జరిపారు. సమ్మెను విరమించాలని కోరారు. అనంతరం వివిధ సీమాంధ్ర ప్రాంత ఉద్యోగ సంఘాలతో సమ్మెపై వేరువేరుగా చర్చలు జరిపారు. గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం సభ్యులు, పీజీఎఫ్ సభ్యులు, తదితరులు సచివాలయంలో కలిసి గ్రంథాలయ ఉద్యోగులకు 010 జి.ఓ. కింద వేతనాలు చెల్లించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. సమైక్యాంధ్ర రైతు ఐక్య కార్యాచరణ సమితి అధ్వర్యంలో రైతు సంఘాల ప్రతినిధులు క్యాంపు కార్యాలయంలో కలిశారు. 'ఫైలిన్' తుపాను నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ముందస్తు ఏర్పాటు చేసుకుని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అక్టోబర్ 12 : 'ఫైలిన్' తుపానుపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అన్ని శాఖలను అప్రమత్తం చేశామని, తుపానును సమర్థంగా ఎదుర్కొంటామని అన్నారు. సచివాలయంలో మంత్రులు, శాసనసభ, మండలి సభ్యులు తదితరులు కలుసుకున్నారు. క్యాంపు కార్యాలయంలో 'ఫైలిన్' తుపాను సహాయక పునరావాస చర్యలపై అధికారులతో సమీక్షించారు.

అక్టోబర్ 13 : 'ఫైలిన్' తుపాను ప్రభావిత ప్రాంతాల్లో వేగంగా సహాయచర్యలు చేపట్టాలని జిల్లాల అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. 'ఫైలిన్' తుపాను విపత్తు నుంచి ప్రజలను కాపాడేందుకు, సహాయక చర్యలు చేపట్టేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా, ఆర్మీ, నౌకాదళం, వాతావరణ శాఖ అధికారులు, ప్రజలు తదితర విభాగాలన్నింటికి కృతజ్ఞతలు తెలిపారు. విజయదశమి పర్వదిన సందర్భంగా రాష్ట్ర ప్రజలందరకు, దేశ, విదేశాలలోని ప్రవాసాంధ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 'ఫైలిన్' తుపాన్‌పై క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. తుపాను వల్ల నష్టపోయిన వారిని ఆదుకునేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరగా పంట నష్టాలపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ విపత్తు సహాయక దళం మాదిరిగానే వెంటనే రాష్ట్రంలోనూ 'విపత్తు సహాయక దళం' ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. డీజీపీ, అగ్నిమాపక శాఖ అధికారులు కలిసి ఈ దళానికి ఇవ్వాల్సిన శిక్షణపై ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎం.ఎం. పళ్లంరాజుతో సమావేశమయ్యారు.

అక్టోబర్ 14 : రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ శంషాబాద్ విమానాశ్రయం నుంచి 'నూతన ఎయిర్ కోస్టా' విమాన సర్వీసులకు ప్రారంభోత్సవం చేశారు. 'ఫైలిన్' తుపాను తర్వాత జరుగుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలపై క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాల అధికారులతో సమీక్షించారు. క్యాంపు కార్యాలయంలో మంత్రులు, శాసనసభ, శాసనమండలి సభ్యులు, తదితరులు కలుసుకున్నారు.

అక్టోబర్ 15 : సచివాలయంలో మంత్రులు, శాసనసభ, శాసనమండలి సభ్యులు, తదితరులు



కలుసుకున్నారు. క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత నేతలు, తదితరులు కలుసుకున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయ, పునరావాస చర్యలపై సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు.

అక్టోబర్ 16 : రాష్ట్రంలో ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. జలవిహార్ నెక్లెస్‌రోడ్‌లో డీజీపీ ప్రసాదరావు కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్రంలోని విద్యుత్ సమస్యపై క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

అక్టోబర్ 17 : హైదరాబాద్ హోటల్ పార్క్ హాయత్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయంలో మంత్రుల బృందంతో కల్సి ఏపీఎన్జీవో ఉద్యోగ సంఘాలతో సమ్మెపై చర్చలు జరిపారు. సమ్మె విరమించాలని కోరారు. క్యాంపు కార్యాలయంలో మంత్రులు, శాసనసభ, శాసనమండలి సభ్యులు, తదితరులను కలుసుకున్నారు.

అక్టోబర్ 18 : క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీ టి.జి.వెంకటేష్‌తో సమావేశమయ్యారు. సచివాలయంలో వైకాపా ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు. అసెంబ్లీని తక్షణమే సమావేశపరచాలని కోరారు. క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత నేతలు, తదితరులు కలుసుకున్నారు.

అక్టోబర్ 19 : అనారోగ్యంలో మరణించిన ప్రముఖ రచయిత, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత



శ్రీ రావూరి భరద్వాజ నివాసానికి వెళ్ళి నివాళు లర్పించారు. క్యాంపు కార్యాలయంలో మంత్రులు, శాసనసభ, శాసనమండలి సభ్యులు, తదితరుల్ని కలుసుకున్నారు.

అక్టోబర్ 20 : విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రాంతాలలో పర్యటించడానికి బయలుదేరి వెళ్ళారు. శ్రీకాకుళం జిల్లాలో తుఫానుకు దెబ్బతిన్న ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో పర్యటించి రైతులు, ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. బొంకూరు, కవిటి మండల ప్రాంతంలో మత్స్యకారులు, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నష్టపోయినవారికి చెక్కులు అందజేశారు. అనంతరం హెలికాప్టర్‌లో విశాఖపట్నం చేరుకున్నారు. విశాఖనగరం వేదికగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు సంబంధించిన ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని ఆవిష్కరించారు. విశాఖపట్నం విమానాశ్రయంలో వీఐపీ లాంజ్‌లో అధికారులు, సీమాంధ్ర ప్రాంత మంత్రులు, శాసనసభ సభ్యులు తదితరులతో సమావేశమయ్యారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.

అక్టోబర్ 21 : ఘోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

- ఎ.మధుసూదనరెడ్డి

నడుస్తున్న చరిత్ర



అవార్డులు - రివార్డులు

* రసాయన శాస్త్రాన్ని కంప్యూటర్ ప్రపంచంతో అనుసంధానించిన అమెరికా శాస్త్రవేత్తలు మార్టిన్ కార్ల్‌ప్లాన్, మైఖేల్ లెంట్, ఆరీష్ వార్షెల్‌లకు నోబెల్ పురస్కారం లభించింది.
* పాకిస్థాన్ యువ సాహసి, హక్కుల కార్యకర్త మలాలాయూసఫ్ జాయుకు ఈ ఏడాదికి అత్యంత ప్రతిష్ఠాత్మక ఐరోపా పార్లమెంటు మానవహక్కుల అవార్డు లభించింది.
* తన కథా రచనలతో సమకాలీనతను, మానవ సంబంధాలను వేళవించి పాఠకులకు అందించిన కెనడా రచయిత్రి అలిస్ మన్రో నోబెల్ సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు.
* ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడిగా పేరొందిన డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ (88)కు ఇందిరాగాంధీ జాతీయ సమగ్రత అవార్డు ప్రకటించారు.
* రసాయన ఆయుధాల చెరనుంచి ప్రపంచాన్ని విడిపించేందుకు విశేష కృషి చేస్తున్న ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్‌కు నోబెల్‌శాంతి బహుమతి ప్రకటించారు.
* దైవకణం గురించి దాదాపు 50 ఏళ్ళ క్రితం ఊహించి ప్రపంచానికి చెప్పిన శాస్త్రవేత్తలు పీటర్ హిగ్స్, ఫ్రాంకోయిస్ ఇంగ్లర్ట్ ఈ ఏడాది భౌతిక శాస్త్ర నోబెల్ పురస్కారానికి ఎంపికయ్యారు.
* 2012వ సంవత్సరానికి గాను జాతీయ మత సామరస్య అవార్డును ఢిల్లీకి చెందిన ఫౌండేషన్ ఫర్ కమిటీ అండ్ నేషనల్ సాలిడారిటీ సంస్థ గెలుచుకుంది. అలాగే 2011వ సంవత్సరానికి గాను మిజోరాంకు చెందిన కష్మియానా, ఒడిశాకు చెందిన ఎండి అబ్దుల్‌లకు సంయుక్తంగా లభించింది.
* నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు ఇందిరాగాంధీ అఫిషియల్ లాంగ్వేజ్ అవార్డు లభించింది.
* ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం అందజేసే '2013 ఛాంపియన్ ఆఫ్ ది ఎర్త్' పురస్కారానికి భారతీయ అమెరికన్ శాస్త్రవేత్త వీరభద్రన్ రామనాథన్ ఎంపికయ్యారు.
* భారతీయ అమెరికన్ కవి రఫీక్ కత్వారీ ప్రతిష్ఠాత్మక ఐరిష్ అంతర్జాతీయ ప్యాట్రిక్ కవనాగ్ పొయెట్రీ పురస్కారానికి ఎంపికయ్యారు.
* భారత పర్యావరణ వేత్త బంకర్‌రామ్, పాకిస్థాన్ విద్యా హక్కుల కార్యకర్త మలాలాలు 2013 సంవత్సరానికి క్లింటన్ గ్లోబల్ సిటిజన్స్ అవార్డుల అందుకున్నారు.
* హైదరాబాద్‌లో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డిని మాస్టర్ ఆఫ్ వరల్డ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అవార్డు లభించింది.

నియామకాలు

- ✔ భారత్‌లో పాక్ రాయబారిగా సయ్యద్ ఇబ్నె అబ్బాస్ నియమితులయ్యారు.
- ✔ ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్ (ఏబీసి) నూతన ఛైర్మన్‌గా టాటామోటార్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్ర పిషారోడి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ✔ జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ ఛైర్మన్‌గా జస్టిస్ ఈశ్వరయ్య బాధ్యతలు స్వీకరించారు.
- ✔ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్‌గా వి. భాస్కర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1981 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి.

రాష్ట్రీయం

- మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- గిరిజనుల హక్కులు, స్వాతంత్ర్యం కోసం పోరాడిన కొమురంభీం వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది.
- ఇంటర్ పరీక్షలకు మార్చి 12వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.
- ప్రభుత్వ పాఠశాలలో చదివే ఆడపిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నవంబర్ నెలలో ముఖ్యమైన రోజులు

1	ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినం
12	జాతీయ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవం
14	బాలల దినోత్సవం, జవహర్‌లాల్ నెహ్రూ జయంతి
16	జాతీయ ప్రెస్ దినోత్సవం, మూగల దినోత్సవం
18	పులిని జాతీయ జంతువుగా ఆమోదించిన దినం
19	ఇందిరాగాంధీ జయంతి జాతీయ సమైక్యతాదినోత్సవం
26	జాతీయ 'లా' దినోత్సవం

జాతీయం

- భారత ఎన్నికల ప్రక్రియలో మరో కీలక అధ్యాయానికి కేంద్ర ఎన్నికల సంఘం తెరలేపింది. పై అభ్యర్థులు ఎవరూ వద్దు (నన్ ఆఫ్‌ది ఎబౌ - నోటా) అనే మీటను ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. బ్యాలెట్ పత్రాల్లో కూడా 'పై అభ్యర్థులు ఎవరూ వద్దు అన్నగదిని పెడతారు. పోటీ చేసిన అభ్యర్థులు ఎవరూ నచ్చనపుడు ఆ ఉద్దేశ్యాన్ని తెలియపరిచే హక్కును ఓటరు వినియోగించుకునేందుకు వీలుగా దీనిని ఏర్పాటు చేస్తున్నారు.
- పోలీసు కస్టడీలో కాని, జైలులో కానీ ఉన్నప్పటికీ దోషిగా నిరూపణ కానపుడు ఓటరు జాబితాలో పేరున్న పౌరులెవరైనా ఓటరుగా కొనసాగవచ్చని, ఎన్నికల్లో పోటీకూడా చేయవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.
- విదేశాలకు విద్య, ఉద్యోగాల కోసం వెళ్ళేవారి సర్టిఫికెట్ల ప్రభుత్వ ధ్రువీకరణకు ఆన్‌లైన్ విధానం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- పిల్లలను ఐదు రకాల జబ్బుల నుంచి కాపాడే 'పెంటావాలెంట్' టీకాను దేశవ్యాప్తంగా ప్రవేశ పెట్టడానికి టీకా కార్యక్రమ జాతీయ సాంకేతిక సలహా బృందం అనుమతి ఇచ్చింది.
- దేశ ప్రజలకు ఆధార్ కార్డులను జారీ చేసే విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థకు చట్టబద్ధత కల్పించే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.
- ప్రభుత్వంలోని అన్ని శాఖలు, కంపెనీలు, సంస్థల ఉద్యోగాల్లో వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్లు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్రాజెక్టును రాజస్థాన్‌లో ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. జైపూర్‌కు

సమీపంలోని సాంబార్ సరస్సు వద్ద 23 వేల ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పే ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించారు.

- భారత రైల్వేల కోసం తొలిసారిగా అత్యంత శక్తివంతమైన 5500 హెచ్.పీ. రైలింజన్‌ను (సెప్టెంబర్ 26న) ప్రారంభించారు. వారణాసిలోని డీజిల్ లోకోమోటివ్ వర్క్స్ ఈ ఇంజిన్‌ను రూపొందించింది.
- భారత సుప్రీంకోర్టుకు పోస్టల్ డిపార్టుమెంట్ ప్రత్యేక పిన్‌కోడ్ - 110201 ను (సెప్టెంబర్ 26న) ప్రవేశపెట్టింది.

అంతర్జాతీయం

- పాకిస్తాన్ మాజీ సైనిక పాలకుడు ముషారఫ్‌కు ఎట్టకేలకు గృహ నిర్బంధం నుంచి విముక్తి లభించనుంది. అక్బర్ బుగ్తీ హత్య కేసులో పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఆయనకు బెయిలు మంజూరు చేయడంతో అందుకు మార్గం సుగమమైంది.
- అల్‌ఖైదా నేత లిబిని అమెరికా దళాలు బందీగా పట్టుకుని తీసుకెళ్ళినందుకు ప్రతీకారంగా తిరుగుబాటు దళాలు లిబియా ప్రధాని అలీ జైదన్‌ను అపహరించాయి. ఆరుగంటల అనంతరం ఎలాంటి హానీ తలపెట్టకుండా ఆయనను వదిలిపెట్టాయి.
- ఆస్ట్రేలియా 28వ ప్రధానిగా లిబరల్ పార్టీ నేత టోనీ అబోట్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.
- భారత్‌కు వాసెనార్ త్రైటేరియా రికగ్నిషన్ అరేంజ్‌మెంట్ సంస్థలో అధికారిక గుర్తింపు లభించింది. అటువంటి గుర్తింపు పొందిన దేశాలలో భారత్ పదిహేడవది.
- బుకర్ ప్రైజ్ పరిధిని విస్తరించాలని నిర్ణయించారు. ప్రస్తుతం బుకర్‌ను ఇంగ్లీషు మాట్లాడే దేశాలకు చెందిన రచయితలకు మాత్రమే ప్రదానం చేసేవారు. విస్తరించిన పరిధి వల్ల ఇక నుంచి ప్రపంచంలో ఏదేశ రచయిత అయిన ఈ ప్రైజ్ కోసం పోటీ పడొచ్చు.
- జర్మనీ పార్లమెంట్ ఎన్నికల్లో ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల నేతృత్వంలోని క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్ విజయం సాధించింది.
- కంబోడియా ప్రధానమంత్రిగా మరో ఐదేళ్ళ కాలానికి హున్‌సేన్‌ను పార్లమెంట్ ఎన్నుకుంది.
- ఫిలిప్పీన్స్ సుందరి మెగాన్ యంగ్ (23) మిస్ వరల్డ్ - 2013గా ఎంపికైంది.

వార్తలు - విశేషాలు

- వ్యర్థ జలాలు, సూర్యరశ్మిని ఉపయోగించి హైడ్రోజన్ వాయు ఇంధనం తయారు చేసే పరికరాన్ని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ యాట్ 'పీ' ఆధ్వర్యంలోని అధ్యయన బృందం ఈ మిశ్రమ పరికరాన్ని కనుగొంది. సూర్యరశ్మిలోని ఫొటో ఎలక్ట్రోకెమికల్ సెల్ (పీఈసీ) అనే కణం, సూక్ష్మజీవ ఇంధన కణాలను (ఎంఎఫ్‌సీ) సమ్మిళితం చేసి ఈ పరికరం ఇంధన వాయువును వెలువరిస్తుంది.
- ప్రముఖ నటుడు శ్రీహరి (49) కన్నుమూశారు. తెలుగు తెర 'షేర్‌ఖాన్'గా పేరు తెచ్చుకున్న ఆయన పలు తెలుగు, హిందీ, తమిళ చిత్రాల్లో నటించి తనదైన ముద్రవేసుకున్నారు.
- సౌర కుటుంబానికి అవల అంతరిక్షంలో ఒంటరిగా తేలుతున్న గ్రహాన్ని గుర్తించామని ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. పీఎస్ఓజె318.5-222 అనే ఈ వాయు గ్రహం నక్షత్రం చుట్టూ పరిభ్రమించకుండా తేలుతుండడం గమనార్హం.
- అమెరికా మేధావుల వేదిక, కార్నెగీ ఎండోమెంట్ ఆఫ్ ఇంటర్నేషనల్ పీస్‌లో భారత్ పారిశ్రామిక వేత్త రతన్ టాటాకు చోటు దక్కింది.

క్రీడలు

- తన సొంత గడ్డపై 200 టెస్ట్ ఆడడమే తన చివరి మ్యాచ్‌గా భారత క్రికెట్ బ్యాట్స్‌మన్ సచిన్ టెండూల్కర్ తన రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. త్వరలో జరిగే 200 మ్యాచ్‌తో తాను క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ఆయన ప్రకటించాడు.
- క్రమశిక్షణ రాహిత్యం అభియోగంతో భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) ఏన్ పట్టర్ గుత్తా జ్వాలపై విధించిన జీవితకాల నిషేధాన్ని హైకోర్టు నిలిపివేసింది. 'బాయ్' విచారణ కమిటీ తుది నిర్ణయం తీసుకునే వరకూ జ్వాలను ఆడనివ్వాలని హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొంది.
- రఫెల్ నాదల్ (స్పెయిన్) ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో తిరిగి నంబర్‌వన్ స్థానానికి ఎగబాకాడు. తాజా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో జకోవిచ్ (సెర్బియా) రెండో స్థానానికి పడిపోయాడు.
- సానియామీర్జా చైనా ఓపెన్ డబుల్స్ టైటిల్ విజేతగా నిలిచింది. మహిళల డబుల్స్ ఫైనల్లో సానియా కారాబ్లాక్ (జింబాబ్వే) జోడీ ఈ ఘనత సాధించింది.
- ప్రపంచ సీనియర్ చాంపియన్ షిప్‌లో మనదేశానికి చెందిన సందీప్ యాదవ్ పురుషుల గ్రీకో రోమన్ 66 కిలోల విభాగంలో కాంస్య పతకం లభించింది.
- డ్యురాండ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను మహ్మదీన్ స్పోర్టింగ్ క్లబ్ గెలుచుకుంది.
- సింగపూర్ గ్రాండ్ ప్రీ రేసులో రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ విజేతగా నిలిచాడు.
- ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌లో మనదేశానికి చెందిన ఆర్చరి దీపికా కుమారి రజత పతకం సాధించింది.
- ఐపీఎల్ మాజీ కమీషనర్ లలిత్ మోడీపై బీసీసీఐ (సెప్టెంబర్ 25న) జీవిత కాల నిషేధం విధించింది. తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యం, అధికార దుర్వినియోగానికి పాల్పడినందుకు నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది.
- మన రాష్ట్రానికి చెందిన గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి కాష్మెంట్ గ్రాండ్ ప్రీ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచింది.
- బీసీసీఐ అధ్యక్షుడిగా శ్రీనివాసన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ఆసియా రోయింగ్ పోటీల్లో పురుషుల సింగిల్ స్కల్ ఈవెంట్‌లో స్వరణ్‌సింగ్ బంగారు పతకాన్ని సాధించాడు.
- ఎనిమిదవ ఆసియా కప్ మహిళల హాకీ టోర్నమెంట్‌లో భారత్‌కు కాంస్య పతకం లభించింది.

– వాసరి దుర్గాప్రసాద్



సినిమా(యు)

చివరి రోజుల్లో...

బాలకృష్ణుడి వేషంతో సినిమా ప్రవేశం చేసిన నటుడు - హాస్య నటుడై రాణిస్తాడని గానీ, స్టార్ కమేడియన్‌గా పేరు తెచ్చుకుంటాడని గానీ ఊహించం. 'షావుకారు' (1950)లో చిన్న నౌకరు వేషం వేసినా, 'పాతాళభైరవి' (1951)లోని సదాజపుడి పాత్రతో - ప్రజలకి తెలిసి, పేరు సంపాదించిన పద్మనాభం - నటుడింతై అంతై ఎదిగి, నిర్మాతగా మారి- దర్శకుడు కూడా అయి, మంచి వాడనిపించుకున్నాడు.

చిన్నప్పుడు ఆ నాటకం, ఈ నాటకం వేసి మిమిక్రీ చెయ్యడం నేర్చుకుని ఆ కళని జేబులో వేసుకుని మద్రాసు చేరి, సినిమా నటుడైపోదామని ప్రయత్నాలు చేశాడు. అవస్థలు పడ్డాడు. 'నాగయ్య గారి సత్రం' అనిపించుకున్న రేణుకా వారి ఆఫీసులో ఓ మూల చోటు సంపాదించుకున్నాడు.

కాళ్లకూరి సదాశివరావు 'రాధిక' (1947) తీస్తూ-పద్మనాభం చేత కృష్ణుడి వేషం వేయించాడు. గాయనిగా ప్రసిద్ధికెక్కిన రావు బాల సరస్వతి – రాధ పాత్రధారి. విజయా సంస్థ ప్రారంభమై కొత్త నటుల్ని తీసుకున్నప్పుడు, పద్మనాభానికీ అవకాశం వచ్చింది. 'షావుకారు'లో నౌకరు వేషం వేయించారు. 'పాతాళ భైరవి'లో హాస్యపాత్ర కాకపోయినా, మాంత్రికుడి శిష్యుడిగా 'మోసం గురో' అన్న మాట ప్రేక్షకుల నోట పలికింది. విజయా నుంచి బయటికొచ్చాక, హాస్యం పాలున్న 'కాళహస్తి మహాత్మ్యం' (1954)లో పాత్ర హాస్యం బాగా పలికించగలడని నిరూపించింది.



రేలంగితో, రమణా రెడ్డితో, సూర్యకాంతానికో కొడుకుగానో, అల్లుడిగానో నటిస్తూ నవ్వించాడు. సంపూర్ణ సందరి, రాజమకుటం, భార్యాభర్తలు, తండ్రులు కొడుకులు, కులగోత్రాలు, మూగ మనసులు, డాక్టర్ చక్రవర్తి, దాగుడుమూతలు, పాండవ వనవాసం మొదలైన అనేక చిత్రాల్లో హాస్యం చేశాడు.

తాను ప్రారంభించిన నాటక సంస్థ రేఖా అండ్ మురళీ ఆర్ట్స్ పేరిట నిర్మాతగా మారి - 1965లో నిర్మాతగా పీఠం వేసుకున్నాడు. 'దేవత' (ఎన్.టి.ఆర్, సావిత్రి) చిత్రం తీస్తే ఘన విజయం సాధించింది. ఆ విజయంతో పొట్టి ప్లీడరు, శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న కథ, శ్రీరామకథ, అజన్మ బ్రహ్మచారి, కథానాయిక మొల్ల, జాతకరత్న మిడతంభొట్లు మూడు చిత్రాలు తీశాడు. 'శ్రీరామకథ' (1968) నుంచి తన

మోసం గురో ....

చిత్రాలకీ తనే దర్శకుడు. దక్షతగల నిర్మాతగా- అందరి మన్ననలూ అందుకున్నాడు. పారితోషికాలు అవ్వడంలో, మంచి మర్యాదలు అందించడంలో పొట్టివాడు -గట్టివాడనిపించుకున్నాడు.

ప్రపంచ తెలుగు మహాసభలకి నిధి చేకూర్చడం కోసం సినిమాతారలు పట్టణాలు పర్యటించి నాటకాలు ప్రదర్శించారు. ఆ నాటకాల్ని పద్మనాభం తిరిగి స్టూడియోలో ప్రదర్శింపజేసి, షూట్ చేసి - 'సినిమా వైభవం' పేరుతో చిత్రంగా విడుదల చేశాడు.

నాటకాల్లో నటించిన నటులందరికీ వెండి పళ్లాలలో, పట్టుబట్టలు పెట్టి ఘనంగా సత్కరించాడు. పద్మనాభానికి మంచి నిర్మాతగానే కాకుండా, మంచి వ్యక్తిగా పేరుండేది. తీసిన సినిమాల వల్ల నష్టాలు కూడా పొందలేదు. కానీ ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల సినిమాలు తగ్గాయి. విధి ఎలా ఆడిస్తుందో ఎవరికీ తెలీదని పెద్దలు చెబుతారు. పద్మనాభాన్ని అలా నడిపించింది.

ఏదో మోసం జరిగి, తాను తీసిన చిత్రాల మీద తనకి హక్కు లేకుండా పోయింది! దాంతో పద్మనాభానికి మతిభ్రమించింది. కొంతకాలం ఆసుపత్రిలో వుండి చికిత్స పొంది తేరుకున్నారు. ఐనా, ఆర్థికమైన ఇబ్బందులు బాగా ఎదురైనాయి. మూడు కుటుంబాలు, ఆ కుటుంబ సభ్యులు అందర్నీ పోషించలేక ఉన్న ఆస్తులు అమ్ముకోవలసి వచ్చింది. పద్మనాభం ఉచ్ఛదశలో వున్నప్పుడు అక్కినేని నాగేశ్వరరావు గారు "ఏం దశరథ మహారాజా!" అని చమత్కరిస్తూ పిలిచేవారు.

మంచి వ్యక్తిగా, ఎందరికో సహాయాలు చేసిన వ్యక్తిగా నిలబడిన పద్మనాభం చితికి పోయాడనగానే, కొందరు ఆర్థిక సహాయాలు అందజేశారు. హైదరాబాద్ ఫిలిమ్ ఛాంబర్ మందిరంలో, హాస్య నటులందరూ కలిసి, పద్మనాభానికి సత్కారం చేసి, ఆర్థికంగా సహకారం అందించారు. మంచివాడైనా, సద్గుణవంతుడైనా - వచ్చినప్పుడు కష్టాల్ని ఎదుర్కోనక తప్పదు. సినిమాల్లోకి రావడానికి ముందు, ఎలాంటి అవస్థలు పడ్డాడో, అలాంటి అవస్థలు చివరి రోజుల్లోనూ పడ్డాడు పాపం - పద్మనాభం.

- రావి కొండలరావు 98480 71175





పేదరికమే నేరమా ?!

చిన్నతనంలో దుర్భర దారిద్ర్యాన్నీ, ఆ కారణంగా తలెత్తే కష్టాలనీ అనుభవించినవాళ్లు పెద్దయ్యాక తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడంలో విఫలమవుతుంటారని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఎందుకంటే చిన్నవయసులో పేదరికం కారణంగా మెదడు రకరకాల ఒత్తిళ్లకు లోనవుతుందనీ ఆ కారణంగా దాని పనితీరు ఆధారపడి ఉంటుందనీ యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్‌కు చెందిన నిపుణులు చెబుతున్నారు. తొమ్మిదేళ్లలో పేదరికం అనుభవించే పిల్లల్ని పరిశీలించినప్పుడు వాళ్ల మెదడులోని అమిగ్డాలా భాగం ఎక్కువ చురుగ్గా కనిపించిందట.

మామూలుగా ఈ భాగం భయాందోళనల్నీ, నెగెటివ్ ఫీలింగ్స్‌కీ కారణమవుతుంటుంది. అదే సమయంలో వీళ్ల మెదడులో నెగెటివ్ ఫీలింగ్స్‌ని నియంత్రించే ప్రిఫ్రాంటల్ కార్టెక్స్ భాగం తక్కువ చురుగ్గా ఉందట. దీనివల్ల వాళ్లలో మానసిక పరమైన లోపాలు ముఖ్యంగా డిప్రెషన్, ఆందోళన, అనవసర కోపం, నేరం చేయాలన్న తలపులు ఎక్కువవుతాయని వాళ్లు పేర్కొంటున్నారు. అంతేకాదు, వీళ్లు పెరిగి పెద్దవాళ్లయ్యాక వాళ్లలో శారీరకంగానూ మానసికంగానూ కూడా లోపాలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు.

సాధారణంగా 24 సంవత్సరాల వయసు వచ్చే వరకూ భావోద్వేగాలను నియంత్రించుకునే శక్తి అలవడదు. అలాంటిది వీళ్లకి చిన్నవయసు నుంచీ మెదడులో తలెత్తిన లోపాల వల్ల పెద్దవాళ్లయినప్పటికీ కూడా నెగెటివ్ ఫీలింగ్స్‌తో ఉండిపోతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మనకీ వాళ్లకీ పూర్వీకులు ఒక్కరు కాదు !

కొన్నివేల సంవత్సరాల క్రితం ఐరోపాలో నివసించి అంతరించిపోయిన నియాండెర్తల్స్‌కీ నేటి ఆధునిక మానవుడికీ పూర్వీక జాతి ఒక్కటేననీ ఇంతకాలం శాస్త్ర నిపుణులు భావిస్తూ వచ్చారు. కానీ అది నిజం కాదని కొత్త పరిశోధన తెలియజేస్తోంది.

ఇందుకోసం పరిశోధకులు ఆఫ్రికాలో పది లక్షల సంవత్సరాల క్రితం దొరికిన హోమినిన్ శిలాజాలనీ అటాపుయెర్కా నుంచి సేకరించిన కొన్ని వందల నియాండెర్తల్, ఆధునిక మనిషి దంతాల శిలాజ ఆకారాలతో పరిశీలించగా ఎక్కడా ఈ రెండింటికీ పోలికలు కనిపించలేదని చెబుతున్నారు. అంతేకాదు, నియాండెర్తల్స్ అభివృద్ధి చెందింది కేవలం పది లక్షల సంవత్సరాల క్రితమే. అంటే ఆధునిక మనిషి కేవలం మూడున్నర లక్షల సంవత్సరాల క్రితమే అభివృద్ధి చెంది ఉండొచ్చని కూడా జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు. దీని కారణంగా మళ్లీ ఆధునిక మనిషి పుట్టు పూర్వోత్తరాలకు సంబంధించిన లెక్కల పట్టికలు అనేకం మారవచ్చు అంటున్నారు.

వృద్ధాప్యానికి చెక్ ఈ జీవగడియారం !

మనమంతా ముసలివాళ్లమయిపోతుంటాం. ఎందుకిలా జరుగుతోందన్నది నిపుణులకీ ఇప్పటికీ పూర్తిగా తెలియదు. జన్యువులనీ అదనీ ఇదనీ చెబుతుంటారు. నిండు యౌవనంతో మెరిసే మన కండరాలన్నీ మెల్లమెల్లగా జవసత్వాలు ఉడిగిపోయి వేలాడబడుతుంటాయి. అవి చూసుకుంటే మనకి ఎంతో బాధ. అయితే ఈ మధ్య మన శరీరంలో కణజాలాలకు ఎప్పుడు ఎందుకు వృద్ధాప్యం వస్తుంది? అలా వచ్చే వయసు ఎంత ? దాన్ని ఎలా నెమ్మదిగా అయ్యేలా చేయాలి అన్న దానికోసం జీనోమ్‌లోనే అంటే డీఎన్ఏలో మార్పు చేర్పులు చేయడం ద్వారా అంటున్నారు. అంటే బయోలాజికల్



క్లాక్‌లను ప్రవేశపెట్టే పద్ధతిని కనుగొన్నారు. వీటి ద్వారా ఏయే కణజాలాలు త్వరగా వృద్ధాప్యానికి చేరువవుతాయన్నది తెలుసుకుంటున్నారు. వీటిల్లో ముందుగా వృద్ధాప్యానికి వచ్చేది రొమ్ము కణజాలం అని నిర్ధారించారు. మహిళల్లో వాటి పట్టు సడలిపోవడానికి అదే కారణమని తేల్చారు. ఏ కణజాలాలు ముందుగా సడలిపోతున్నాయో తెలుసుకుంటే వాటిని ఎలా ఆపాలో తెలుసుకోవచ్చు అన్నదానికోసమే ఈ పరిశోధన అంటున్నారు.

అమెరికాలోని డేవిడ్ జెఫెన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన పరిశోధకులు చేసి కనిపెట్టిన ఈ జీనోమ్ క్లాక్‌ల ఆధారంగా మహిళల్లో నడివయసులో రొమ్ము క్యాన్సర్లు ఎక్కువగా రావడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా వయసు అనేది చాలా రకాల క్యాన్సర్లను ప్రభావితం చేయడానికి కారణం ఇదే. అంతేకాదు, ఆ బయోలాజికల్ క్లాక్‌ల ద్వారా వయసును నియంత్రించగలిగితే వృద్ధాప్యం వద్దు అనుకునేవాళ్లకి ఇంతకన్నా గొప్ప పరిశోధన మరొకటి ఉండదేమో ?!

నిద్ర మెదడుకి మందు !

రాత్రి బాగా నిద్రపోయారా... అయితే మీలోని విషపదార్థాలన్నింటినీ మెదడు శుభ్రం చేసేసిందన్నమాట. అదేంటీ అనుకుంటున్నారా.

అమెరికాకి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ డిజార్డర్స్ అండ్ స్ట్రోక్ విభాగానికి చెందిన నిపుణులు ఎలుకల్లో చేసిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడయింది. రాత్రి పూట హాయిగా నిద్రపోవడం వల్ల మెదడులోని కణనిర్మాణం మారుతుందట.

కొన్ని వందల సంవత్సరాల నుంచీ శాస్త్ర పరిశోధకులు అసలు శరీరానికి నిద్ర ఎందుకు అవసరం ? ఇది మెదడు మీద ఏ రకమైన ప్రభావం కనబరుస్తుంది? వంటి విషయాల మీద పరిశోధనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల వెల్లడయిన పరిశోధనల్లో నిద్ర వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది అన్నది తెలిసింది. అనుకోకుండా చేసిన మరో పరిశోధనలో నిద్రవల్ల మెదడు దానంతటదే విషపదార్థాలను శుభ్రం చేసుకుంటుందని కూడా తెలిసింది. ఇందుకోసం పరిశోధకులు ముందుగా ఎలుకల మెదడుకి కొంత రంగు కణాలను ఇంజెక్ట్ చేసి గమనించడం మొదలు పెట్టారు. నిద్రపోతున్న ఎలుకలకు అది చాలా వేగంగా ప్రవేశించింది. అదే ఎలుకలు మేల్కొని ఉన్నప్పుడు మెల్లగా ప్రవహించసాగింది.

దీన్నిబట్టి తెలుసు, నిద్ర వేళల్లో మెదడులోని కణాల మధ్య ఉండే స్థలంలో మార్పు చాలా ఉంటుందని తెలిసింది. దీన్ని ఎలక్ట్రోడ్‌ల సాయంతో ఆ స్థలాన్ని కొలిచి చూడగా పడుకుని ఉన్నప్పుడు స్థలం ఎక్కువ ఉందని తెలిసింది. ఈ ఖాళీ స్థలంలోనే రకరకాల నాడీ వ్యాధులకు కారణమయ్యే విషపదార్థాలూ చేరుకుంటాయి. అదే సమయంలో వాటిని నిర్మూలించేందుకు మెదడు నుంచి హార్మోన్లూ విడుదలై పికకాలంలో వాటిని నాశనం చేస్తాయి.

దీన్నిబట్టి మెదడు కణాల మధ్య నిద్రపోయినప్పుడు ఏర్పడిన ఖాళీ కారణంగా మనం ఇంజెక్ట్ చేసిన ఏ మందు అయినా వెంటనే దాన్ని చేరి ఆ పనిని చేస్తుంది. మత్తుమందు ఇచ్చి రకరకాల చికిత్సలు చేయడం వెనక ఉన్న కారణంలో ఇదీ ఒకటి అని నిపుణులు కొత్తగా తెలుసుకున్నారు. మొత్తమ్మీద నిద్ర మనిషికి చాలా అవసరం. అది మెదడుని దానంతటదే శుభ్రం చేసుకునేలా చేస్తుంది అన్నది తేల్చారు.

– హేమంత్

కథ

కష్టేఫలే

— [illegible] రమేష్

[illegible]



[illegible]

నాలుగేళ్లుగా మధ్యలో మూడు కుంటల్లో నారాయణ అనే ముసలాడు చిల్లర కట్టుకొని వున్నాడు. అతని భార్య ఆ ఇంటి చుట్టూ కాకర, బీర పాదులు, కరివేపాకు చెట్లు నాటి వాటి ఫలసాయంతో రోగిష్టి భర్తను పోషించుకుంటూ వుంది.

చలపతి ముందు, సైతం దగ్గర నారాయణ గుడిసె చుట్టూ వున్న పొలం కొన్నాడు. నారాయణ స్థలం కొనడం ఎంత సేపట్లే అని ఆ విషయానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు.

ఈ రోజు ఎలాగైనా నారాయణని కలిసి ఆ మూడు కుంటలు తనకమ్మేలా ఒప్పించాలి. ఐనా ఆ ముసలోడిని ఒప్పించడం ఎంతసేపు! కావలిస్తే ఓ అరెకరం పొలం ఎక్కువిచ్చి ఐనా లొంగదీసుకోవచ్చు అనుకున్నాడు చలపతి నవ్వుకుంటూ.

*****

నారాయణ గుడిసె సమీపంలో వున్న బండిబాటలో చలపతి కారు ఆగింది. చలపతి, అతని అనుచరులు బాట నారాయణ గుడిసె వరకు కమ్మల మధ్య నుండి దారితీశారు.

కాలికంటిన బురదను చీదరించుకుంటూ చలపతి నారాయణ గుడిసె ముందు ఆగి, ఇంటి ముందు వుండిన బావిలో నుండి చెంబుతో నీళ్ళు ముంచుకొని కాళ్ళు కడుక్కున్నాడు. ఇంటికున్న దెబ్బ తలుపును చిన్నగా తోశాడు.

గుడిసె మధ్యలో వున్న నులక మంచంపై పక్క తెల్ల పంచె కట్టుకొని, శల్యావస్థలో వున్న ముసలాయన దగ్గుతూ పడుకొని వున్నాడు. అతని పక్కనే వున్న స్టూల్ పై ఒక మంచి నీళ్ల చెంబు, కొన్ని టాబ్లెట్స్ వున్నాయి. అతికిటికీ తంగేడెక్కి వచ్చిన వాళ్ళ వంక కళ్ళు చికిలించుకొని చూశాడు నారాయణ.

చలపతి ఆ గదిలో వున్న గంపలు, చెల్లా చెదురుగా వున్న కూరగాయలు మధ్య పడి వున్న గిన్నెల వంక చీదరగా చూసి, వాటి మధ్యలో వున్న ఓ ఖాళీ కుర్చీని ముందుకు పక్కగా లాగమని బాపినీడు చెప్పాడు. బాపి కుర్చీ వేయగానే కుర్చీలో కూర్చుని జేబులోంచి ఓ సిగరెట్ తీసి లైటర్‌తో వెలిగించాడు.

చలపతి వదిలిన సిగరెట్ పొగకు ఉక్కిరిబిక్కిరై నారాయణ దగ్గుతూ, "ఎవరు నాయనా నువ్వు?" అని గొణిగాడు.

చలపతి నారాయణ ఒక్క చిక్కిన భుజంపై చేయి వేసి, "నువ్వేమీ కంగారు పడద్దులే తాతా. నేను నీకు గొప్ప మేలు చేయాలనే వచ్చాండాను. నా మాట వింటే నువ్వు ఈ మారిల్లో పూరి గుడిసెలో ఉక్క మంచంపైన గతిలేని దావు చావాల్సిన పనుండదు! పక్కా ఇంట్లో ఫ్యాను కింద డబుల్ కాట్ మంచంలో పడుకొని హాయిగా నిద్ర తీసుకోవచ్చు. నీకు, నీ పెళ్లానికి ఈ వయసులో నానా అవస్థ పడే బాధ తప్పిపోతుంది" అన్నాడు.

నారాయణకి చలపతి మాటలు పొత్తిగా అర్థం కాలేదు. "మేమున్నదీమ బాగానే బతికేత వుండాం. ఐనా ఏందీ నువ్వు చేసే మేలు మాకు" అని మాటలు కూడదీసుకొని అన్నాడు.

"ఏం బాగా బతికేస్తున్నారు? రోగంతో చిక్కి చిరాకు లేకుండా అల్లాడతా వుండే. నాలుగు లక్షలిస్తా, మీరు కలలో కూడా వూహించని అమౌంట్. ఆ డబ్బును బేంకిలో వేసుకుంటే దానిమీద వచ్చే వడ్డీతో మీరు హాయిగా బతకవచ్చు" అన్నాడు చలపతి.

నారాయణ చలపతి వైపు ఆశ్చర్యంగా చూశాడు.


"మీరు వెయ్యాల్సిందేమీలేదే, ఈ పక్క కొండలో అడవుల పడి మీరు బతకలేరు, నా మాట విని ఈ జాగాను నాకు పట్టా చేసి ఇచ్చేయ్యి" అని చలపతి తానువచ్చిన పనిని వివరించాడు నారాయణకి టూకీగా.

నారాయణ చిన్నగా నిట్టూర్చి "మేము వుట్టినకాడ్నుండి ఇదనే కలోగంజో తాగి బతుకుతా వుండాం. ఈ జాగాను ఎట్లా అమ్ముకుంటాము నాయనా" అన్నాడు దిగాలుగా.

"ముసలాయనా, నీకు ఏమీ తెలీదు. మీ పిల్ల కాయలా పెదరో వాళ్ళ బతుకులు వాళ్ళు బతకతా వుంటారు. వాళ్ళకే జాగా వద్దేమో నాకు తెలుసు. ఈ మాయదారి పల్లెలో రోగమొస్తే చూసే దిక్కు లేక నానా బాధ పడ్తావుంటారు. నా మాట విని ఒప్పుకొన్నాయంటే, నీకు మంచి బాడుగిల్లు చూసిపెట్టా. డాక్టరుని మాట్లాడి నీ రోగాన్ని ఫ్రీగా నయం చేయిస్తా. డబ్బు బ్యాంకులో వేసుకొని హాయిగా వుండండి" గుక్కతిప్పక వాగి వదిలి చెప్పాడు చలపతి.

నారాయణ ఆ పొగకు అల్లాడుతూ, "ఈ విషయాలన్నీ నా భార్య మునెమ్మ చూసుకుంటాది. అమిత్తాను లేదు ఆమె వుండే టైంలో రండి" అన్నాడు. "పట్టా కూడా ఆమె పేరుతోనే వుండాది" అని మరో బాంబు పేల్చాడు.

చలపతి అసహనంగా "ఆమెప్పుడొస్తుంది? ఇప్పుడే



ఆమెతో మాట్లాడేస్తాం." అన్నాడు కుర్చీలోంచి లేస్తూ.

ముసలాయన దగ్గు తెరతో కాసేపు ఉక్కిరిబిక్కిరవడంతో, అంతవరకు వారి సంభాషణ మౌనంగా వింటున్న బాపి మంచి నీళ్ళ చెంబులోంచి ఓ గ్లాసులో నీళ్ళు వంపి నారాయణకిచ్చాడు.

నారాయణ నీళ్ళు తాగి స్థిమితపడి, "నా భార్య తిరుపతి సైతం బజారులో అమ్మేదానికి కాకరకాయలు, చిక్కుడు కాయలు ఎత్తుకొని పోయ్యుండాది. సందేకి గాని ఇంటికి రాదు" అన్నాడు.

"సరే, అక్కడికే పోయి ఆమెతో మాట్లాడతాం. నువ్వు మాత్రం పట్టా కాయితాలు వెతికి రెడీగా వుంచు" అని చలపతి చెప్పులు వేసుకొని సహాయకుడితో బాటు ఆ గుడిసె బైటకు నడిచాడు.

*****

అనుకున్న పనిని వెంటనే నెరవేర్చుకోవాలనుకొనేవాడు చలపతి.

ఆ అభిమతంతోనే తన సహాయకుడు బాపినీడుతో కారులో, అర్ధగంటలోనే సైతంబజారులో హాజర్ వేశాడు.

గంపలు పెట్టుకొని కూరగాయలు అమ్ముతూ వున్న ఆడవాళ్ళ నడిగి మునెమ్మ ఎవరో తెలుసుకున్నాడు.

కాకరకాయలు, కరివేపాకుతో వున్న గంపతో కూరగాయలు అమ్ముతూ వున్న ముసలావిడను సమీపించాడు చలపతి. మునెమ్మ పక్కనే కూర్చుని వున్న ఓ పల్లె ఇల్లాలు వేరుశెనక్కాయలు ఒలిచి తింటూ ఆరామంగా కూర్చుని వున్నారు.

"కాకరకాయలు లేతగా వుండాయి. తీసుకోండి నాయనా. అర్ధకిలో ఏడు రూపాయలే" అనింది మునెమ్మ వాళ్లను చూసి. చలపతి గట్టిగా నవ్వి "మేము కాకరకాయలు కోసం రాలేదు మునెమ్మా. మా మాట వింటే నీకు ఈ ఎండలో అల్లాడతా కూరగాయలు అమ్ముకొనే బాధ తప్పుతుంది" అని తాము వచ్చిన పనిని వివరించాడు మునెమ్మకు.

నా తెలుగు పాట

అమ్మ నోట లాలిపాట, తేట తెలుగు జోలపాట
ఇది వినిపించిన ప్రతి చోట సిరిమల్లెల పూదోట
ఆ లాలిపాట రాగాలే, సరిగమలై, పదనిసలై
తెలుగు వాణి రవళించగా, తెలుగు నేల పులకించగా

అక్షరాల విరితోటలో వెన్నెలమ్మ పూదోటలో
అమ్మ తీపి జ్ఞాపకాలు అల్లుకున్న పందిళ్ళలో
మా పల్లెల లోగిళ్ళలో, గోధూళి వాకిళ్ళలో
పసిప్రాయపు సయ్యాటలో మురిసిన నా తొలిపాట

చందమామ చిన్ని కథల తీయదనము అందించగ
కాకతీయ రుద్రమాంబ ధీరచరిత వినిపించగ
పల్నాటి పౌరుషాన్ని పదునుపెట్టి వర్ణించగ
త్యాగధనుల కీర్తిచాట తెలుగు భాష మురిపించగ

శేషాచల అన్నమయ్య సంకీర్తనల జోరు
శ్రీశైల జాగీరుల శివతత్వాల హోరు
భద్రాద్రి రామదాసు కీర్తనలా తేనెలూరు
గోదారి కృష్ణమ్మల కెరటాల సెలయేరు

వర్ణమాల బిందువులే సప్తవర్ణ సింధువులై
కవితా సాగర అలలై వినువీధిలో విహరింపగ,
తెలుగు పదమె జ్ఞానపథమై తెలుగు జాతి పరుగులిడగ
నా పాటకు సరిఏది, నా భాషకు ఎదురేది !

– కంచర్ల శైలజ

మునెమ్మ అవాక్కయినట్లు కనిపించింది.

"ఔను అవ్వా, అన్న మాట వినుకో, మీ జాగా ఆయనకి అమ్మితే ఆయన మీ బతుకు బంగారం చేస్తాడు. ఈ దెబ్బకు నువ్వు, తాత ఏ పనీ చేయకుండా కాళ్ళు చాపు కొని కూర్చున్నా మీ బతుకు హాయిగా గడచిపోతుంది." అందుకొని చెప్పాడు బాషా.

ఆ పొగడ్తకు మురిసిపోయి మీసం దువ్వుకున్నాడు చలపతి.

మునెమ్మ చిన్నగా నవ్వి, "నాయనా, ఇప్పుడు నేనేమీ అవస్థలు పడిపోవడం లేదు. పొద్దున్న సాయంకాలం బీర చెట్లకు పాదులు తీసి నీళ్ళు కడ్తా, కాయలు కోసుకోని పల్లెవెలుగు బస్సులో ఈడకి తెచ్చి అమ్ముకుంటా, వున్న జాగాని అమ్ముకోవడం మాకే మాత్రం ఇష్టం లేదు" అనింది.

చలపతి పెద్దగా నవ్వి, "ఈ రోజుల్లో, ఎవరూ ఇంతింత కష్టాలు పడ్డంలే, పల్లెలో కూడా అంతెందుకు మీ చుట్టిల్లు చుట్టూ వుండే రైతులు వ్యవసాయం చేయలేకనా, నాలుగెకరాలు నాకు అమ్మింది. లక్షలు బ్యాంకిలో వేసుకొని టౌనుకొచ్చేసి హాయిగా కాలుమీద కాలు వేసుకొని బతకతా వుండాం. నీ మాదిరి ఎర్రోళ్లే ఆ పల్లె కొంపల్లో చస్తా బతకతా వుండేది" అన్నాడు.

"అవ్వా, నీకేమీ తెలీదు. కష్టం చెయ్యాల్సిన వయసు కాదు నీది, నీ పిలకాయలు నిన్నెట్లా చూడరు. అన్న నీక్కావాల్సిన ఏర్పాట్లన్నీ చేస్తాడు. టౌన్లో చిన్న ఇల్లు తీసిచ్చి నీ పేర్తో నాలుగు లక్షలు బ్యాంకిలో ఏస్తాడు. కావాలంటే నీ మొగుడి వైద్యం ఖర్చులు కూడా భరాయిస్తాడు. అన్న చెప్పినట్లు ఇనుకో" చలపతికి వత్తాసు పాడాడు బాషా.

మునెమ్మ నవ్వి, "నాయనా, ప్రతి వోడు కష్టం చెయ్యాల, కూడు తినాల, కష్టం చేయకుండా అన్నం తింటే నాకది అరగదు. కలోగంజో మనం శ్రమపడి సంపాదించిన దాంతోనే తిని బతకాల అని మా నాయన అనేవోడు... నా పెనిమిటి ఈ రోజు రోగంతో మంచం పట్టినాడు గాని ఒకప్పుడు మొగలాయిగా దుక్కి దున్ని, యాతంతో నీళ్లు తోడి, పైర్లకు పట్టి వ్యవసాయం చేసి వున్నోడే... నా కొడుకులిద్దరు ఒకడు టీచరుగా, ఇంకోడు సెక్యూరిటీ గార్డుగా వున్నారు. వాళ్లు వాళ్ల దగ్గరకొచ్చేసి వుండమని చాలా రోజులుగా పోరు పెడ్తా వుండారు. ఐనా అట్లుండడం నాకిష్టం లేదు. కాళ్లూ, చేతులు ఆడినన్ని రోజులు నా రెక్కల కష్టంతోనే బతకాలనుకుంటాను నేను... ఈడ్ని చూడండి. ఈ పిల్లకాయకు స్కూల్లో టీచరు సరిగ్గా రాక బడి జరగక, చదువుకోకుండా చెడిపోతా వుండాడని నాకు సహాయంగా మా పల్లెలో వుండే గౌరమ్మ పంపింది. ఏదో ఒక పని మనిషనే వాడు చేస్తానే వుండాల. ఈడికి స్కూల్లో పంతుళ్ళు సక్రమంగ వచ్చి సరిగ్గా చదువు చెప్తావుంటే వాడు నాతో ఈ రోజు వుండునా? తన పక్కనే వేరుశనక్కాయలు తింటూ వున్న పిల్లవాడిని చూపించి చెప్పింది మునెమ్మ.

చలపతికి మునెమ్మ మాటలకు దిమ్మతిరిగి నట్లైంది.

'నిజంగా ఈ వయసులో కూడా శ్రమతో, స్వశక్తితో జీవించాలని ఎంత పట్టుదల ఈ ముసలావిడకి' అనుకున్నాడు.

"అవ్వా, ఇంకో మారు ఆలోచించుకో, కావాలంటే ఒక పది రోజులు తరువాత వస్తాం. ఇట్టాంటి అవకాశం నీకు మళ్లీ రాదు." అన్నాడు బాషా.

"లేదు నాయనా, మీరు రానవసరం లేదు. ఇంక ఆలోచించే దానికి ఏమి లేదు" అంది ముసలావిడ దృఢంగా.

చలపతి ఆ సరికే వెనుదిరిగి వెళ్లి సుమోను స్టార్ట్ చేశాడు. చేసేది లేక బాషా కూడా బాస్ పక్కకు చేరాడు.

కారు డ్రైవ్ చేస్తున్నాడన్న మాటేగాని చలపతి మనసు మనసులో లేదు.

ఈ ముసలి వయసులో కూడా ఒకరి మీద ఆధారపడకుండా, తన రెక్కల కష్టంతో జీవించాలన్న ఎంత పట్టుదల మునెమ్మది! ఆమె తనలాగా డబ్బును నమ్ముకోలేదు. శ్రమను నమ్ముకుంది... మరి తానూ! ఎందరో రైతులను ప్రలోభపెట్టి వారి జీవనాధారమైన పొలాలను వారి నుండి దూరంచేసి, ఆ రైతులను సోమరులుగా చేస్తూ వున్నాడు. తానిచ్చిన డబ్బును జల్సాలకు, వినోదాలకు తగలేసి జీవితాన్ని బుగ్గిపాలు చేసుకున్న వారెందరో... అంతేగాక, అధికారులను లోబరుచుకొని, విధులకు ఎగనామం పెట్టి, జీతం మాత్రం తీసుకుంటూ అటు విద్యార్థులను, ఇటు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వున్నాడు. మునెమ్మతో బాటు వున్న పిల్లవాడు కూడా తనలాంటి మోసకారి టీచర్ వల్ల చదువుకు దూరమై కాలాన్ని వృథా చేసుకుంటూ వున్నవాడే. ఎందరో పేద విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు తనలాంటి టీచర్లు...

వారి జీవితాలు విలువ తన దగ్గరున్న డబ్బు కన్నా ఎంతో ఎక్కువ.

అప్రయత్నంగా చలపతి తన కారును రంగనాథం ఇంటి వైపు మళ్లించాడు. "రేపట్నుండీ రెగ్యులర్‌గా స్కూలుకు వస్తానని రంగనాథం గారికి చెప్పి ఆయన ఆవేదనకు స్వస్తి పలకాలి." అన్న దృఢ నిశ్చయం చలపతి మొఖంలో కనిపిస్తూ వుందిప్పుడు.

☆



చిట్టి, చింటూ అక్కా తమ్ముడు. ఆరోజు చింటూ పుట్టినరోజు. తన పుట్టినరోజునాడు ప్రతి సంవత్సరం స్కూల్లో చాక్లెట్లు పంచి పెడతాడు. ఆ ఏడాది కూడా స్కూల్లో పిల్లలకు పంచిపెట్టడం కోసం వాళ్ళ అమ్మ పెద్ద చాక్లెట్ పాకెట్ కొని తీసుకువచ్చింది.

ఈ సంవత్సరం చిట్టి, చింటూ ఇద్దరూ కూడా పుట్టినరోజునాడు చాక్లెట్లు పంచడం... కేక్ కోయడం... హోటల్‌కి వెళ్ళి భోజనాలు చేయడం... వద్దు అనుకున్నారు. వాళ్ళ వాళ్ళ పుట్టినరోజునాడు పేద పిల్లలకి సహాయం చేయాలని, ముందుగా చింటూ పుట్టినరోజు వస్తుంది కాబట్టి ఆ పుట్టినరోజు నుండి పేదలకు సహాయం ప్రారంభించాలని గట్టిగా నిర్ణయించుకున్నారు.

కానీ, గత వారం రోజులుగా కుండపోతగా కురుస్తున్న వర్షాలు వాళ్ళ ఆలోచనలకు అడ్డం వచ్చాయి. పైగా వర్షాల మూలంగా చింటూ పుట్టిన రోజునాడు స్కూలు కూడా లేదు. సెలవులు ఇచ్చేశారు. అందుకే ఇద్దరూ ఇంట్లోనే ఉన్నారు. అమ్మకీ నాన్నకీ మాత్రం ఆఫీసులు ఉన్నాయి. నాన్న తెల్లారకుండానే ఆఫీసుకు వెళ్ళిపోయారు. అమ్మ అక్కా-తమ్ముళ్ళు ఇద్దరికీ కొత్త బట్టలు వేసి స్వీట్ పెట్టింది. అక్షింతలు వేసి దీవించింది.

పుట్టినరోజు బహుమతి !



ఆఫీసుకు వెళ్తూ వెళ్తూ పిల్లలు ఇద్దరినీ పిలిచి చెప్పింది "పిల్లలూ! ఇద్దరూ ఇంట్లోనే ఉండండి. చదువుకుని కాసేపు ఆడుకోండి. బయటకు వెళ్ళకండి. నేను ఆఫీసునుండి త్వరగా వచ్చేస్తాను. మీ డాడీని తొందరగా రమ్మన్నాను. కలిసి బయటకు వెళదాం! అల్లరి చేయకండి..." అని.

బయట వర్షం కాస్త తగ్గింది. చిన్న తుప్పర పడుతోంది. చిట్టి చింటూ దగ్గరికి వచ్చింది. "నా హోప్స్ మొత్తం అయిపోయింది. ఇప్పుడు ఏం చేద్దాం...?" అని అడిగింది.

చింటూ "ఈ వర్షం మూలంగా మనం అనుకున్న పని ఆగిపోయింది. ఈ పుట్టినరోజుకి పేదలకి సహాయం చేయాలని మనం అనుకున్నాం కదా! అందుకని నేను పాకెట్‌లో దాచుకున్న డబ్బులన్నీ తీసి లెక్కపెట్టాను. మూడు వందల రూపాయలు అయ్యాయి. ఇదిగో..." అంటూ ఆ డబ్బులు అక్క చేతికి ఇచ్చాడు. చిట్టి కూడా తన పాకెట్‌లో దాచుకున్న డబ్బులు తీసి లెక్కపెట్టింది. అయిదు వందలు పైగానే వున్నాయి. ఆ డబ్బులు చూసిన తరువాత చిట్టికి ఒక మంచి ఆలోచన వచ్చింది.

"చింటూ! మనం ఇద్దరం కలిసి ఓ పని చేద్దాం. అమ్మ మొన్న ఆదివారం స్టీలు గిన్నెలు కొనుక్కోవడానికి మన పాత బట్టలన్నీ తీసి మూటకట్టింది. స్టీలు గిన్నెల వాడిని పిలిచి రెండుసార్లు బేరం కూడా చేసింది. ఆ బట్టలు తీసుకుని ఒక పాలగిన్నె, రెండు కంచాలు ఇమ్మని అడిగింది. వాడు పాలగిన్నె ఒక్కటే ఇస్తా అన్నాడు" అని చెప్పింది చిట్టి.

"అయితే ఏంటట...!" అని అడిగాడు చింటూ.

"ఆ పాత బట్టల మూట తీసుకు వెళ్ళి మన రోడ్డు చివర ఉన్న అనాథ ఆశ్రమంలో ఇచ్చేద్దాం. స్కూలు బ్యాగులు మోస్తున్నట్టు నాకు అలవాటే కదా! ఆ మూట పట్టుకుని నేను వస్తాను. నాకు తోడు నువ్వు వస్తే చాలు..." అన్నది చిట్టి.

"పాపం... అమ్మ పాల గిన్నె కొనుక్కోవాలని అనుకుంది కదా! మనల్ని విసుక్కుంటుందేమో..." అన్నాడు చింటూ.

"ఓరి పిచ్చోడా... మన దగ్గర డబ్బులు ఉన్నాయి కదా... ఆ డబ్బులతో పాల గిన్నె, కంచాలు కొనేద్దాం! పాత బట్టలు అనాథాశ్రమంలో ఇచ్చేద్దాం! అంతే ఎలా ఉంది... ఐడియా.." అన్నది చిట్టి.

అంతవరకూ మౌనంగా కూర్చున్న చింటూ... "భలే ఐడియా..." అంటూ ఎగిరి గంతేశాడు. గబ గబా లోపలికి వెళ్ళి పాత బట్టల మూట లాక్కుంటూ తీసుకు వచ్చేశాడు.

ఇద్దరూ కలిసి ఆ మూట తీసుకుని... అనాథ ఆశ్రమానికి వెళ్ళారు. అక్కడ మదర్‌ని కలిశారు. ఆ మూట ఆవిడ చేతికి ఇచ్చేశారు. మదర్ చాలా సంతోషించింది. పిల్లలు ఇద్దరికీ రెండు స్వీట్లు ఇచ్చింది. ఇద్దరినీ అనాథ పిల్లలు ఉండే గదిలోకి తీసుకు వెళ్ళి వాళ్ళకు పరిచయం చేసింది. వాళ్ళంతా చిట్టి, చింటూ ఇద్దరి పేర్లు చెప్పి దేవుడి ప్రార్థన చేశారు. 'హ్యాపీబర్త్‌డే...' అంటూ దీవించారు. పిల్లలు ఇద్దరి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కళ్ళు తుడుచుకుంటూ... వాళ్ళందరికీ టాటా చెబుతూ బయటకు వచ్చేశారు. ఆ పిల్లలకి అది ఒక మధురమైన అనుభూతి... అని మాటల్లో చెప్పలేము. అది అనుభవిస్తేనే తెలుస్తుంది.

ఆశ్రమం నుండి బయటకు వచ్చిన పిల్లలు ఇద్దరూ దారిలో ఉన్న స్టీలు గిన్నెల షాపుకు వెళ్ళారు. తమ దగ్గర ఉన్న డబ్బులు స్టీలు గిన్నెల షాపువాడికి ఇచ్చి-సంగతంతా చెప్పి... మాకు పాలగిన్నె... రెండు కంచాలు కావాలని అడిగారు.

షాపులో ఉన్న తాతగారు ప్రేమతో వాళ్ళ తల నిమిరారు. మంచి పాల గిన్నె ఒకటి... రెండు కంచాలు, రెండు స్టీలు గ్లాసులు... వాళ్ళకి చూపించి ప్యాక్ చేసి ఇచ్చారు. పిల్లలు చాలా ఆనందపడిపోయారు. "థ్యాంక్స్... తాతగారూ..." అంటూ ఆ ప్యాకెట్ తీసుకుని ఇంటికి వచ్చేశారు.

పాల గిన్నె, కంచాలు, గ్లాసులు, అన్నీ తీసుకెళ్ళి హాలులో టీపాయ్ మీద పెట్టారు.

"చింటూ! మమ్మీ రాగానే ఏం చెప్పాలో తెలుసుగా! స్టీలు గిన్నెలవాడు వచ్చి... ఇవన్నీ ఇచ్చి పాత బట్టలు తీసుకువెళ్ళి పోయాడు అని చెప్పాలి. సరేనా!" అని అడిగింది చిట్టి.

"సరే... నువ్వు ఎలా చెబితే అలాగే చెప్తా అయితే... ఆ స్టీలు గిన్నెల వాడు ఇస్తానన్న గిన్నెల కంటే ఇవి చాలా బాగున్నాయి కదా! ఇవి చూసి అమ్మ మనల్ని మెచ్చుకుంటుందిలే! అయినా... నేను మాత్రం మనం ఇలా చేశాం అని చెప్పేస్తా" అన్నాడు చింటూ.

ఇద్దరూ ఆనందిస్తూ అమ్మ రాకకోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు...

ఇంతకీ సాయంత్రం ఇంటికి వచ్చిన వాళ్ళ మమ్మీ... ఆనందించిందా... కోప్పడిందా... ఏమో...!

– గీతా సుబ్బారావు



ప్రాచీన 'సాహిత్యవీథి'

ప్రాచ్యభాషా పండితులు డా॥ శ్రీ రంగాచార్య సంపుటీకరించిన 'సాహిత్యవీథి'లో 12 వ్యాసాలున్నాయి. వీటిలో కొన్ని ప్రత్యేక సంచికల్లో ముద్రితాలు. కొన్ని జాతీయ గోష్ఠుల్లో సమర్పితాలు.

ప్రాచీన సాహిత్యంలో విలక్షణమైన మాలికా 'కవిత్వం', ప్రచార సాహిత్యానుశీలనం వంటి వ్యాసాలు ప్రాచీన సాహితీ పరిశోధకులకు ఉపయుక్తాలు. 'అక్షరమకుటం', 'వృత్తమాలిక' వంటి సంస్కరణ వ్యాసాలు స్మారక సంచికల్లో ప్రచురితాలు. భాషోద్ధారకులు బ్రౌన్ –చారిత్ర తాళపత్ర గ్రంథాలు, గ్రంథ పరిష్కరణ, 'కేయూర బాహు చరిత్ర– ప్రభాకర శాస్త్రి పరిష్కరణ' వంటి వ్యాసాలు గ్రంథ పరిష్కార విమర్శకు ఉపయుక్తాలు. తెలంగాణ గోదావరి కవులు, 'ఇదీ మన భాగవతం' వంటి విశిష్ట వ్యాసాలున్నాయి.

రచయిత పరిశోధనా దృష్టితో ప్రాచీన, ఆధునిక కవుల మాలికా కవితలు వివరించారు. ప్రత్యేకించి ఆధునిక అవధానకవి మద్దూరి రామమూర్తి గారి 28 పిటాల మల్లేశ మాలికను, నరసింహ శాస్త్రి గారి 42 పిటాల శ్రీనివాస నక్షత్ర మాలికను ఉటంకించడం విశిష్టంగా ఉంది.

'పరిశోధక వ్యాఖ్యాతగా అప్పకవి' వ్యాసాన్ని ప్రామాణికంగా రాశారు.

తెలుగు సాహిత్యంలో మధుర కవితా శాఖను పెంచిన దేశి కవితా ప్రక్రియ 'ప్రచార' 'ప్రచార సాహిత్యానుశీలనం' వ్యాసంలో ప్రచారాలు వైష్ణవ మతవ్యాప్తికి దోహదాలని పేర్కొన్నారు.

'కేయూరబాహు చరిత్ర – వేటూరి వారి పరిష్కరణ' వ్యాసంలో కేయూరబాహు చరిత్రను వేటూరి వారి కన్నా ముందు నలుగురు పండితులు నాలుగు రకాల వ్యాఖ్యానాలతో ప్రచురించారు. ఆ ప్రతుల్లో లేని అమూల్యమైన పద్యాలు, మందరకవి పద్యాలు వేటూరి వారు పరిష్కరించిన ప్రతిలో ఉన్నాయని రచయిత వేటూరి వారి పరిష్కరణ ఉత్కృష్టమని పేర్కొన్నారు.



'తెలంగాణ గోదావరి కవులు' వ్యాసంలో రంగనాథ రామాయణ కర్తయైన గోన బుద్ధారెడ్డి, కాచ భూపతి, విఠలుడు మొదలుకొని ఆధునిక గోదావరి కవులైన దేవులపల్లి రామానుజరావు, ప్రభాకరరావు వరకు పందరి మంది గోదావరి కవులను క్లుప్తంగా వివరించారు. మంథెన, అంబాళమ్మ గోదావరి కవయిత్రులను కూడా ప్రస్తావించడం సమయోచితంగా ఉంది. 'ఇదీ మన భాగవతం' వ్యాసాన్ని విశిష్టంగా రూపొందించారు.

ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన అరుదైన అంశాలను రచయిత పరిశోధనాత్మకంగా, ప్రామాణికంగా సాహిత్య వీథిలో ప్రచురించడం ప్రశంసనీయం.

వ్యాసాలు కొన్ని వ్యావహారిక భాషలో ఉంటే మరింత ప్రయోజనాత్మకంగా పాఠకుల ఆదరణ పొందే అవకాశం వుండేది.

ప్రాచీన సాహిత్యప్రియులు విధిగా చదవ దగిన గ్రంథం.

(సాహిత్య వీథి: రచయిత డా॥ శ్రీ రంగాచార్య; పేజీలు 180. ప్రముఖ పుస్తక కేంద్రాల్లో లభ్యం. లేదా డోర్ నెం. 11-14-25 హరిపురి కాలనీ, హైదరాబాద్ –500035. రచయిత చిరునామా నుంచి పొందవచ్చు.)

– డా॥ వి.వి. సుబ్బారావు

తిరుమల చరితామృతం

"నానాసంకల్ప – హరిః కల్ప", 'తిరుమల లీలామృతం' అతో కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరుని లీలలు, స్వామి సేవలో తన అనుభవాలను తెలుగు పాఠకులకు అందించిన టి.టి.డి మాజీ కార్య నిర్వహణాధికారి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ కలం నుండి వెలువడిన చారిత్రక పరిశోధనా గ్రంథం 'తిరుమల చరితామృతం'.

లభ్యమవుతోన్న పురాణ, ఐతిహాసిక పరిశీలన, సంస్కృత, ఆంధ్ర, తమిళ భాషల్లో లభించిన దాదాపు 1250 శిలాశాసనాల ఆధారంగా తిరుమల వెంకన్న గాథను తెలియజేస్తే వ్యాసాల 'తిరుమల ఇది' – ఓ ప్రసిద్ధ వారపత్రికలో వెలువడిన పాఠక ఆదరణ పొందిన ఓ సీరియల్‌కి పుస్తక రూపం 'తిరుమల చరితామృతం'.

ఇప్పుడు మనం చూస్తున్న ఆలయం క్రీశ 900 ముందుకాలం నాటిదనీ, మిగతా మండపాలు దాదాపు 1000 సంవత్సరాల నాటివనీ, వివరించే చారిత్రాత్మక విశేషాల్లో పుస్తకం ఆరంభించబడింది.

శైవ-వైష్ణవ-సంబంధిత వివాదాలు – 'స్వామి అంటే ఎవరో' ఓ అదే అధ్యాయాల్లో హేతుబద్ధంగా చర్చించాక 'ప్రతి ప్రమాణంగా ఇది విష్ణువే' అని చరిత్ర ఎలా నిర్ధారించిందో చెప్పారు.

వైఖానసానికి సంబంధించిన గాథలు, మహమ్మద్ దండయాత్రలు దుష్పరిణామాలు, ఈస్ట్ ఇండియా కంపెనీ రాజ్యం పాలనలో దేవాలయ దోపిడీల ను రచయిత స్పృశించారు.

విజయనగర సామ్రాజ్యస్థాపన, దేవాలయాభివృద్ధికి అన్నమాచార్య, శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవలు, సమర్పించిన కానుకలను వరుసక్రమంలో రోమాంచితులమవుతాం.

తిరుమల దర్శనాలలో అపురూపమైన 'సుప్రభాత సేవలో తెరవెనుక జరిగే విశేషాలను వివరిస్తూ సాగిన అధ్యాయం ఆసక్తిగా సాగింది.



కొండ 'ప్రణయ విహారాలకు నిలయం కాకూడదు' అని నిష్కర్షగా చెప్తూ రచయిత, కొండపై పెళ్లిళ్లు జరగకుండా వుంటే బాగుంటుందంటారు శ్రీ ప్రసాద్ గారు. "కొండమీద స్వామి వారికే కళ్యాణం" అంటారాయన.

చరిత్ర గ్రంథంగా మొదలై, వర్తమాన విషయాల ను నిర్మొహమాటంగా, నిజాయితీగా, మనసులో మాటలను శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ ఆవిష్కరించారు. చివరి రెండు అధ్యాయాలైతే రచయిత దైవ భక్తినీ, దేశభక్తినీ చాటి చెప్పాయి. (ఈ రెండూ చదివాక కూడా మిగతా గ్రంథం చదవడం – రచయితపై గౌరవం పెరుగుతుంది.)

అధికారం ఎంత శక్తి నిచ్చినా సాధించి చివరిస్తా ముందుకి పోతే దేవు ఎదుర్కొన్న సంఘటనలను, వివాదాస్పద నిర్ణయాల కాల్ల ముందుకు మార్పులేన గాథలను ఓ అధ్యాయంలో వివరించారు.

"హిందూ మతంలో వివిధ పరిణామం వస్తున్నాయనీ, వివిధ రంగాలలో విస్తరించుగా, ఆధ్యాత్మిక ధార్మిక చింతనాపరులను ఎంపిక చేయాలి" అని అంటూ– "స్థానిక రాజకీయ దృష్టితో నియామకాలను చూడకూడదు" అన్నారు. ఇ.ఓ. పదవికి కాలం కనీసం 6 సంవత్సరాలు వుంటేనే తను అనుకొన్న పనులు సాధించటం సాధ్య మవుతుంది అని సలహా ఇచ్చారు.

అన్ని విధాలా 'తిరుమల చరితామృతం' సార్థక నామధేయమైన ఆలరారిన గ్రంథం.

ఇది ప్రభుత్వానికి విధానపత్రమాలాపై సంపాదించిన్ని మార్గదర్శి, బాధ్యతతో, భక్తితో, టి.టి.డి. మాజీ

కార్యనిర్వాహక అధికారి అందించిన 'శ్వేతపత్రం' - తిరుమలపై సాధారణ పాఠకులు భక్తులు వెలుబుచ్చే అనేక సందేహాలను నివృత్తి చేసే కరదీపిక!

(556 పేజీలు, రూ. 200, ప్రచురణ: ఎమెస్కో)

– బి.ఎస్. శర్మ

దేవాలయంల్లో విజ్ఞాన శాస్త్రం

అత్యంత పురాతన దేశంగా మన దేశానికి ప్రపంచంలోనే విశిష్టస్థానం వుంది. శాస్త్ర విజ్ఞానంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన దేశం మనది. ఈ ప్రాచీన వైభవానికి సాక్ష్యాలుగా ఇప్పటికీ నిలచివున్న దేవాలయాలు, కట్టడాలు దేశమంతా వ్యాపించి వున్నాయి -



దేశమేమిటి? ప్రపంచంలో పలుచోట్ల 'హిందూ' కట్టడాలు అగుపిస్తాయి. మన అశ్రద్ధ కారణంగా కొన్ని అనవాళ్లు కనుమరుగయ్యాయి. మన రాష్ట్రం లో 23 జిల్లాలలో, దేశంలోని 22 రాష్ట్రాలలో, ప్రపంచంలో 23 దేశాల్లో విస్తరించిన ప్రాచీన చారిత్రిక కట్టడాలు, దేవాలయాలలో వున్న విజ్ఞాన శాస్త్రం అంశాలను సేకరించి, గ్రంథస్తం చేయటం మహత్కార్యమే.

'హిందూ దేవాలయాల్లో విజ్ఞాన శాస్త్ర అంశాలు' పేరిట శ్రీ యిడుకుళ్ల జనార్ధన్ ఈ పని చేశారు. అదిలాబాద్ నుంచి చిత్తూరు వరకూ వున్న దాదాపు 252 ప్రదేశాల్లో, భవ్య మందిరాల్లో కనిపిస్తోన్న ఆశ్చర్యజనక అంశాలను నేటి సైన్సుకు సహితం అందని విజ్ఞాన అంశాలను సేకరించి, 'సైంటిఫిక్ పాయింట్' పేరిట రచయిత పుస్తక రూపంలో అందించారు. దాదాపు రెండు వందల పేజీల పుస్తకంలో రచయిత తాను విన్న, కన్న విషయాలను సేకరించి సమర్పించారు.

తొలిముద్రణ వచ్చిన అన్నెల్లు తిరక్కుండానే ద్వితీయ ముద్రణకు నోచుకుందంటే దీని ప్రజాదరణ అర్థమవుతుంది. దేవాలయ నిర్మాణంలో, విగ్రహ తయారీలో వున్న ఎన్నో చిత్రాలు వీరు గ్రంథంలో పేర్కొన్నారు. వాటి లోకొన్ని...

* కొన్ని దేవాలయ ప్రాంగణాల్లో 55 సెంటిగ్రేడ్ వున్న వేడి నీరు ఊరుతూంటుంది.
* కొండకవో సూర్యుని తొలికిరణాలు దేవాలయ మూలవిరాట్టు పాదాలకు సోకుతాయి.
* ఓ విగ్రహ పాదాల నుంచి 'ఆకాశగంగ' ఊరుతూ వుంటుంది.
* మరోచోట విగ్రహానికి రాత్రిపూట 'చెమటలు పోస్తాయి - రుచికి ఆ 'స్వేదబిందువులు' ఉప్పగా వుంటాయి.
* ఓ శివ లింగం ప్రతీ సంవత్సరం 'అత్యంత నెమ్మదిగా' ఎదుగుతూ ఉంటుంది.
* స్వామి వారిని సేవించేందుకు 'గరుడపక్షి' వస్తుంది.

ఈ పుస్తకం యాత్రలకు వేళ్లే వారికి ఓ కోణంలో పనికొస్తుంది. ఈ అంశాలపై పరిశోధన చేయాలనుకోనే వారికి ఈ సేకరణ గ్రంథం తలలో నాలిక.

(హిందూ దేవాలయాల్లో విజ్ఞాన శాస్త్రం అంశాలు; రచన, సేకరణ, సమర్పణ : యిడుకుళ్ల జనార్ధన్; 206 పేజీలు;రూ. 100; ప్రచురణ: మహతి ప్రింట్ క్రియేషన్ ప్రతులకు జయలక్ష్మీ పూజా అండ్ జనరల్ స్టోర్స్, షాపు నం.43, మొదటి అంతస్తు, కూరగాయల మార్కెట్, కుషాయిగూడ, ఇ.సి.ఐ.ఎల్ పోస్టు, హైదరాబాద్ - 5000 62.)

– బి.ఎస్. శర్మ

సింహ ప్రసాద్ కథలు

కథా రచయిత సింహప్రసాద్ సరికొత్త కథలు 'సింహప్రసాద్ కథలు' గా గ్రంథస్థమయ్యాయి.

ఇరవై కథలున్న ఈ సంపుటిలో కథలన్నీ చదివించేవి మాత్రమే కాదు, మంచి ఆలోచనలు రేకెత్తించేవి కూడాను. స్త్రీ అస్తిత్వ వేదనకు అద్దం పట్టే కథలతో బాటు, బాంధవ్య బంధాలకు, మానవీయ విలువలకు ప్రోది కల్పించే పలు కథలు ఈ సంపుటిలోని విశేషాలు.

లక్ష్మణుడు నాలుగేళ్ళు కాదు పద్నాలుగేళ్ళు అరణ్యవాసానికెళ్తే అతడి భార్య ఊర్మిళ భర్తకు లేని సుఖం సంతోషం, రాజభోగం ఏమీ తన కక్కర్లేదని చెప్పి అతడు తిరిగొచ్చే దాకా నిద్రలో మునిగిపోయింది. చదువు సంధ్యలున్న ఈ నాటి వనిత భర్త విదేశాల్లో ఉద్యోగం చేస్తుంటే తాను ఇక్కడ నిద్రపోవాల్సిన అవసరం లేదనీ, నిద్ర లేచి తన వ్యక్తిత్వాన్ని నిలుపుకోవాలనీ చెప్పే కథే సంపుటిలోని తొలి కథ.

